చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం, ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం,పూర్తిచేయడం సామర్థ్యం. ఇందులో అవగాహనారాహిత్యంతో ఎక్కడ లోపం జరిగినా ఫలితాలు దారుణంగా ఉంటాయి. అందులోనూ కీలకపదవుల్లో ఉన్నవారు కోట్లాది మందికి సంబంధించిన సమస్యలకు పరిష్కారం చూపడంలో తొందరపాటుతోనో, పొరపాటుతోనో లేక కావాలని పక్షపాతంతో నిర్ణయాలు తీసుకుంటే జరిగే పరిణామాలు ఊహాకందవు. అందుకే గతంలో పాలకులు కొన్ని కీలకవిషయాల్లో ఎంతో దూర దృష్టితో అన్ని కోణాల్లో సమగ్రంగా చర్చించి నిర్ణయాలు తీసుకునేవారు. మిగిలిన సమస్యలు ఎలావున్నా నీటి విషయంలో మాత్రం ఎన్నోజాగ్రత్తలు తీసుకొని అడుగులు వేసేవారు.తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత గోదావరి, కృష్ణా నదీజలాల సమస్య పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం నాన్చినాన్చి యేళ్లతరబడి పెండింగ్‌లో పెట్టి సమస్యను జటిలం చేస్తున్నదనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. ఇటీవల తాజాగా నీటి విభజన సమస్యల పరిష్కారానికి తెరలేపారు. ఇందులో ఎలాంటి తప్పులు జరిగినా, జరిగినట్లు ఏ ప్రాంత ప్రజలు భావించినా విద్వేషాలు పెరిగిపోతాయి. వీటిని రెచ్చగొట్టడానికి ఎలాగో కొందరు ఉండనే ఉంటారు. ఏదిఏమైనా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి తాగునీరు, సాగునీరు విషయంలో తెలుగు రాష్ట్రాలకు న్యాయం జరగలేదేమోననిపిస్తున్నది. ఉభయ రాష్ట్రాల్లో చిన్న,పెద్ద కలిపి నలభైనదులు పొంగి పొర్లుతున్నాయి. కోట్లాది ఎకరాల బీడుభూములున్నాయి. కోట్లాది మంది శ్రమజీవులు ఉన్నారు. బీడుభూములకు నీటిని తరలించడంలో పాలకులు గతంలో విఫలమయ్యారని చెప్పక తప్పదు. ఈ పార్టీ, ఆ పార్టీ అని లేకుండా అధికారంలో ఎవరున్నా సాగునీటి విషయంలో సమర్థవంతంగా వ్యవహరించలేకపోయారేమోననిపిస్తున్నది. దీనికితోడు పాలకుల పక్షపాతం,అవగాహనారాహిత్యం, కొందరు అధికారుల దుర్బుద్ధికారణంగా తెలుగు రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాలకు తీరని అన్యాయం జరిగింది. ఇందులో ముఖ్యంగా తెలంగాణ, రాయలసీమ, ఆంధ్రలోని కొన్ని ఎగువ ప్రాంతాలున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాగునీరు, తాగునీరు విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కొంతమేరకు సమస్యకు పరిష్కారం చూపగలిగిందని చెప్పొచ్చు. అయినా ఇప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో కరవు,దుర్భిక్షం, ఆకలిచావులు, ఆత్మహత్యలతో కొన్ని ప్రాంతాలు అల్లాడిపోతున్నాయి. అతి పెద్ద నీటివనరు అయిన గోదావరి, కృష్ణానదులు తెలుగు రాష్ట్రాల నుంచి ప్రవహిస్తున్నా బంగారం పండే సారవంతమైన భూములున్నా ఆరుగాలం కష్టపడి రక్తాన్ని చిందించి ఉత్పత్తులను పెంచే శ్రమజీవులున్నా కేవలం సాగునీటి సౌకర్యాలు లేని కారణంగా నిరుపయోగం అవుతున్నాయి. ఇప్పటికీ ఈ రెండు నదుల నుంచియేటా లక్షలాది ఎకరాలకు సరిపోయే వేలాది టిఎంసిల నీరు పాలకుల అసమర్థతను చాటుతూ కళ్లముందే సముద్రం పాలవుతున్నాయి. మరొకపక్క వేలాది గ్రామాలు గుక్కెడు మంచినీటి కోసం అలమటిస్తున్నాయి. మరెన్నో వేలాది ఎకరాల భూమి నీరు లేక సాగుకు నోచుకోలేకపోతున్నది. ఒకనాడు వ్యవసాయ రంగంలో అత్యంత ప్రాధాన్యత వహించిన చిన్ననీటి కుంటలు, చెరువుల పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. పెరుగుతున్న జనావాసాల ఆక్రమణతో అధికశాతం చిన్ననీటి వనరులు అదృశ్యమైపోయాయి. దీంతో కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా వర్షం మీదనే ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒకసారి నిండితే పండే అవకాశాలు లేవు.నిర్ణీత సమయంలో నిండితే తప్ప రైతులు బయటపడలేరు. వర్షాల పరిస్థితి ఎలావుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వరుణదేవుడు ఒక్కొక్కసారి ఒక్కో ప్రాంతంపై విరుచుకుపడి కుంభవృష్టి కురియడంతో అప్పటివరకు గుక్కెడు నీటికోసం ఎదురుచూస్తున్న చిన్ననీటి వనరులు రాత్రికిరాత్రే నిండి కట్టలు తెగి తెల్లవారేసరికి ఒట్టిపోతున్నాయి. మరికొన్ని సాగుకోసమో లేక ఇళ్లపట్టాల కోసమో ఆక్రమణకు గురై శాశ్వతంగా అదృశ్యమైపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల చరిత్రను పరిశీలించినా గతంలో చిన్ననీటి వనరులకు మనపెద్దలు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. కాకతీయులు కానీ, ఆ తర్వాత వచ్చిన విజయనగరాధీశుడు శ్రీకృష్ణదేవరాయల కాలం నుంచి సాగునీటి ముఖ్యంగా చిన్ననీటి వనరులకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారు. వాననీటిని వృధాగా పోనీయకుండా మౌలిక వసతులను దృష్టిలో ఉంచుకొని ఒక క్రమపద్ధతి ద్వారా నీటిపారుదల వ్యవస్థను ఏర్పాటు చేసేవారు. వాగులు, వంకలకు అడ్డుకట్ట వేసి నీటిని మళ్లించి చిన్న కుంటలను ఏర్పాటు చేయడం,అవి నిండితే వాటి మత్తడి ద్వారా మరో కుంటలోకి అలా వరుసగా కుంటలు, చెరువులు ఏర్పాటుచేశారు.వర్షాలవల్ల వస్తున్న నీటిని అంచనా వేసి చిన్న,పెద్ద చెరువులను నిర్మించారు. గత రెండు, మూడు దశాబ్దాలుగా ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నా చిన్ననీటి వనరుల విషయంలో మాత్రం ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శను మూటకట్టుకుంటున్నారు. రాయలసీమలోని కొన్ని ప్రాంతాలు సాగునీటి సంగతి దేవుడెరుగు మంచినీటి కోసం కూడా ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. అధికారులు సహకరించకపోతే ఎంతపెద్ద నాయకుడు ఉన్నా ఏమీ చేయలేరనేందుకు రాయలసీమ ఒక ప్రత్యేక్ష ఉదాహరణగా చెప్పొచ్చు. ఏదిఏమైనా రెండు రాష్ట్రాల మధ్య నీటిసమస్యను పరిష్కరించేందుకు కేంద్రం శ్రీకారం చుట్టాలి. రెండు ప్రాంతాలకు న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలి.రాజకీయ కక్షను తీర్చుకోవడానికి నీటి వివాదాన్ని ఎగదోస్తే ఆ తర్వాత ఆర్పడం ఎవరితరం కాదు.

> ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.
>
> తులసీదాస్



> మాట్లాడటం కంటే అధికంగా వినాలని, చూడాలని భగవంతుడు మనకు రెండు కళ్లు, రెండు చెవులు ఇచ్చి, నోరు మాత్రం ఒకటే ఇచ్చాడు.
>
> సోక్రటీస్



## ప్రజావాక్కు



### ప్రశ్నార్థకంగా మారిన మహిళల భద్రత!

ఈమధ్యకాలంలో కేంద్ర,రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలు,అత్యాచారాలు ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా నిలుస్తున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే ఇటీవల కాలంలో మహిళలపై జరుగుతున్న అమానుష దుర్ఘటనలు, లైంగిక వేధింపులు చూస్తూ ఉంటే కేంద్ర, రాష్ట్రవ్యాప్తంగా మహిళలభద్రత ఇక ప్రశ్నార్థకమేనా అనే అనుమానం పెనుభూతమై మన హృదయాల్ని తీవ్రంగా కలిచి వేయకమానదు. అభం,శుభం తెలియని చిన్నారులపై జరుగుతున్న దారుణాలకు సంబంధించిన వార్తలే మనకు తరచుగా కళ్లకుకడుతూ ఉంటాయి.ప్రతిఒక్కరూ మహిళలపై జరుగుతున్న ఇలాంటి అమానుష అత్యాచారాలు, లైంగికదాడులను నియంత్రించే విషయంలో తమవంతుగా భాగస్వాములై మహిళల మాన ప్రాణాలకు ఒక రక్షణ కవచంలా నిలబడితీరాలి.

-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### చర్యలు తీసుకోవాలి

సమాజంలో అక్రమాలు, అవినీతి వంటి పనులు జరగకుండా చూడాల్సిన పోలీసు అధికారులే అక్రమాలకు పాల్పడితే ఇక సమాజంలోఉంటున్న ప్రజలువారికి జరుగుతున్న అన్యాయాలను ఎవరితో చెప్పుకోవాలి. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పోలీసు వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చింది. అధికారులందరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో అన్ని పోలీసుస్టేషన్లలో సరైన సదుపాయాలు కల్పించింది.వేలకుపైగా జీతాలు తీసుకుంటూ కూడా కొంత మంది పోలీసు అధికారులు చేతివాటం ప్రదర్శిస్తూమామూళ్లను తీసుకుంటున్నారు.ఇప్పటికీ కొన్నిస్టేషన్లలో అధికారులకు డబ్బుల ఆశచూపి ఏమి తెలియని అమాయకులను దోచుకుంటున్నారు. దీనివల్ల సామాన్య ప్రజలకు న్యాయం జరగడం లేదు.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### వాహనాల అతివేగం

వాహనదారులు అతివేగంగా డ్రైవింగ్ చేయడం వలన అనర్థాలు అనుకోని సంఘటనలు జరుగుతున్నాయి. మరీ ముఖ్యంగా మైనర్ బాలురురోడ్లపై విపరీతమైన వేగంతో వెళ్తున్నారు.నగరాలు,పట్టణాలతోపాటుగా పెద్ద పెద్దగ్రామాల్లో కూడా మండలకేంద్రాలలో కూడాట్రాఫిక్‌సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి.విద్య,వైద్య,వ్యాపారసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాలు ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### షాపింగ్ మాల్స్ ఫుల్

ఇదివరకు పెద్దపెద్ద నగరాల్లో,పట్టణాల్లోఉండే షాపింగ్ మాల్స్ ఈరోజు చిన్న చిన్న పట్టణాలు ఆమాటకొస్తే కొంచెం పెద్ద పెద్ద గ్రామీణ ప్రాంతాల్లోవిస్తృతంగా విస్తరించడంతో నేటికీ భారత్‌లో చాలామంది గ్రామాల్లో నివసించడంవల్ల ఎక్కువజనాభా షాపింగ్ మాల్స్‌బాటపడుతున్నారు. ముఖ్యంగా అన్ని వస్తువులు ఒకే చోట దొరకడం, వివిధ బ్రాండ్‌లు అందుబాటులో ఉండటం, డిస్కౌంట్ ఆఫర్ల పేరుతో షాపింగ్ మాల్స్ బాటపడుతున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం, పరిశుభ్రంగా ఉండుట వలన కూడా షాపింగ్ మాల్స్ బాటపడుతున్నారు. వివిధ పండుగలు పర్వదినాలు సందర్భంగా కొన్ని వస్తువులపై భారీ రాయితీలు ప్రోత్సాహకాలుఇస్తున్నారు. డోర్ డెలివరీ వంటివి సదుపాయాలు ఉన్నాయి. వన్ ప్లస్ వన్, బై వన్ గెట్‌వన్ ఫ్రీ వంటి పలు ఆఫర్లు వినియోగదారులకు మైకం కలుగచేస్తూ అవసరం లేని వస్తువులను కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ డబ్బు విలువ తెలుసుకోవాలి.

-ఐ.పి.రావు, హైదరాబాద్

### కష్టే ఫలి

విజయం అనే మంత్రదండాన్ని భగవంతుడు మనకు అల్లాఉద్దీన్ అద్భుత దీపంలాఒకేసారి మనకు అందివ్వడు. నిరంతర కృషి, పట్టుదల, దృఢచిత్తాన్ని బట్టి భగవంతుడు అనేక కఠిన పరీక్షలుపెడుతూ అంతిమంగా మాత్రమే మనకు విజయం అనే ఈ కిరీటాన్ని తలపై అధిష్టిస్తాడు. విజయం విజయం అంటూ వెంపర్లాడకుండా పరుగు లంకించుకోకుండా కష్టేఫలి అనే నానుడికి మనమంతా కట్టుబడి, మనమనుకున్న రంగంలో మన సర్వశక్తులు వడ్డినిరంతర సాధన చేస్తూపోతే అందుకు ఆ దేవదేవుని ఆశీస్సులు తోడైతే విజయం అనేది ఆఘమేఘాల మీద మన ఇంటి తలుపు తట్టడం తథ్యం.

-మధుపాళి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### ఒలింపిక్స్‌లో క్రికెట్ పునరాగమనం

భారత్ వేదికగా వన్డే ప్రపంచ కప్ జరుగుతున్న వేళ క్రికెట్ క్రీడాభిమానులకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సంతోషకరమైన వార్త ప్రకటించింది. 2028 లాస్ ఏంజెలిస్ విశ్వక్రీడల్లో టీ-20 క్రికెట్, స్క్వాష్, బేస్‌బాల్, లాక్రాస్, ఫ్లాగ్,ఫుట్‌బాల్ క్రీడాంశాలకు చోటు కల్పించింది. 1900లో తొలిసారిగా జరిగిన ప్యారిస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ భాగమైంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ఆడుతున్న దేశాలు వందలోపే ఉన్నాయి. తాజా వన్డే ప్రపంచ కప్ క్రికెట్ పోటీల్లో కేవలం 10 దేశాలు మాత్రమే పాల్గొంటున్నాయి.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కులాల వర్గీకరణ నివేదిక అమలు సాధ్యమా?

***నిజానికి జనాభా వివరాల సేకరణ సమయంలో కులాల గణాంకాలు సేకరించడం చాలా సులువైన మార్గం. కానీ కులాల వారీ గణన జరిగితే తమ అధికార పీఠాలు కదిలిపోతాయనే ఆధిపత్యకులాల నేతల భయం వల్ల జనాభా వివరాల సేకరణలో కులాలవారీగా గణాంకాలను సేకరించాలనే డిమాండ్‌ను కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ తెలివిగా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించింది. అయితే ఇదే సమయంలో దేశంలో అనేక రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉన్న విషయాన్ని మరిచిపో యింది. మెజారిటీ ప్రజల కోర్కెలను పరిగణనలోకి తీసుకుంటున్న బిజెపియేతర రాష్ట్రాలు కులాల గణన చేపట్టడానికి సిద్ధమవు తున్నాయి. ఈ నేపథ్యంలో ఒబిసి కులాల గణనకు బిజెపి వ్యతిరేకమని ప్రజలకు తెలిసిపోతోంది. వ్రతం చెడినా ఫలితం దక్కని చందంగా బిజెపిపాలిత రాష్ట్రాల్లో కూడా ఏదో ఒక రూపంలో కుల సర్వే చేయడం అనివార్యంగా మారింది.***



అన్నవరపు బ్రహ్మయ్య

ఇతర వెనుకబడిన తరగతుల (ఒబిసి) కులాల వర్గీకరణకు సంబంధించి జస్టిస్ రోహిణి కమిషన్ సమర్పిం చిన నివేదిక అమలు సాధ్యం అవుతుందా? లేక బుట్ట దాఖలవుతుందా? అనే ప్రశ్నతలెత్తుతోంది. ఒబిసి గణాంకాలు వివరాలులేకుండా రూపొందించిన నివేదికకు చట్టబద్ధత సాధ్యం అవుతుందా? ఈ నివేదిక అమలు కావాలంటే కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కావాలి. జస్టిస్ రోహిణి సమర్పించిన నివేదికను తొలుత కేంద్ర కేబినెట్‌లో, ఆ తర్వాత పార్లమెంటులో ఆమోదం పొందాలి.బిసిల గణాంకాలను సేకరించడానికి ఇష్టపడని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒబిసి వర్గీకరణ నివేదికను రికార్డులకే పరిమితం చేసే ప్రమాదం కనిపిస్తోంది. జస్టిస్ రోహిణి కమిషన్ జస్టిస్ జి. రోహిణి నేతృత్వంలోని ఇతర వెనుకబడిన తరగతుల (ఒబిసి) కులాల వర్గీకరణకు నియమించిన కమిషన్ ఎట్టకేలకు జులై 31న తన నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖకు సమర్పించింది. ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జి. రోహిణి చైర్‌పర్సన్‌గా అక్టోబరు 2, 2017న ఏర్పాటైన కమిషన్ ఈ కమిషన్ 12 వారాల్లో నివేదిక సమర్పించాల్సి ఉన్నప్పటికీ, దఫాలవారీగా 13సార్లు గడువును పెంచారు. అయినప్పటికీ కమిషన్ వర్గీకరణకు సంబంధించి పూర్తిస్థాయిలో పరిష్కార మార్గాలు సూచించలేకపోయినట్టు తెలుస్తోంది. అందుకు ప్రధాన బిసి వర్గాలకు సంబంధించి సరైన గణాంకాలు అందుబాటులో లేకపోవడమే కారణమని కమిషన్ తన నివేదికలో ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ జాబితాలో ఉన్న మొత్తం 2,633 ఒబిసి కులాలలో కేవలం 25 శాతం కులాల వారే 97శాతం ఉద్యోగాలు పొందినట్టుగా కమిషన్ పేర్కొంది. ఈ స్థితిలో ఒబిసి (ఇతర వెనుకబడిన కులాల)లకు సంబంధించి ప్రస్తుతం కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న మొత్తం 27శాతం కోటా ప్రస్తుతం జాబితాలో ఉన్న అన్నికులాలకు సమాన ఫలాలు అందేవిధంగా 1,2,3,4 సంఖ్యలతో కూడిన కేటగిరిలుగా 27 శాతం ఒబిసి రిజర్వేషన్ విభజించాలని ప్రతిపాదించారు. ఉదాహరణకి కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే విద్యాసంస్థల్లో ఉద్యోగాలు, సీట్లలో ఒబిసిలకు 27శాతం రిజర్వేషన్ అమలవుతోంది.అయితే ఈ మొత్తం రిజర్వేషన్‌లో కొన్ని కులాలు మాత్రమే అత్యధిక ఫలాలను పొందుతున్నట్టు కమిషన్ గుర్తించింది. ప్రాథమిక అంచనా ప్రకారం కేటగిరి 1లో 1,674 కుల సమూహాలు, కేటగిరి 2లో అంటే కోటా నుండి ఎక్కువ ప్రయోజనం పొందని 534 కులాలు ఉండగా, 3,4 కేటగిరీలలో వరుసగా 328, 97 కులాలు ఉన్నాయి. 3,5 కేటగిరీలలో 4వ కేటగిరి వారు అత్యల్పంగా రిజర్వేషన్ ఫలాలు అందుకుంటున్న విషయాన్ని కమిషన్ గుర్తించింది. ప్రస్తుతం 27శాతం రిజర్వేషన్లలో అత్యధిక ప్రయోజనాలను పొందుతున్న కులాలను 1వ కేటగిరిగా, ఒబిసిలలో ఆధిపత్య కులాలుగా రోహిణి కమిషన్ పేర్కొంది. కమిషన్‌కు తన నివేదికలో రిజర్వేషన్ ప్రయోజనాల అసమాన పంపిణీ ఏ మేరకు జరిగిందో అధ్యయనం చేసింది. ఒబిసిలలో శాస్త్రీయంగా వర్గీకరణ



చేయడానికి అవసరమైన యంత్రాంగం, ప్రాతిపదిక, పద్ధతులు, ప్రమాణాలను నెలకొల్పడం, ఒబిసిలలో ఒకే విధమైన వృత్తులు కలిగిన ఉపకులాలను గుర్తించడం, వారి వారి సామాజిక, ఆర్థిక విద్యాస్థాయిలను అధ్యయనంచేసి ఆ మేరకు వేర్వేరు తరగతులుగా ఒబిసి కులాలను వర్గీకరించింది. రోహిణి కమిషన్ నివేదిక రూపొందించే సమయంలో 2018వ సంవత్సరానికి ముందు ఐదేళ్లలో నియమితులైన 1.3 లక్షల కేంద్ర ప్రభుత్వ ఒబిసి ఉద్యోగుల వివరాలను పరిశీలించింది. అలాగే మూడేళ్లలో ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్ వంటి విద్యాసంస్థల్లో కేంద్ర విశ్వవిద్యాలయాల్లో జరిగిన ఒబిసి అడ్మిషన్లను కూడా పరిశీలించింది. ఈ సందర్భంగా వెల్లడైన అంశాలను కూడా కమిషన్ పరిగణనలోకి తీసుకుంది. కమిషన్ తన అధ్యయనంలో 97శాతం ఉద్యోగాలు,విద్యావకాశాలు ఒబిసిల్లోని 25 శాతం కులాలకే దక్కుతున్నాయి. ఇంకా చెప్పాలంటే కేవలం పదికులాలకు 24.95 శాతం ఉద్యోగాలు అనుభవిస్తున్నాయి.ఇదే సమయంలో దాదాపు 983 కులాలకు (37శాతం) విద్య, ఉద్యోగాల్లో కనీస ప్రాతినిధ్యం లేదు. 994కులాలకు విద్య, ఉద్యోగాల్లో కేవలం 2.68శాతం ప్రాతినిధ్యమే ఉంది. అయితే ఒబిసిల జనాభా వివరాలు లేనందున ఈవిశ్లేషణ ఏ మేరకు శాస్త్రీయమైనదన్న సందేహాలు ఉన్నాయి. ఒబిసిలకు సంబంధించిన అంశాలు సామాజిక న్యాయ మంత్రిత్వశాఖకు సంబంధించిన అంశం కావడం వల్ల కమిషన్ సమర్పించిన నివేదిక రాష్ట్రపతి నుంచి కేంద్ర ప్రభుత్వం సామాజిక,న్యాయమంత్రిత్వశాఖకు చేరింది. నివేదికను ప్రభుత్వం ఇంకా బహిరంగపరచలేదు. ఈ నివేదిక సిఫార్సులు అమలు చేయడానికి ముందు చర్చలు జరపడం అవసరమని గుర్తించారు.నివేదికలోని పునర్విభజనపై రాజకీయంగా సున్నితమైన అంశాలను పరిశీలించడానికి దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాలని కూడా జస్టిస్ రోహిణి కమిషన్ పేర్కొంది.ఈ కమిషన్ సిఫార్సులు అమలుపై అనేక అనుమానాలు కలుగుతుంది. దానికి ప్రధాన కారణం ఒబిసిలకు సంబంధించిన గణాంకాలు కేంద్రప్రభుత్వం వద్ద లేకపోవడమే. ఒబిసిల జనగణనపై అఖిల భారత స్థాయిలో సర్వే చేపట్టడానికి వీలుగా బడ్జెట్ కేటాయించాలని 2018 డిసెంబరు 12న కేంద్రానికి కమిషన్ లేఖ రాసింది. 2019 జులై 30న కమిషన్ ప్రభుత్వానికి మరో లేఖ రాస్తూ తమ నివేదిక ముసాయిదా సిద్ధమైందని, అయితే కేంద్ర ఒబిసి జాబితాలో ఎన్నో అస్పష్టతలు ఉన్నాయని, వర్గీకరణ జరగడానికన్నా ముందే వాటిని సవరించాలని ఆ లేఖలో పేర్కొంది.ఈ లేఖలపై కేంద్రప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదు. ఒబిసి జనాభాపై స్పష్టత లేనప్పటికీ రోహిణి కమిషన్ చివరికి నివేదిక సమర్పించింది. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం తెలివిగా కులాలవారీగా గణాంకాలను సేకరించడానికి ససేమిరా అంటూనే రాష్ట్ర ప్రభుత్వాలు కులాల వివరాలు సేకరించుకోవచ్చునని పేర్కొంది. ఈ నేపథ్యంలో బీహార్ రాష్ట్రప్రభుత్వం ప్రథమంగా బిసి కులాల గణన ప్రారంభించి పూర్తి చేసింది. ఈ సందర్భంగా కులగణన వల్ల జాతి సమైక్యత దెబ్బతింటుందంటూ కొంతమంది న్యాయస్థానాల్లో సవాలుచేశారు.అయితే ఈ సవాల్‌ను పాట్నా హైకోర్టు కొట్టివేసింది. నిజానికి జనాభా వివరాల సేకరణ సమయంలో కులాల గణాంకాలు సేకరించడం చాలా సులువైన మార్గం. కానీ కులాల వారీ గణన జరిగితే తమ అధికార పీఠాలు కదిలిపోతాయనే ఆధిపత్యకులాల నేతల భయంవల్ల జనాభా వివరాల సేకరణలో కులాలవారీగా గణాంకాలను సేకరించాలనే డిమాండ్‌ను కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ తెలివిగా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించింది. అయితే ఇదే సమయంలో దేశంలో అనేక రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉన్న విషయాన్ని మరిచిపోయింది. మెజారిటీ ప్రజల కోర్కెలను పరిగణనలోకి తీసుకుంటున్న బిజెపియేతర రాష్ట్రాలు కులాల గణన చేపట్టడానికి సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒబిసికులాల గణనకు బిజెపి వ్యతిరేకమని ప్రజలకు తెలిసిపోతోంది. వ్రతం చెడినా ఫలితం దక్కని చందంగా బిజెపిపాలిత రాష్ట్రాల్లో కూడా ఏదో ఒక రూపంలో కుల సర్వే చేయడం అనివార్యంగా మారింది. ●

# ఎన్నికలపై ఓటర్లలో చైతన్యం రావాలి

కొల్లు లక్ష్మీ నారాయణ

ప్రజాసంక్షేమ సిద్ధాంతాలతో, విధి విధానాలలో ప్రజలను పాలించేందుకు ఎన్నో పార్టీలు ఎన్నికల్లో పోటీ పడతాయి. సుభిక్షమైన పాలనను అందించాల్సిన పార్టీలు పౌరులకు ప్రజాప్రతినిధులకు మధ్య నేడు దళారీల పాత్ర పోషిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ విధించిన పరిమితికి లోబడి దొంగ లెక్కలు చూపెడుతూ అన్యాయ, అక్రమ, దోపిడీ, వారసత్వ విధానాలతో లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్న తీరు మనకు ప్రత్యక్ష నిదర్శనమే. పార్టీల వివిధ కార్యక్రమాలకు, ప్రచారాలకు, సమావేశాలకు జనసమీకరణ కీలకం. తరలింపు జనానికి ఒక్కొక్కరికి కనీసం రెండు, మూడు వందల రూపాయలే కాక మద్యం, బిర్యానీలు, తాయిలాలు పంపిణీ చేస్తుండడం బహిరంగ సత్యం. తరలింపు జనం నిజమైన ఆ పార్టీ కార్యకర్తలు కాకపోగా, ఇదే జనం మరో పార్టీ కార్యక్రమంలో ప్రత్యక్షమవటం గమనించవచ్చు. వాగ్దానం చేసినట్లు డబ్బులు, తాయిలాలను సభల ముగింపు అనంతరం పార్టీలు, అభ్యర్థులు, స్థానిక నాయకులచేత ఓటర్లకు సక్రమంగా పంపిణీ జరగనప్పుడు ఏర్పడే తగాదాలు, వివాదాలు, సంభాషణలు ప్రత్యక్ష నిదర్శనమేగాక సామాజిక మాధ్యమాల ద్వారా మనకు విదితమే. పోలింగ్‌కు మూడు, నాలుగు రోజుల ముందు ప్రతి నియోజకవర్గంలో పోటీ చేసే వివిధ పార్టీల అభ్యర్థులు తమ చేతికి మట్టి అంటకుండా పరోక్షంగా స్థానిక నాయకగణం చేత కనిష్టంగా 500 నుండి గరిష్టంగా రెండువేల రూపాయల వరకు ఓటు కోసం పంపిణీ చేస్తుండడం, తీసుకోవడం నేడు ఆనవాయితీగా మారింది. డబ్బులు, మద్యం తాయిలాల పంపిణీలో సాక్ష్యాధారాలు దొరకకుండా రాత్రికిరాత్రే తమ అక్రమ పనులు పూర్తి చేస్తున్నారు. ఒకవేళ అధికారులకు దొరికిపోయినా వారిని బతిమాలో,బెదిరించో మభ్యపెడుతున్నారు.విచ్చలవిడిగా మద్యం పంపిణీ, డబ్బులు ఖర్చుపెడుతున్న నిజాన్ని ఓటర్లే ముచ్చటించుకోవడం తెలిసిందే. సొంత పార్టీ విధివిధానాలతో, సిద్ధాంతా



లతో, జెండాలతో ఎన్నికల్లో గెలిచి అధికారం దక్కని పార్టీ అభ్యర్థులు తమ ఉనికి కోసం, పదవుల కోసం,అక్రమంగా సంపాదించిన ఆస్తుల రక్షణ కోసం అధికారం దక్కిన పార్టీలో చేరి 'పార్టీ ఫిరాయింపు'లకు పాల్పడుతున్న తీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుండటమే.డబ్బు, మద్యం, అక్రమ,అవినీతి, దోపిడీల వంటి అప్రజాస్వామ్య లక్షణాలున్న నేటి రాజకీయాల్లో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని మార్పుకోరే ఒక సామాన్య వ్యక్తి, ఒక ప్రజాసేవకుడు, ఒక విద్యావంతుడు, ఒక మేధావి, ఒక ప్రజాస్వామ్యవాది పోటీ చేయాలంటే భయపడే పరిస్థితి. నేటి విశృంకుల రాజకీయాలలో గెలుపు అనే మాట కలలో కూడా రాదు. ఓటర్లు ఎక్కడున్నా, ఏం చేస్తున్నా వారి దగ్గరికి వెళ్లి అలవికాని వాగ్దానాలు, ప్రలోభాలతో కాళ్లవేళ్ల పడి ఓట్లు రాబట్టుకుని గెలుస్తున్నారు. గెలిచాక గ్రామ, మండలస్థాయి నాయకులకు, కాంట్రాక్టర్లకు, వ్యాపారస్తులకు, అండబలం, కండబలం, ఉన్నవారికి మాత్రమే ప్రజాప్రతినిధులు ప్రత్యక్ష దర్శనం ఇస్తున్నారు. బడాబాబుల పనులకే మోక్షం. ఇక జనంలోకి వస్తే మాత్రం ప్రభుత్వ ధనాన్ని వృధాగా ఖర్చుపెడుతూ మందిమార్బలం, హంగు ఆర్భాటం, వాహనశ్రేణి (కాన్వాయి) సెక్యూరిటీ గార్డ్‌లతో కండబలం, ధనబలం రాజకీయాలుగా మారిన తీరు మాత్రం ప్రజాసేవను దూరం చేసి స్వార్థం, అవినీతి, దోపిడీ, అక్రమ రాజకీయాలకు పునాది వేస్తుంది. ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోని, ప్రజాసేవలో సరైన పనితీరు, బాధ్యత లేకుండా పారదర్శకతలేని అప్రజాస్వామ్య విధానాలకు పాల్పడే ప్రజాప్రతినిధులను ఐదేళ్లకి ఒకమారు ప్రజలు తమ విలువైన ఓటుద్వారా మార్చే అవకాశాన్ని ఉపయోగించుకోకపోవడం ప్రజాస్వామ్యపునాదులకు ప్రమాదకరం. తాయిలాలకు ఓటును అమ్ముకునే ప్రజలకు తాము ఎన్నుకున్న ప్రతినిధులను ప్రశ్నించేహక్కును కోల్పోవడం ప్రజాస్వామ్యానికి విఘాతం.కుల,మత, వర్గాలకు తాయిలాలకు తలొగ్గి ఎంతో శక్తివంతమైన ఓటును అమ్ముకోవడం, ప్రజాసంక్షేమ పాలకులను ఎన్నుకోకపోవడం ప్రజాస్వామ్య పునాదులకే పెను ప్రమాదం. ప్రజలే అసలైన రాజ్యాంగ సంరక్షకులు, సార్వాభౌములు అన్న స్ఫూర్తితో ముందడుగు వేస్తేనే ప్రజాస్వామ్యం పదికాలాలపాటు పరిఢవిల్లుతుంది.

# పాత పెన్షన్ విధానం అమలు జరిగేనా?



వాసిలి సురేష్

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయపార్టీలు ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లపై గురిపెట్టాయి. వాళ్ల డిమాండ్లను మేనిఫెస్టోలో పెట్టి ఓట్లు రాబట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఉద్యోగులు కూడా తమ ప్రధాన డిమాండ్ అయిన పాత పెన్షన్ విధానంపై ప్రకటన ఇప్పించుకోవాలని చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలలో కొంత నిరాశ నెలకొని ఉంది. సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులంతా ఏ పార్టీ ఓపిఎస్‌ను మేనిఫెస్టోలో పెడుతుందో ఆ పార్టీవైపు ఉండాలని సూత్రపాయంగా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణా రాష్ట్రంలో దాదాపు రెండున్నర లక్షలమంది వరకు ఉన్న సిపిఎస్ ఉద్యోగుల ఓట్లు అన్ని పార్టీలకూ కీలకంగా మారుతున్నాయి. అందుకే అన్నిపార్టీలు పాతపెన్షన్ పథకం అమలు చేయాలన్న డిమాండ్లకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. అధికారంలోకి రాగానే సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేస్తామని, ఈ అంశాన్ని మేనిఫెస్టోలో చేరుస్తామని ఇదివరకే కాంగ్రెస్‌పార్టీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బిఆర్ఎస్ కూడా సిపిఎస్ రద్దుపైన, ఏదైనా నిర్ణయం తీసుకోవచ్చని ఉద్యోగులు ఆశగా ఎదురుచూస్తున్నప్పటికీ సిపిఎస్ రద్దు, ఓపిఎస్ అమలుపై కమిటీ వేసి అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టంలో ఈ విషయాన్ని చేర్చారు. దీంతో రాష్ట్రంలో బిజెపి మినహా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకే ఓపిఎస్ రద్దు అవకాశం ఉందని ఉద్యోగులు చెబుతున్నారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, కర్ణాటక రాష్ట్రాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే సిపిఎస్‌ను రద్దుచేశాయి. ఇక తమిళనాడు ఎన్‌పిఎస్ ఖాతాకు ఒక్కపైసా కూడా జమ చేయడంలేదు. తెలంగాణ రాష్ట్రంలో ఓపిఎస్ కోసం ఉద్యోగులు చాలా ఏళ్లుగా పోరాటం చేస్తున్నారు. పాత, కొత్త అందరు ఉద్యోగులు కలిస్తే మొత్తం ఓపిఎస్ కోరుకునే వాళ్ల సంఖ్య మూడులక్షల వరకు ఉంటుంది. రాష్ట్రప్రభుత్వ పరిధిలో ఉన్న ఉద్యోగుల కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. సిపిఎస్ వద్దని పాత పెన్షన్ స్కీమ్‌విధానాన్నే తమకు వర్తింపచేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరోపక్క సిపిఎస్‌ను రద్దుచేస్తున్న రాష్ట్రాలసంఖ్యక్రమేణా పెరుగుతుండడంతో తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సరైన నిర్ణయం తీసుకోకపోతే




సిపిఎస్ కింద ఉన్న రెండు లక్షల మందికిపైగా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఓట్లు అధికార పార్టీపై ప్రభావం చూపే అవకాశముందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికే రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్‌లలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్‌ను రద్దు చేశాయి. ఇటీవల ఎన్నికలు జరిగిన కర్ణాటకలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఎస్‌నురద్దు చేస్తుండడంతో తెలంగాణలో కూడా సిపిఎస్ రద్దు చేయాలని ఉద్యోగులు ఒత్తిడి చేస్తున్నారు.నిజానికి సిపిఎస్‌ను రద్దు చేసుకునే అధికారాలను రాష్ట్ర ప్రభుత్వాలకు పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం వీలుకల్పిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రాల ఉద్యోగుల కోసం కేంద్రం 'నేషనల్ పెన్షన్ సిస్టం (ఎన్‌పిఎస్), సిపిఎస్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది.2004 జనవరి 1 తర్వాత నియమితులైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పిఎస్‌ను కేంద్ర పెన్షన్లు, పెన్షనర్ల సంక్షేమ శాఖ వర్తింపచేసింది. ఈ విధానాన్ని రాష్ట్రప్రభుత్వం కూడా అన్వయించుకుంటూ 2014 ఆగస్టు 23న జీవోను జారీచేసింది. దీంతో2004 సెప్టెంబరు1 తర్వాత నియమితులైన రాష్ట్ర ప్రభుత్వఉద్యోగులకు సిపిఎస్ విధానం అమలవుతోంది. తెలంగాణ రాష్ట్రంలోని 3.28 లక్షల మంది ఉద్యోగులు ఉండగా, సిపిఎస్ కిందే రెండు లక్షల మంది ఉద్యోగులున్నారు. అటెండర్ నుంచి గ్రూపు-1 అధికారుల వరకు సిపిఎస్ కింద ఉన్నారు. దీనిని రద్దు చేయాలంటూమొదటి నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తూ వస్తున్నాయి. సిపిఎస్ విధానం వల్ల తమకు పాతపెన్షన్ విధానంలో ఒనగూరిన యాభైశాతం పెన్షన్, కుటుంబసభ్యులకు ముప్ఫైశాతం పెన్షన్ రూ.16 లక్షల గ్రాట్యుటీ, కమ్యూనికేషన్ వంటి సౌకర్యాలను ఉద్యోగులు కోల్పోతున్నారు. నిజానికి పాత పెన్షన్ స్కీమ్ (ఓపిఎస్) కింద ఉద్యోగి పదవీ విరమణ చేయగానే ఆఖరి నెల వేతనంలో యాభైశాతం మొత్తాన్ని ప్రతినెలా పెన్షన్ కింద చెల్లిస్తారు. సిపిఎస్ కింద ఈ సౌకర్యం లేదు. ప్రస్తుతం సిపిఎస్ కింద ఉద్యోగి వేతనం, డిఏల నుంచి పదిశాతం, ప్రభుత్వం నుంచిమరో పది శాతం సొమ్మును కలిపి నేషనల్ పెన్షన్ స్కీం ట్రస్టులో జమ చేస్తున్నారు. ఉద్యోగికి కేటాయించిన పర్మినెంట్ రిటైర్‌మెంట్ అకౌంట్ నెంబర్‌లో ఈ సొమ్ము జమ అవుతుంది. ఉద్యోగి పదవీ విరమణ పొందే వరకు జమ అయిన మొత్తం నుంచి అరవై శాతం డబ్బును మాత్రమే ఉద్యోగికి నగదుగా చెల్లిస్తారు.మిగతా నలభై శాతం డబ్బును షేర్ మార్కెట్‌లో పెడుతున్నారు. వచ్చే లాభాన్ని నెలవారి పెన్షన్‌కింద రిటైర్డు ఉద్యోగికి చెల్లిస్తున్నారు. షేర్‌మార్కెట్ నష్టాలను చవిచూస్తే అవే నష్టాల మొత్తాన్ని ఉద్యోగి డబ్బులనుంచి కట్ చేసుకుంటున్నారు.అందుకే ఈ సిపిఎస్ నష్టదాయకంగా ఉందని, దానిని రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలంటూ ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.ఇప్పటికే ఆరు రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు చేశారు. కాబట్టి తెలంగాణలో రాబోవు ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పినట్లు సిపిఎస్‌ను రద్దుచేయాలి. సిపిఎస్ వల్ల ఉద్యోగులకు నష్టమే తప్ప లాభంలేదు.పాతపెన్షన్ విధానమే రిటైర్ అయిన తర్వాత అన్నం పెడుతుంది. సిపిఎస్‌ను రద్దు చేస్తే ప్రభుత్వానికి ఉద్యోగులనుంచి మరింత ఆదరణ,అభిమానాలు పెరుగుతాయి. ●

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అదానీ గ్రూప్‌పై దర్యాప్తు చేపడతాం : రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, అక్టోబరు18 :** బొగ్గు దిగుమతులపై ఆదానీ గ్రూపుఅధిక ధరలు కారణంగా ప్రజలపై విద్యుత్తు భారం పడుతోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. బొగ్గు దిగుమతులపై ఆదానీ గ్రూపు అధిక ఇన్‌వాయిస్‌లతో ప్రజలు విద్యుత్తుకు ఎక్కువ చెల్లించేలా చేస్తుందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ క్రమంలో ప్రజలపై రూ. కోట్లభారం పడుతోందని మీడియాలో వచ్చిన కథనాన్ని ఆయన ఉదహరించారు. దీనిపై దర్యాప్తునకు ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు. దీనిపై దర్యాప్తునకు ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు ఆదేశించడం లేదని ప్రశ్నించారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయలో మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆదానీ గ్రూప్‌పై దర్యాప్తుకు ఆదేశిస్తామన్నారు.ఎ ఇండోనేషియా నుంచి ఆదానీ గ్రూప్ బొగ్గు దిగుమతి చేసుకొంది. భారత్‌కు చేరేసరికి దాని ధర రెట్టింపు అవుతోంది. ఇలా అధిక ధరల కారణంగా సామాన్య ప్రజలు విద్యుత్ బిల్లులను భారీగా చెల్లించాల్సి వస్తోంది. దీంతో కొన్ని కాంగ్రెస్ పాలిత ప్రాంతాలు పేదలకు సబ్సిడీలు చెల్లించాల్సి వస్తోంద్ది ని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జర్నలిస్టు సౌమ్యవిశ్వనాథన్ హత్యపై 15ఏళ్ల తర్వాత కీలక తీర్పు దీనిపై దర్యాప్తు చేస్తారా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన రాహుల్.. 'తాము అధికారంలోకి వస్తే తప్పకుండా దర్యాప్తుకు ఆదేశిస్తాం' అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించిన రాహుల్.. దర్యాప్తు జరిపి విశ్వసనీయతను నిరూపించుకోవాలని అడుగుతున్నానన్నారు. మార్కెట్ విలువకంటే ఎక్కువ ధరకు అదానీ గ్రూప్ బొగ్గు దిగుమతి చేసుకున్నట్లుకనిపిస్తోందంటూ ఫైనాన్షియల్ టైమ్స్ కథనాన్ని రాహుల్ గాంధీ ప్రస్తావిస్తూ ఈ ఆరోపణలు చేశారు.

# గాజా ఆసుపత్రిపై దాడి ఉగ్రవాదుల పనే ఆధారాలున్నాయంటున్న ఇజ్రాయెల్

**జెరూసలెం, అక్టోబరు 18:** గాజాలోని అల్ అహ్లీ సిటీ ఆసుపత్రిపై ఇజ్రాయెల్ దాడులు చేసిందన్న పాలస్తీనా ఆరోపణలను ఇజ్రాయెల్ సైన్యం ఖండించింది. దాడి చేసింది తాము కాదని స్పష్టం చేసింది. పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ మిలిటరీ గ్రూప్ రాకెట్ మిస్‌ఫైర్ అయి ఆసుపత్రిపై పడిందని తెలిపింది. ఇందుకు సంబంధించిన ఆధారాలను కూడా విడుదల చేసింది. ఆసుపత్రి దాడిపై తీవ్రంగా



ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ ఈ మేరకు స్పందించింది. పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ మిలిటరీ గ్రూప్ హమాస్‌తో కలిసి మిత్ర కూటమిగా పనిచేస్తోంది. హమాస్, ఇజ్రాయెల్ యుద్ధం మంగళవారం భీకర రూపం సంతరించుకుంది. సెంట్రల్ గాజాలోని అల్ అహ్లీ సిటీ ఆసుపత్రిపై ఇజ్రాయెల్ జరిపిన భారీ వైమానిక దాడిలో ఏకంగా 500 మంది ప్రాణాలు కోల్పోయారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. అయితే దాడిని ఇజ్రాయెల్ ధృవీకరించలేదు. హమాస్ దళాలకు చెందిన రాకెట్ దాడుల్లోనే ఆసుపత్రి కూలిపోయిందని స్పష్టం చేసింది. అక్టోబరు 7న హమాస్ దళాలు ఇజ్రాయెల్‌లో నోవా ఫెస్టివల్‌పై దాడులు ప్రారంభించాయి. అకస్మాత్తుగా జరిగిన ఈ దాడుల నుంచితేరుకుని ఇజ్రాయెల్ హమాస్ దళాలపై తిరగబడింది. హమాస్ అంతమే లక్ష్యంగా మెరుపుదాడులు చేస్తోంది. ఇరుపక్షాల వైపు దాడుల్లో ఇజ్రాయెల్‌లో సైనికులు, మహిళలు, చిన్నారులతో సహా 1,400 మందికిపైగా జనం మరణించారు. హమాస్ దళాల చేతికి దాదాపు 200 మంది ఇజ్రాయెల్ పౌరులు బందీలుగా చిక్కారు. ఈ విషయాన్ని యావత్ ప్రపంచం తెలుసుకోవాలి. గాజాలోని అనాగరిక ఉగ్ర మూకలే, అక్కడి ఆసుపత్రిపై దాడి చేశాయి. ఐడిఎఫ్ (ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్) కాదు. మా పిల్లలను అతి దారుణంగా హత్య చేసిన ఆ ఉగ్రవాదులు ఇప్పుడు వారి పిల్లలను కూడా చంపేస్తున్నారు' అని నెతన్యాహు ఆరోపించారు. అటు 'ఇజ్రాయెల్ డిఫెన్స ఫోర్సెస్' కూడా ఇదే విషయాన్ని వెల్లడించింది. ఆసుపత్రి సమీపంలో పిఐజె మిలిటెంట్లు ప్రయోగించిన రాకెట్ గురితప్పి ఆసుపత్రిలో పేలుడు సంభవించిందని పేర్కొంది. ఇదిలా ఉండగా, ఆసుపత్రిలో పేలుడు ఘటనపై అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్రంగా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషయం తెలియగానే తాను జోర్డాన్ రాజు అబ్దుల్లా 2, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో మాట్లాడినట్లు తెలిపారు. మరోవైపు ఈ దాడి నేపథ్యంలో బైడెన్ జోర్డాన్ పర్యటన రద్దయింది. జోర్డాన్‌లో ఆయన అబ్దుల్లాతో పాటు ఈజిప్టు ప్రధాని ఎల్-సిసి, పాలస్తీనా అధ్యక్షుడు మహ్మూద్ అబ్బాస్ తదితరులతో భేటీ కావాల్సి ఉండగా, ఆ సమావేశం రద్దయినట్లు జోర్డాన్ విదేశాంగ మంత్రి తెలిపారు. ఇందుకు గల కారణాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. మరోవైపు బైడెన్ ఇప్పటికే ఇజ్రాయెల్ పర్యటన నిమిత్తం బయల్దేరారు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ కూడా ఈ వారం ఇజ్రాయెల్‌లో పరనయటించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ కొన్ని కథనాలు వెలువడ్డాయి.

### 4.30 గంటలు డోర్ పట్టుకునే ఉన్నాం:

హమాస్ దాడిని ప్రత్యక్షంగా చూసిన కేరళ మహిళ

తిరువనంతపురం, అక్టోబరు 18: కేరళకు చెందిన సబిత, మీరా మోహన్ ఇజ్రాయెల్‌లో కేర్‌గివర్లుగా పనిచేస్తున్నారు. ఇటీవల గాజా సరిహద్దుల్లోని నీర్ ఓజ్ అనే కిబుట్జ్‌లోకి హమాస్ మిలిటెంట్లు చొరబడి



నరమేధానికి పాల్పడిన సమయంలో వారు అక్కడే విధి నిర్వహణలో ఉన్నారు. ఆ సమయంలో ప్రాణాలకు తెగించి వారు ఓ వృద్ధురాలిని హమాస్ దాడి నుంచి కాపాడగలిగారు. వారి ధైర్యాన్ని అభినందిస్తూ భారత్‌లోని ఇజ్రాయెల్ ఎంబసి తాజాగా తమ అధికారిక ఎక్స్ ఖాతాలో ఓ విడియోను పోస్ట్ చేసింది. ఆనాడు వారు ఎదుర్కొన్న భయానక అనుభవాన్ని సబిత ఆ విడియోలో గుర్తుచేసుకున్నారు. ఈ సరిహద్దు ప్రాంతంలో నేను మూడేళ్లుగా పనిచేస్తున్నా. ఎఎల్ఎస్ వ్యాధితో బాధపడుతున్న రాహేల్‌కు నేను, మీరా మోహన్ కేర్‌గివర్లుగా ఉన్నాం. ఆ రోజు అక్టోబరు 7న నేను నైట్ డ్యూటీలో ఉన్నాం. ఉదయం 6.30 గంటలకు వెళ్లిపోవాల్సింది. సరిగ్గా అదే సమయంలో మాకు సైరన్లు వినిపించాయి. వెంటనే రహేల్‌ను తీసుకుని మేం సేఫ్టీ గదుల్లోకి పరిగెత్తాం. సైరన్ల మోత ఆగట్లేదు. బయట ఏం జరుగుతుందో తెలియదు. అప్పుడు రహేల్ కుమార్తె మాకు ఫోన్ చేసి,'పరిస్థితి చేయి దాటిపోయింది. ముందు, వెనుక డోర్లు లాక్ చేసుకోండి' అని చెప్పారు. 'వెంటనే మేం తలుపులు లాక్ చేసుకున్నాం. ఉదయం 7.30గంటల సమయంలో ఉగ్రవాదులు మా ఇంట్లోకి చొరబడ్డారు. మేము ఉన్న గది తలుపులు తెరిచేందుకు ప్రయత్నించారు. మాకేం చేయలో అర్థం కాలేదు. మళ్లీ రహేల్ కుమార్తెకు ఫోన్ చేశాం.' డోర్‌ను గట్టిగా పట్టుకోండి. వదిలిపెట్టొద్దు' అని ఆమె చెప్పారు. మేం అలాగే చేశాం. గ్రిప్ పోకుండా ఉండేందుకు చెప్పులను కూడా తీసేశాం. బయట నుంచి ఉగ్రవాదులు మా గది తలుపు బద్దలుకొట్టేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. తుపాకీతో కాల్పులు కూడా జరిపారు' అని తెలిపారు.

'దాదాపు నాలుగున్నర గంటల పాటు మేం ఆ డోర్‌ను గట్టిగా పట్టుకునే ఉన్నాం. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో మళ్లీ కాల్పుల చప్పుడు వినిపించింది. అప్పుడు షెములిక్ (ఆ ఇంటి యజమాని) వచ్చి ఇజ్రాయెల్ సైన్యం వచ్చిందని చెప్పారు. ఆయన బయటకెళ్లి చూసే సరికి అంతా ధ్వంసమై కనిపించింది. మా ఇంట్లో ఉగ్రవాదులు అన్ని దోచుకెళ్లారు. మీరా పాస్‌పోర్ట్, నా ఎమర్జెన్సీ బ్యాగ్‌ను కూడా తీసుకెళ్లారు'. 'సాధారణంగా సరిహద్దుల్లో ఉండే మాకు క్షిపణులు పడినప్పుడు సేఫ్టీ గదుల్లోకి వెళ్లి, పరిస్థితులు సద్దుమణిగా బయటకు రావడం అలవాటే. అప్పుడు మా ఎమర్జెన్సీ బ్యాగులు తీసుకుని వెళ్తాం. అందులో మా డాక్యుమెంట్లన్నీ ఉంటాయి. కానీ ఇలాంటి ఉగ్రదాడిని మేం ఊహించలేదు.

### గాజాపై వైమానిక దాడులు ఆపితే..బందీల విడుదల..

ఇజ్రాయెల్‌పై మెరుపుదాడి చేసి కొందరు పౌరులను బందీలుగా పట్టుకెళ్లిన హమాస్ గ్రూప్, ఇప్పుడు వారిని విడిచిపెట్టేందుకు ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఇందుకోసం ఇజ్రాయెల్‌కు షరతు విధించినట్లు సమాచారం. గాజాలో బాంబు దాడులు ఆపితే బందీలందరినీ విడిచిపెట్టేస్తామని హమాస్ సీనియర్ అధికారి ఒకరు చెప్పినట్లు కథనాలు వెలువడ్డాయి. గాజాలో ఇజ్రాయెల్ బలగాలు తమ సైనిక దురాక్రమణ, వైమానిక దాడులను నిలిపివేస్తే, గంటలోనే మా వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెల్, ఇతర దేశాల పౌరులను విడిచిపెడతాం. ప్రస్తుతం వారిని విడిచిపెట్టేందుకు సురక్షిత ప్రదేశం లేదు' అని హమాస్ సీనియర్ అధికారి చెప్పినట్లు కథనం పేర్కొంది. ఆ అధికారి ఎవరనేది మాత్రం వెల్లడించలేదు.



# సమాజ్ వాదీ నేత అజాంఖాన్‌కు ఏడేళ్ల జైలు శిక్ష

**లక్నో, అక్టోబర్ 18 :** సమాజ్‌వాదీ పార్టీ నాయ కుడు అజాం ఖాన్, ఆయన భార్య తజన్ ఫాతి మా, కుమారుడు అబ్దుల్లా అజాంలకు యూపీ లోని రాంపూర్ కోర్టు ఏడేళ్ల శిక్షను విధించింది. 2019నాటి నకిలీ జనన ధృవీకరణ పత్రాల కేసులో ఈ ముగ్గుర్ని దోషులుగా నిర్ధారించింది. ఎంపీ -ఎమ్మెల్యే కోర్టు న్యాయమూర్తి శోభిత్ బన్సల్ ముగ్గురు దోషలకు గరిష్టంగా ఏడేళ్ల జైలు విధిస్తూ శిక్షను ఖరారు చేశారు. నకిలీ ధ్రువపత్రాలపై బిజెపి ఎమ్మెల్యే అకాష్ సక్సెనా రాంపూర్‌లోని గంజ్ పోలీస్ స్టేషన్‌లో జనవరి 3,2019న పోలీసులకు ఫిర్యాదు చేయగా .. ఎఫ్ఐఆర్ నమోదైంది. వారి కుమారుడు అబ్దుల్లా అజాంకు రెండు నకిలీ పుట్టిన తేదీ సర్టిఫికేట్‌లు పొందేందుకు అజాం ఖాన్, ఆయన భార్య తజీన్ ఫాతిమా సహాయం చేశారని సక్సెనా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒక సర్టిఫికెట్ లక్నోనుంచి కాగా మరొకటి రాంపూర్ నుంచి పొందినట్లు ఫిర్యాదులో స్పష్టం చేశారు. 'కోర్టుతీర్పు తర్వాత, ముగ్గురిని జ్యుడీషల్ కస్టడీలోకి తీసుకున్నారు. కోర్టు నుండే దోషులను జైలుకు తరలించార్ను. అని ప్రాసిక్యూషన్ తరఫున వాదిస్తున్న మాజీ జిల్లా ప్రభుత్వ న్యాయవాది అరుణ్ ప్రకాష్ సక్సెనా అన్నారు.

# గగన్‌యాన్ ప్రయోగానికి ముందుగా కీలక పరిశోధన

## - షార్ నుంచి క్రూ మాడ్యూల్ ఎస్కేప్ సిస్టం ప్రయోగానికి సర్వంసిద్ధం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 18 ప్రభాతవార్త** అంతరిక్ష పరిశోధనలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ ప్రయోగానికి శాస్త్రవేత్తలు ముందస్తుగా అన్ని పరిశోధనలు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే నింగిలో హెలికాప్టర్ ద్వారా పారాచూట్ల పరిశోధన, సముద్రంలోకి పరికరాలు చేర్చడం, క్షేమంగా భూమికి తీసుకురావడం వంటి పరిశోధనలు కొన్ని నెలలుగా పూర్తి చేశారు. ఇద్దరికి పైగా వ్యోమగాములకు శిక్షణ ఇచ్చారు. అంతరిక్షంలోకి మనుషులకు ముందుగా రోబోను ప్రయోగించడానికి రూపకల్పన చేశారు. ఇవన్నీ ఒక ఎత్తు అయితే నింగి నీరు నేలలలో ఒకేసారి క్రూమాడ్యూల్ ఎస్కేప్ సిస్టం ప్రయోగాన్ని ప్రస్తుతం శ్రీహరికోట నుంచి చేపడుతున్నారు. గగన్‌యాన్ టెస్ట్ వెహికల్ డి-1 పేరుతో దీన్ని రూపొందించారు. ఇప్పటిదాకా జరిగిన గగన్‌యాన్ పరీక్షలు, పరిశోధనలు ఒక ఎత్తు కాగా, ఈ ప్రయోగం మరో ఎత్తు. అందుకే దీనిని అత్యంత క్లిష్టమైనదిగా ఇస్రో శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. సాధారణంగా జీఎస్ఎల్‌వి తరహా రాకెట్లలో క్రింది భాగంలో ఉపయోగించే నాలుగు స్ట్రాపాన్ బూస్టర్లలో ఒక దాని సైజులో ఈ రాకెట్‌ను రూపొందించారు. ఎల్‌పార్టీగా పిలిచే ఈ బూస్టర్‌లో 44 టన్నుల ద్రవ ఇంధనం నింపారు. ఈ రాకెట్ ద్వారా క్రూమాడ్యూల్ పరికరాన్ని 16.9 కిలోమీటర్ల దూరం అంతరిక్షంలోకి ప్రయోగిస్తారు. అక్కడ నుంచి పారాచూట్ల సహాయంతో ఈ పరికరం సముద్రంలో పడుతుంది.

# పాక్‌లో ఆర్థిక సంక్షోభం - 48 విమానాలు రద్దు

**ఇస్లామాబాద్, అక్టోబరు 18:** పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకి మరింత దిగజారిపోతోంది. తాజాగా ఇంధనం లేని కారణంగా పాక్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ (పిఐఎ) 48 జాతీయ, అంతర్జాతీయ విమానాలను నిలిపివేయాల్సి వచ్చింది. ఇంధనం పరిమితంగా ఉండడం వల్ల విమానాలు రద్దు చేయాల్సి వచ్చింది, కొన్ని విమాన సర్వీసులను రీషెడూనయల్ కూడా చేశామని పిఐఎ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇప్పటి వరకూ మొత్తం 13 దేశీయ, 11 అంతర్జాతీయ విమాన సర్వీసులు రద్దు చేసినట్లు చెప్పారు. అలాగే 12 విమానాలను షెడ్యూల్ మార్చామని అన్నారు. రద్దు చేసిన విమానాలకు సంబంధించిన ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రయాణికులు ఎయిర్‌పోర్టుకు వచ్చే ముందే పిఐఎ కస్టమర్ కేర్‌ను సంప్రదించాలని కోరారు. బుధవారం మరో 16 విమానాలను రద్దు చేశామని, మరికొన్ని ఆలస్యం కానున్నాయని చెప్పారు. బకాయిలు చెల్లించకపోవడంతో ప్రభుత్వ చమురు సంస్థ (పిఎస్ఒ) పిఐఎకు ఇంధన సరఫరా నిలిపివేయడంతో ఈ సంక్షోభం తలెత్తినట్లు తెలిసింది. దీంతో పిఐఎకు ఇంధన కొరత ఏర్పడింది. మరోవైపు రుణభారం పెరిగిపోతున్న నేపథ్యంలో పిఐఎను ప్రైవేట్ పరం చేసేందుకూ ఆలోచనలు నడుస్తున్నాయి.

# బెంగళూరు పబ్‌లో భారీ అగ్నిప్రమాదం

**బెంగుళూరు, అక్టోబరు 18 :** బెంగళూరులోని ఓ పబ్ మంటల్లో చిక్కుకుంది. ఈ దృష్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలోని ఓ పబ్‌లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. వివరాల్లోకి వెళితే.. కోరమంగళ ప్రాంతంలోని ఓ నాలుగు అంతస్తుల భవనంలో నిర్వహిస్తున్న పబ్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఇదే భవనంలో జిమ్, కార్ల షోరూం సైతం ఉన్నాయి. ప్రమాద సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సుమారు ఆరు ఫఃరింజన్ల సాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. ప్రస్తుతానికి మంటలు చాలా వరకు అదుపులోకి వచ్చాయని పోలీసులు తెలిపారు. ఈ అగ్ని ప్రమాదానికి సంబం ధించిన దృష్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. ఓ వ్యక్తి భవనం టెర్రస్‌పై నుంచి కిందికిదూకాడు.



# ఇజ్రాయెల్ నుంచి భారత్ చేరిన ఐదో విమానం

**న్యూఢిల్లీ, అక్టోబరు 18:** ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు చేపట్టిన ఆపరేషన్ అజయ్ నిర్విరామంగా కొనసాగుతోంది. తాజాగా 286 మందితో కూడిన మరో విమానం భారత్ చేరుకుంది. ఇందులో 18 మంది నేపాలీలు కూడా ఉన్నారు. ఈ విషయాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. భారత్ తిరిగి వచ్చిన వారు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తున్న దృశ్యాలను కూడా షేర్ చేశారు. ఇజ్రాయెల్ నుంచి భారతీయులను స్వదేశానికి తీసుకురావడానికి ఎ340 విమానం ఆదివారం టెల్ అవీవ్ నగరానికి చేరుకోగానే సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో ఆ విమానాన్ని జోర్డాన్‌కు తీసుకెళ్లి సమస్యను పరిష్కరించారు. ఫలితంగా సోమవారం రావాల్సిన విమానం మంగళవారం 286 మందితో ఢిల్లీ చేరుకుంది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం వల్ల ఇటు ఇజ్రాయెల్, అటు పాలస్తీనాలో కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధంతో అంతర్జాతీయ విమాన రాకపోకలు కూడా బంద్ అయ్యాయి. దీంతో స్వదేశానికి భారతీయులను సురక్షితంగా తీసుకురావడానికి కేంద్రం ఆపరేషన్ అజయ్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పటికే నాలుగు విమానాల్లో సుమారు 900కుపైగా మందిని భారత్‌కు తరలించారు. తాజాగా ఐదో విమానం చేరుకుంది.

# గాజా శరణార్థులను ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నాం :స్కాట్లాండ్ ఫస్ట్ మినిస్టర్

**ఎడిన్‌బర్గ్, అక్టోబరు 18:** యుద్ధం వల్ల తీవ్రంగా నష్టపోతున్న గాజా ప్రజలకు ఆశ్రయం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని స్కాట్లాండ్ ఫస్ట్ మినిస్టర్ హమ్జా యూసఫ్ అన్నారు. యూసఫ్ అత్తమామలు గాజాలోనే చిక్కుకుపోయారు. ఆయన బంధువుల్లోని ఓ రెండేళ్ల చిన్నారి యుద్ధం కారణంగా గాయపడింది. ఈ నేపథ్యంలో యూసఫ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరికి చికిత్స చేయాలి? వైద్యం అందకపోతే చనిపోతారని తెలిసి కూడా ఎవరిని వదిలేయాలో తెల్చుకోలేని దిక్కుతోచని స్థితిలో గాజా వైద్యులున్నారని చెప్పారు. గాజా శరణార్థుల గురించి మాట్లాడుతూ సిరియా, ఉక్రెయిన్ ఇతర దేశాల నుంచి చాలా మందిని మనం ఆహ్వానించాం. మళ్లీ మనం ఆ పని చేయాల్సిన అవసరం ఉంది. ఈ భీకర దాడుల్లో చిక్కుకున్న వారికి భద్రత, ఆశ్రయం కల్పించేందుకు యూకెలోని మొదటి ప్రాంతంలో స్కాట్లాండ్ సిద్ధంగా ఉందని ప్రకటించారు. గాజాలో నిరాశ్రయులైన పది లక్షల మందిని ఆదుకునేందుకు ప్రపంచవ్యాప్త శరణార్థుల కార్యక్రమానికి అంతర్జాతీయ సమాజం కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. యూకె ప్రభుత్వం అత్యవసరంగా రెండు చర్యలు తీసుకోవాలని కోరారు. ముందుగా గాజాలో ఉన్నవారికోసం శరణార్థుల పునరావాస పథకాన్ని రూపొందించాలి. గాజాలో గాయపడిన పౌరులను వైద్య చికిత్స నిమిత్తం తరలించే కార్యక్రమానికి మద్దతివ్వాలని కోరారు. ఒకవేళ ఇది కార్యరూపం దాల్చితే స్కాట్లాండ్ తన వంతు పాత్ర పోషిస్తుందన్నారు. క్షతగాత్రులైన గాజా పురుషులు, స్త్రీలు, చిన్నారులకు తమ ఆసుపత్రుల్లో చికిత్స అందచేస్తామని పేర్కొన్నారు. గాజాలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని మినిస్టర్ హమ్జా యూసఫ్ వ్యాఖ్యానించారు. మా బావ గాజాలో వైద్యుడు. ఆయనతో ఫోన్‌లో మాట్లాడినప్పుడు అక్కడ జరుగుతున్న మారణహోమాన్ని వివరించారు.



సరిపడా మందులు, వైద్యులు, నర్సులు లేకుండానే అక్కడి ఆసుపత్రుల్లో చికిత్స కొనసాగుతోందని చెప్పారు. ఎవరికి చికిత్స అందించాలో చనిపోయినా ఫర్వాలేదని ఎవరిని వదిలేయాలో వారు తేల్చుకోవాలేకపోతున్నారని చెప్పారు. ఈ ఆధునిక యుగంలో అలాంటి పరిస్థితులను రానివ్వకూడదన్నారు. హమ్జాయూసఫ్ స్కాట్లాండ్ ఫస్ట్ మినిస్టర్‌గా కొనసాగుతున్నారు. అంటే మంత్రివర్గానికి ఆయన నాయకత్వం వహిస్తారు. ఇది ప్రధానమంత్రి పదవికి సమానంగా ఉంటుంది. ఇజ్రాయలల్, హమాస్ యుద్ధం కారణంగా ఆయన అత్తమామలు గాజాలో చిక్కుకుపోయారు. అక్కడ వారికి సరిపడా ఆహారం, నీరు అందం లేదు. ఆ ప్రాంతాన్ని వీడకపోతే వారు చనిపోతారని ఇజ్రాయెల్ డ్రోన్ దాడిలో తన సోదరుడి రెండేళ్ల చిన్నారి గాయపడ్డాడని యూసఫ్ సతీమణి చెప్పారు.

# ఒకేసారి 6 ఎయిర్ పోర్టులకు బాంబు బెదరింపుల కలకలం

**పారిస్, అక్టోబర్ 18 :** ఇజ్రాయిల్- హమాస్ యుద్ధవేళ.. ఫ్రాన్స్‌లో ఉద్రిక్త ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా పలు విమానాశ్రయాలకు బాంబు బెదిరింపులు రావడం కలకలం సృష్టించింది. ఫ్రాన్స్‌లో ఒకేసారి పలు విమానాశ్రయాలకు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపింది. దీంతో ఆయా ఎయిర్‌పోర్టులను ఖాళీ చేయించిన అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇజ్రాయిల్- హమాస్ మధ్య యుద్ధం కొనసాగుతొన్న వెకళ బెదిరింపులు రావడం గమనార్హం. ఫ్రాన్స్‌లో లిల్లె ఎయిర్‌పోర్టుకు తొలుత బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో భద్రతా సిబ్బంది విమానాశ్రయాన్ని ఖాళీ చేయించి తనిఖీలు చేపట్టారు. ఆ తర్వాత గంటల వ్యవధిలోనే బ్యూవైస్ టోలౌస్,నైస్ లియాన్, నాంటెస్ ఎయిర్‌పోర్టులకు కూడా ఈ తరహా బెదిరింపులు రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ముందు జాగ్రత్తగా ఆ విమానాశ్రయాలను ఖాళీ చేయించారు. ఏం జరుగుతుందో అర్థంగాక ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కాగా.. నైస్ ఎయిర్‌పోర్టులో ఓ అనుమానస్పద బ్యాగుకూడా కనిపించినట్లు ఆ విమానాశ్రయం తమ ఎక్స్ ట్విటర్ ఖాతాలో వెల్లడించింది. అయితే ప్రస్తుతం పరిస్థితులు సాధారణస్థితికి వచ్చినట్లు పేర్కొంది. మరోవైపు లిల్లె ఎయిర్‌పోర్టులోనూ ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతోనూ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం కొన్ని చోట్ల తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయిల్ -హమాస్ పోరు తర్వాత నుంచి ఫ్రాన్స్‌లో ఉద్రిక్తత ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల ఓ స్కూల్‌లో దుండగుడు చొరబడి ఓ టీచర్‌ను అతి దారుణంగా చంపిన విషయం తెలిసిందే. దీంతో ఫ్రాన్స్ వ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రముఖ పర్యాటక ప్రాంతంల్లో భద్రతా బలగాలను మోహరించారు.

# యుద్ధం వేళ మాలాలా రూ.2.5 కోట్ల సాయం



**న్యూఢిల్లీ, అక్టోబర్18:** గాజా ఆసుపత్రిపై రాకెట్ దాడి జరగడం పట్ల నోబెల్ పురస్కార గ్రహీత మలాలా యూసఫ్‌జాయ్ విచారం వ్యక్తం చేశారు. బాధితులను ఆదుకునేందుకు తన వంతుగా రూ.2.5 కోట్ల సాయం ప్రకటించారు. ఈ సందర్భంగా ఓ వీడియో సందేశాన్ని విడుదల చేవారు. గాజాలోని అల్ అహ్లి ఆసుపత్రిపై జరిగిన బాంబుదాడిచూసి భయపడ్డాను. ఆ చర్యను ఖండిస్తున్నాను. ఇజ్రాయోల్, పాలస్తీనా ప్రపంచవ్యాప్తంగా శాంతినెలకొనాలని కోరుకుంటున్న వారితో నేను గొంతుకలుపుతున్నాను. సామూహిక శిక్ష పరిష్కారం కాదు. గాజాలో నివసిస్తున్న జనాభాలో సగం మంది 18 సంవత్సరాలలోపు వయసున్నవారే. వారు తమ జీవితంతాంతం బాంబు దాడుల మధ్య ఉండకూదని అందులో పేర్కొన్నారు. గాజాకు మానవతా సాయం అందేందుకు సహకరించాలని ఆమె ఇజ్రాయెల్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సంక్షోభం వేళ పాలస్తీనా ప్రజలకు సాయం చేస్తున్న మూడు స్వచ్ఛంద సంస్థలకు 3 లక్షల డాలర్లు విరాళంగా అందచేస్తున్నట్లు ప్రకటించారు. అలాంటి స్వచ్ఛంద సంస్థలకు ప్రజలు విరాళాలిచ్చి ఆదుకోవాలని మలాలా పిలుపునిచ్చారు. ఇరుదేశాలు తక్షణమే కాల్పుల విరమణ ఒప్పందం చేసుకుని, శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. గాజాలోని అల్ అహ్లి ఆసుపత్రిపై దాడి జరగడాన్ని ఇప్పటికే పలువురు ప్రముఖులు ఖండించారు. పేలుడు ఘటనపై అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్రంగా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుత సంఘర్షణలో పౌరుల మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వీటితో సంబంధం ఉన్నవారు బాధ్యత వహించాలని భారత ప్రధాని వ్యాఖ్యానించారు. రష్యా, ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఈ దాడిని ఖండించాయి. ఈ దారుణానికి ఇజ్రాయెల్ వైమానిక దాడులే కారణమని హమాస్ ఆరోపించగా దాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఖండించారు. అది ఉగ్రమూకల దుశ్చర్యే అని దుయ్యబట్టారు. వారు ప్రయోగించిన రాకెట్ గురి తప్పి ఆ ప్రమాదం చోటు చేసుకుందని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ అధికారి చెప్పారు.

# రాకెట్ గురితప్పే పేలుడు..

## అల్ అహ్లీ ఆసుపత్రి ఘటనపై ఐడిఎఫ్ ప్రతినిధి!

**జెరూసలెం, అక్టోబరు 18 :** గాజాలోని అల్ అహ్లి ఆసుపత్రిపై దాడిని తమ పని కాదని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ వెల్లడించింది. ఈ మేరకు సాక్ష్యాలను ట్విటర్‌లో అందుబాటులోకి తెచ్చింది. వీటిలో వీడియోలు, ఆడియో రికార్డింగ్‌లు వంటివి కూడా ఉన్నాయి. గాజా ఆసుపనరతిపై దాడికి వాడిన మందుగుండు యుద్ధ విమానాలు ప్రయోగించేదిలేదని ఐడీఎఫ్ ప్రతినిధి వెల్లడించారు. గాజాలోని ఆల్ అహ్లి ఆసుపత్రిలో పేలుగు సంబంధించి ఇజ్రాయెల్ డిఫెన్స్ పోర్సెస్ పలు ఆధారాలను ట్వీట్ చేస్తోంది. తాజాగా ఐడీఎఫ్ ప్రతినిధి రియల్ అడ్మరల్ డేనియల్ హగారి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. వాస్తవానికి పేలుడు ఆసుపత్రి పార్కింగ్ ప్రదేశంలో చోటుచేసుకొందని వివరించారు.ఎపేలుడు చోటు చేసుకొన్న ప్రదేశంలో భారీ గొయ్యి ఏర్పడలేదు. అక్కడి గోడలు కూడా బలంగానే ఉన్నాయని. ఆ పార్కింగ్‌లో పేలుడు వాడింది గగనతల దాడులకు వినియోగించే మందుగుండు కాదని తెలుస్తోంది. మా ఏరియల్ ఫుటేజీ విశ్లేషణలో ఆసుపత్రిని ఏదీ నేరుగా తాకలేదని తేలింది. అక్కడి పార్కింగ్ ప్రదేశం దెబ్బతిన్నది. అక్కడ కాలిన గుర్తులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆసుపత్రికి అత్యంత సమీపం నుంచి రాకెట్‌ను ప్రయోగించినట్లు తెలుస్తోంది.వెంటనే ఆ రాకెట్ కూలిపోవడంతో అందులోని ఇంధనం జాడ కనిపిస్తోంద్ది అని పేర్కొన్నారు. రాత్రి సమయంలో ఆసుపత్రి సమీపంలోని శ్మశానం నుంచి ఇస్లామిక్ జిహద్ సంస్థ దాదాపు 10 రాకెట్లను ప్రయోగించింది. గాజాలోని ఆసుపత్రిలో అదే సమయానికి పేలుడు వినిపించింద్ది అని డేనియల్ హగారి వెల్లడించారు. రాకెట్ గురితప్పడంపై చర్చించుకొంటున్న ఇద్దరు ఉగ్రవాదుల సంభాషణలు కూడా తమ ఇంటెలిజెన్స్ ప్రదేశం ఏరియల్ వ్యూ వీడియోను కూడా ఐడీఎఫ్ గాజాలోని మిలిటెంట్ సంస్థలు ప్రయోగించే రాకెట్లు మార్గం మధ్యలో కూలిపోవడం సర్వసాధారణమని హగారి వెల్లడించారు. యుద్ధం మొదలైన నాటి నుంచి దాదాపు450 రాకెట్లు గాజా భూభాగంలోనే కూలిపోయాయని వివరించారు. పారదర్శకత్వం కోసం తాము ఆధారాలను ఆమెరికా సహా ఇతరులతో పంచుకుంటూన్నామని చెప్పారు.



# పదేళ్లలో 42 భేటీలు.. పుతిన్‌తో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్!

**బీజింగ్, అక్టోబరు 18:** ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో ఇరు దేశాల మధ్య సన్నిహిత రాజకీయ సమన్వయం, విశ్వాసం అవసరమని రష్యానయ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు. చైనా పర్యటనలో ఉన్న ఆయన, అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ చట్టాలను కాపాడేందుకు సంయుక్త కృషికి చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. చైనా పర్యటనలో ఉన్న పుతిన్‌తో ద్వైపాక్షిక చర్చల సమయంలో ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ కార్యక్రమం ప్రారంభించిన పదేళ్లయిన సందర్భంగా బీజింగ్‌లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ శిఖరాగ్ర సదస్సులో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఐ పనితీరును ఆయన కొనియాడారు. అనంతరం జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపిన ఆయన, ప్రస్తుతం నెలకొన్న ఇబ్బందికర పరిస్థితుల్లో సన్నిహిత విదేశీ విధాన సమన్వయం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే దీన్ని కొనసాగిస్తున్నామన్న ఆయన, వీటన్నింటిపై సుదీర్ఘ చర్చలు జరుపుతామన్నారు. షీ జిన్‌పింగ్ మాట్లాడుతూ, పుతిన్, తాను గడచిన 10యేళ్లలో 42 సార్లు సమావేశమయ్యామని గుర్తుచేశారు. ఇరుదేశాల మధ్య మంచి సంబంధాలను ఏర్పరచడంతో పాటు వ్యక్తిగతంలోనూ మంచి స్నేహితులమయ్యామని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
నెం.10/2023-24/ఎ.ఇ/ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 16.10.2023
విజయనగరం జిల్లా రాజాం మండలం పరిధిలో గల పెనుబాక గ్రామములో సిసి డ్రైన్ నిర్మాణం పనులు చేయుటకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. అంచనా విలువ: రూ.6.00 లక్షలు. టెండరు డాక్యుమెంట్ లభించు తేది: 30.10.2023, సా.5గం. నుండి 13.11.2023, మ.3గం. వరకు. ఇతర వివరాలను www.tender.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్ నెం. 949-274-7574.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుద్ధ్య విభాగం, విజయనగరం.
DIPR.No. 11299/CL/Advt/1/1/2022-23 తేదీ: 18.10.2023

19-10Pg6exHMNWJQE:Layout 1 1/1/02 5:03 PM Page 1



# బ్రహ్మోత్సవాలు



## కల్పవృక్షంపై రాజమన్నార్ అలంకారం

### నాల్గవరోజు ఉదయం కనువిందుచేసిన మలయప్ప

**తిరుమల, అక్టోబరు 18ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీదేవిభూదేవితో కలసి చేతిలో బంగారు చర్నాకోలు... మరోచేతిలో దండం ధరించి రాజమన్నార్ అలంకారంలో మలయప్పస్వామి కల్పవృక్ష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. కలియుగవైకుంఠం తిరుమలలో కన్నులపండువగా ఏడుకొండలవానికి జరుగుతున్న నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో నాల్గవరోజు బుధవారం ఉదయం వాహనమండపం వద్ద వేదమంత్రోచ్చరణల నడుమ కల్పవృక్షవాహనంపై అర్చకులు అధిరోహింపజేసి, కర్పూరహారతులిచ్చారు. స్వామివారి వాహనంముందు భక్తులు గోవిందా...వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. భూలోకంలో వృక్షాలు తాము కాసిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. కల్పవృక్షం వాంఛిత ఫలాలన్నిటినీ ప్రసాదిస్తుంది. అంతటి ప్రత్యేకత వున్న కల్పవృక్షవాహనాన్ని అధిరోహించి తిరుమాఢవీధుల్లో వైకుంఠవాసుడు కరుణించాడు. ఉదయం వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు, టిటిడి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్‌ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## సర్వభూపాలునిపై సర్వాంతర్యామి



**తిరుమల,అక్టోబరు 18 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరునికి అంగరంగవైభవంగా జరుగుతున్న నవరాత్రిబ్రహ్మోత్సవాలలో నాల్గవరోజు బుధవారం రాత్రి ఉభయదేవేరులతో కలసి సర్వ భూపాలవాహనంపై మలయప్పస్వామి భక్తులను కటాక్షించాడు. రాత్రి 7గంటలకు మొదలైన వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా భక్తజనబృందాలు కోలాటలు, భజనలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తించారు. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, టిటిడి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్‌ఓ నరసింహకిశోర్, అర్చకులు పాల్గొన్నారు.



## నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో తెలంగాణ కళాకారుల ప్రదర్శనలు అద్భుతం

**తిరుమల,అక్టోబరు 18ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామివారి వాహనసేవల్లో పాల్గొని తమవంతుగా అద్భుత నృత్యాలు చేయడం తమ పూర్వజన్మ సుకృతమని తెలంగాణ రాష్ట్ర కళాకారులు తెలిపారు. స్వామివారి చెంత మాఢవీధుల్లో పలు రకాలూగా కళాకారులు గత నాలుగురోజులుగా స్వామివారికి నాట్యరూపంలో సేవచేసుకునే భాగ్యం కలిగిందన్నారు. తెలంగాణారాష్ట్రం నుండి 11కల్చరల్ బృందాలు 281మంది కళాకారులు వచ్చి గుస్సాడి నృత్యాలు, లంబాడా, చక్కభజనలు, కోలాటాలతో జానపదకళారూపమైన మాధురి నృత్యాన్ని హైదరాబాద్‌కు చెందిన గణేష్ బృందం,వికారాబాద్‌కు చెందిన అశోక్ బృందం గుస్సాడి నృత్యం, ధనశ్రీబృందం స్వామివారికి నీరాజనం సమర్పించుకోవడం ఆనందంగా ఉందన్నారు. జానపద నృత్యాలు, కోలాటలు ప్రత్యేక ఆకర్షణగానిలిచాయి. కళాకారులకు టిటిడిఅందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.



## నిస్వార్థసేవకు నిలువెత్తునిదర్శనం శ్రీవారిసేవకులు

### ఇతరులకు ఆదర్శంగా ఉండాలి: టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి

**తిరుమల, అక్టోబరు 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి చెంత తోటి భక్తులకు సేవలందిస్తూ ,నిస్వార్థసేవలకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సనాతన హిందూ ధర్మజ్యోతులుగా శ్రీవారిసేవకులను ఆయన అభివర్ణించారు. తిరుమలలో జరుగుతున్న శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు (నేడు)గురువారం రాత్రి అత్యంత విశిష్టమైన గరుడసేవకు అశేషంగా వచ్చే భక్తులకు సేవలందించడంపై బుధవారం ఉదయం శ్రీవారి సేవాసదన్-2లో శ్రీవారి సేవకులతో ముచ్చటించారు. టిటిడి పిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి, ఏపి ఆర్‌ఓ పి.నీలిమ, శ్రీవారి సేవ ఎఇఓ రవికుమార్ రెడ్డితో కలసి శ్రీవారిసేవకులనుద్దేశించి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ 23సంవత్సరాల క్రిందట టిటిడి కేవలం 200మంది సేవకులతో శ్రీవారి సేవను ప్రారంభించిందన్నారు. ప్రస్తుతం రోజుకు 2వేలమంది తక్కువగాకుండా సేవకులు భక్తులకు సేవలందిస్తున్నారని తెలిపారు. ఇప్పటవరకు సుమారు 14లక్షలమంది శ్రీవారి సేవకులు తిరుమల,తిరుపతిలో భక్తులకు సేవలందించారని అన్నారు.

శ్రీవారి భక్తులకు సేవచేస్తూ స్వామివారి కీర్తిని దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తున్న సేవకులు ధన్యులన్నారు. నిస్వార్థసేవలను కొనసాగించాలని, స్వచ్ఛంద సేవలో ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. అనంతరం గరుడసేవకోసం ఆలయం లోపల సేవచేసేందుకు సేవకులకు ఎలక్ట్రానిక్ డిప్‌ద్వారా కేటాయించారు.

# కృష్ణాజలాలపై పునఃసమీక్ష చేస్తే నష్టం 'సీమ'కే

## నిమ్మకు నీరెత్తినట్టు జగన్‌సర్కార్ వ్యవహరిస్తోంది

### మీడియాతో టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి



**అమరావతి, అక్టోబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** సాగునీటి రంగంలో జగన్‌రెడ్డి అనుసరిస్తున్న అస్తవ్యస్థ విధానాలు, అనాలోచిత నిర్ణయాలతో రాయలసీమ ప్రాంతం శాశ్వత ఎడారిగా మారబోతోందని టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. ఎపి విభజనతర్వాత కృష్ణా నదీ జలాలను ఎపికి 512 టిఎంసిలు, తెలంగాణకు 299 టిఎంసిల చొప్పున కేటాయించారని, దాని ప్రకారమే ఇన్నాళ్లుగా ఉభయ తెలుగు రాష్ట్రాలు నీటిని వినియోగించు కుంటున్నాయని, కానీ తాజాగా తెలంగాణ ప్రభుత్వం నీటి కేటాయింపులపై కొత్తవాదన చేయటంతో, కేంద్రప్రభుత్వం దిగొచ్చి కృష్ణా జలాల కేటాయింపుల్ని పున:పరిశీలన చేయాల్సిందిగా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌ను ఆదేశించిందని ఆయన గుర్తుచేశారు.. బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో రామ్‌గోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వాదనపై కేంద్రం స్పందించి కృష్ణా జలాల వినియోగంపై పునఃసమీక్ష చేయాలని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌ను ఆదేశించినా, జగన్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించటం దేనికి సంకేతం? అంటూ నిలదీశారు. కేంద్ర నిర్ణయంతో కృష్ణా జలాలనే నమ్ముకున్న రాయలసీమ ప్రాంతానికి అన్యాయం జరగుతున్నా, తనకు రాజకీయ జన్మనిచ్చిన ప్రాంతం మొత్తం ఎడారిగా మారే పరిస్థితులున్నా సిఎం మౌనంగా ఉండటాన్ని ఏమనాలి అని ప్రశ్నించారు. ప్రతిపక్షనేత చంద్రబాబును అక్రమ కేసులతో వేధించటంపై పెడుతున్న శ్రద్ధలో సగం కూడా, సిఎం సొంత ప్రాంత సాగునీటి ప్రయోజనాలపై పెట్టటం లేదని విమర్శించారు.

తెలంగాణ ప్రభుత్వం పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి 6రకాల అనుమతులు పొందే వరకు సిఎం జగన్ నిద్రపోయారన్నారు. ఏనాడు తన వాదనను కేంద్రప్రభుత్వంవద్ద ప్రస్తావించలేదన్నారు. ఇదంతా చూస్తుంటే.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిర్మాణాన్ని జగన్ స్వాగతిస్తున్నట్టే కన్పిస్తోందన్నారు.. తన స్వప్రయోజనాలకోసం తెలంగాణ ప్రభుత్వంతో అంటకాగుతున్న జగన్,ఏకంగా సీమకే తీరని ద్రోహం చేయటానికి సిద్ధమయ్యారని అన్నారు. కేంద్రం కృష్ణాజలాలవినియోగంపై పునఃసమీక్ష చేయాలన్నపుడు అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయమని అడగలేని దుస్థితిలో జగన్ ఉండటం సిగ్గుచేటన్నారు. నీటి వినియోగంలో తెలంగాణ అనుసరిస్తున్న నియంతృత్వ విధానాలపై గతంలోనే సుప్రీం కోర్టులో ఉన్నకేసుల విచారణలో జగన్ ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోలేదన్నారు. పేరుప్రఖ్యాతులున్న న్యాయవాదుల్ని నియమించి, ఎపి వాదనలను సమర్ధవంతంగా న్యాయస్థానాల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం నాలుగున్నరేళ్లలో జగన్‌రెడ్డి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కృష్ణాజలాలపై పునఃసమీక్ష చేస్తే రాష్ట్ర 100 టిఎంసిల కృష్ణానీటిని కోల్పోతుందని, దాని వల్ల తీవ్రంగా నష్టపోయేది రాయలసీమే అన్నారు. రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని మాయమాటలు చెప్పిన జగన్, తన స్వప్రయోజనాలకోసం తనకు, తనతండ్రికి రాజకీయ జీవితమిచ్చిన సీమను శాశ్వత ఎడారిగా మార్చేందుకు సిద్ధమయ్యారని రాంగోపాల్ రెడ్డి ధ్వజమెత్తారు. భవిష్యత్ తరాలను నాశనం చేసే దుర్మార్గపు చర్యలకు జగన్ స్వస్తిచెప్పకపోతే, ఆయన రాజకీయ జీవితం శాశ్వతంగా ముగిసిపోతుందని అన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని నాశనం చేయటానికి సిద్ధమైన జగన్‌రెడ్డికి ప్రజలు ఎన్నికల్లో కోలుకోలేని విధంగా బుద్ధిచెబుతారని ఆయన హెచ్చరించారు.

## పుంగనూరు అభివృద్ధికి నా జీవితం అంకితం

### -భూగర్భగనుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి



ఏరియావైద్యశాలను ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

**పుంగనూరు,అక్టోబరు 18 ప్రభాతవార్త :** నియోజకవర్గ ప్రజలకు సదుపాయాలు, సౌకర్యాలు కల్పించడానికి తన జీవితాన్ని అంకితం చేశానని, రాష్ట్ర స్థాయిలో పుంగనూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని,రాష్ట్ర అటవీ,ఇంధన, భూగర్భగనుల శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టంచేశారు. బుధవారం ఉదయం ఆయన పట్టణంలో రూ.5.50కోట్ల నాబార్డు నిధులతో నిర్మించిన ఏరియా వైద్యశాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తరాల తరబడి పుంగనూరు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని, దివంగత వైఎస్సార్ సిఎంగా ఉన్నపుడు తనకు లభించిన ఏడాదిన్నర సమయంలోనే మంత్రిగా అనేక సదుపాయాలు కల్పించానన్నారు. ఆతరువాత కిరణ్ కుమార్, చంద్రబాబుల పాలనలో పదేళ్ల పుంగనూరు నియోజకవర్గప్రజలకు రూపాయి కూడా అభివృద్ధికి ఇవ్వకపోగా తనపైఉన్న రాజకీయకక్ష్యను,ప్రజల మీద తీర్చుకున్నారన్నారు. అందుకే ఇపుడు పుంగనూరు నియోజకవర్గానికి రెట్టింపుగా అభివృద్ధి అందిస్తున్నానని వివరించారు. మరో 33.52కోట్లతో ఏరియావైద్యశాలకు మరిన్నిసదుపాయాలు కల్పించి వెంటనే వైద్యసౌకర్యాలు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఎంపి మిధున్‌రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి ఎపుడూ పుంగనూరు ఉన్నతి కోసం తనమీద కూడా ఒత్తిడి తెస్తుంటారన్నారు. బైపాస్, ఆర్టీసిడిపో, ఉపరవాణాశాఖ, ఏరియావైద్యశాల వంటి సదుపాయాల కల్పించామన్నారు. దీంతో పాటూ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు ముమ్మర యత్నాలు సాగుతున్నాయన్నారు. అత్యవసర వైద్యం కోసం తిరుపతి, బెంగళూరులకు వెళ్ళే పరిస్థితి ఇపుడు పుంగనూరు ప్రాంతానికి ఉండబోదన్నారు. ముఖ్యమంత్రి చొరవతో పుంగనూరులో 1100 ఎకరాలు ఎకనమిక్‌జోన్ ఏర్పాటయిందన్నారు.

## మహిళా సంక్షేమం, భద్రతను గాలికొదిలేసిన ప్రభుత్వం



- వైఎస్సార్సీ పాలనలో మహిళలపై లక్షా22 వేలకు పైగా నేరాలు
- రాష్ట్రంలో ప్రతి 8 గంటలకు ఒక అత్యాచారం, ఇద్దరు మహిళలపై లైంగిక వేధింపులు
- నాలుగున్నరేళ్లలో 30,196 మంది మహిళలు, చిన్నారుల అదృశ్యం
- ఎక్కడ దిశాచట్టం, ఏదీ దిశా యాప్?
- మీడియాతో టిడిపి ఎమ్మెల్సీ అనురాధ

**అమరావతి, అక్టోబరు18, ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళా సంక్షేమం, భద్రతను గాలికొదిలేసి సమీక్షలతో సిఎం జగన్ కాలక్షేపం వల్ల ఒనగూరే ప్రయోజనమేంటి అనేది సిఎం జగన్‌కే తెలియాలని టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు.. తమపార్టీ అధినేత చంద్రబాబు మహిళా సంక్షేమం, భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వగా, నేటి సిఎం జగన్ వాటిని గాలికొదిలేశారని దుయ్యబట్టారు. నా అక్కచెల్లెమ్మలు, నా ఆడబిడ్డలు అంటూ సిఎంచెప్పే తియ్యటి మాటలకు, వాస్తవానికి ఎంత తేడా ఉందో రాష్ట్రంలో మహిళలపై అతా ్యచారాలు, అకృత్యాలే సాక్ష్యమన్నారు.. వైఎస్సార్సీ పాలనలో మహిళలపై లక్ష22 వేలకు పైగా జరిగిన నేరాలపై సమాధానం చెప్పే దమ్ము సిఎంకు ఉందా? అని నిలదీశారు.. నాలుగేళ్లలో జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని అత్యాచారాంధ్ర ప్రదేశ్‌గామార్చేశారన్నారు. రాష్ట్రంలో ప్రతి 8 గంటలకు ఒక అత్యాచారం, 8ఏళ్లలోపు చిన్నారులపై ప్రతి 12 గంటలకు ఒక రేప్, వారానికి సగటున నలుగురు ఎస్సీ, ఎస్టీ మహిళలపై అత్యాచారం, ప్రతి గంటకు ఇద్దరు మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయంటే అందకు జగన్ రెడ్డి పాలనా వైఫల్యమే కారణమని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలపై జరిగే నేరాల్లో 3వ వంతు ఆంధ్రప్రదేశ్ లోనే జరుగుతున్నాయంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎక్కడున్నట్టు అని ప్రశ్నించారు.

నాలుగేళ్ల వైఎస్సార్సీ పాలనలో 30,196 మంది మహిళలు, చిన్నారులు అదృశ్యమయ్యారంటే జగన్ రెడ్డి ఏం సమాధానం చెప్తారని నిలదీశారు.. దిశా చట్టం, దిశా యాప్ ఎక్కడా? అనిప్రశ్నించారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే లెక్కల ప్రకారం రాష్ట్రంలో 15నుంచి 19 ఏళ్ల మధ్య ఉన్న 12.6 శాతం బాలికలు గర్భందాల్చుతున్నారని, ఈ దారుణాల్లో దేశంలోనే ఎపి మూడవ స్థానంలో ఉందన్నారు. ఇండియా టుడే సర్వే ప్రకారం ఎపిలో 1,33,447 మంది వ్యభిచారకూపంలో చిక్కుకున్నారని తెలిపారు. ఈ అమానుషాల్లో ఎపి దేశంలోనే రెండోస్థానంలో ఉందన్నారు. నాలుగేళ్లలో 30,196 మంది మహిళలు, చిన్నారులు అదృశ్యమయ్యారని పార్లమెంట్ సాక్షిగా వెల్లడి కావటం సగ్గుచేటన్నారు.. పాలనను గాలికొదిలేసి రాజకీయ లబ్దికోసం ప్రత్యర్థుల గొంతునొక్కే పనిలో జగన్‌రెడ్డి బిజీగా ఉండటం వల్లే రాష్ట్రంలో భయానక పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఆడబిడ్డకు కష్టమొస్తే గన్‌కంటేముందు జగన్‌వస్తారన్న మహిళా మంత్రులు అత్యాచారాలు, మిస్సింగ్ ఘటనలపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.. ఎపిలో 1,33,447 మంది వ్యభిచార కూపంలో చిక్కుకోవటం జగన్‌రెడ్డి శాంతి భద్రతల వైఫల్యం కాదా? అని ప్రశ్నించారు.. చంద్రబాబు పాలనలో ఆడబిడ్డగా పుట్టటం అదృష్టంగా భావిస్తే .. జగన్ రెడ్డి పాలనలో ఆడబిడ్డగా పుట్టటం కంటే అడవిలో మానై పుట్టటం నయమంటున్నారని అన్నారు.. నాశిరకం మద్యంతో మహిళల మాంగల్యాలు తెంచుతున్నారని దుయ్యబట్టారు.. నిత్యావసర వస్తువుల ధరలు పెంచి గృహిణుల ఆర్థిక స్థితిగతులపై దెబ్బకొట్టారని అనురాధ మండిపడ్డారు.. వైకాపా ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన సంపూర్ణ పోషణ పథకం, ..జగన్‌రెడ్డి పురుగుల పథకంగా మార్చేశారన్నారు.. పాము కళేబరం ఉన్న ఆహారాన్ని గర్భిణిలు, బాలింతలు చిన్నారులకు పంపిణీ చేయటమనేది మహిళా సంక్షేమంపై జగన్‌రెడ్డి చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తోందన్నారు.

టిడిపి హయాంలో విజయవంతంగా అమలుచేసిన బాలామృతం, ఫుడ్ బాస్కెట్, గిరి గోరుముద్దలు, వంటి పథకాలన్నింటినీ సమీకృతం చేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ పేరుతో హడావుడి చేస్తున్న జగన్‌రెడ్డి పథకం అమలును మాత్రం గాలికొదిలేశారన్నారు. కుళ్లిన గుడ్లు, ముతక బియ్యం, పురుగులు చిక్కీలు పంపిణీ చేయటమే జగన్‌రెడ్డి చెబుతున్న సంక్షేమం ...అంటూ అనురాధ ఎద్దేవా చేశారు.

## కూష్మాండ అలంకారంలో ఆకట్టుకున్న దుర్గమ్మ

### కిటకిటలాడుతున్న కనకాచలం



**శ్రీకాళహస్తి, అక్టోబరు 18 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఆలయానికి అనుబంధంగా ఉన్న కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో మూలవిరాట్టుకు 'కూష్మాండదేవి అలంకారం' ఆకట్టుకుంది. దసరా ఉత్సవాలను అమ్మవారి ఆలయంతో పాటు ఆలయంలో వెలసిన బెజవాడ కనకదుర్గమ్మ ఆలయం వద్ద పూజలు, అలంకారాలు నిర్వహించారు. కాగా దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ప్రతి రోజూ బంగారు చీరతో అలంకారం నిర్వహించారు. ఇక అనుబంధ ఆలయం అయిన కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్టుకు మహాలక్ష్మీ అలంకారం నిర్వహించారు. ఈ అలంకారం మహిళా భక్తులను ఆకట్టుకుంది.ఇక ఉదయం 5 గంటల నుంచే కొండపై భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారికి దీపారాధన చేస్తున్నారు. ఇక కొందరు మహిళాభక్తులు మొక్కులు తీర్చుకొనుటకు పొంగళ్ళను నిర్వహించారు. ఇక ముత్యాలమ్మ ఆలయంలో వెలసిన మూలవిరాట్టుకు, ఏడుగంగమ్మల ఆలయంలో అమ్మవారికి 'కుష్మాండ అలంకారం' నిర్వహించారు. ఈ ఆలయాలకు మహిళా భక్తులు తండోపతండాలుగా హాజరై పూజలు నిర్వహిస్తున్నారు.ఈ ఆలయాల్లో శ్రీకాళహస్తీశ్వరాయం ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ప్రతి రోజూ ఉదయం సాయంత్రం మూల విరాట్టుకు ప్రత్యేకాలంకారాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఆలయానికి విశేష సంఖ్యలో మహిళా భక్తులు హాజరౌతారని భావించిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయాధికారులతో సమీక్షించారు. చిన్న ఆలయాల పర్యవేక్షకులు లక్ష్మయ్య,దుర్గాప్రసాద్‌లకు సూచనలు చేస్తూ వచ్చిన భక్తుల మనోభావాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని అలాగే ప్రసాదాలు పుష్కలంగా ఏర్పాటు చేయాలని సూచించారు.

**భవాని మాతలతో ఆలయాలు కళ కళ:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఈ ఏడాది భవాని మాల ధరించిన మహిళలు, పురుషుల సంఖ్య గణనీయంగా పెరిగింది. మాలధరించిన వారు వేకువ జామున స్నానమాచరించి పట్టణ నడిబొడ్డులోని కనకాచలంపై వెలసిన కనక దుర్గమ్మ, ముత్యాలమ్మగుడివీధిలోని ముత్యాలమ్మ,ఏడుగంగమ్మల ఆలయంలో దర్శనానికి వస్తున్నారు.అంతేకాక శ్రీకాలహస్తీశ్వరాలయంలోకూడా ఉదయం 7గంటల వరకు స్థానికులకు దర్శనాలకు అనుమతిస్తారు కాబట్టి ఆలయంలో కూడా మహిళా భక్తుల సంఖ్య గణనీయంగా కనబడుతుంది.



## మొల్లరామాయణం, విష్ణుపురాణం గ్రంథాలు ఆవిష్కరణ

**తిరుమల,అక్టోబరు 18ప్రభాతవార్తప్రతినిధి:** రామాయణంలో ధర్మస్వరూపుడైన శ్రీరామచంద్రుడు ఈ సమాజంలో ఎలాజీవించాలో తను స్వయంగా ఆచరించి చూపి ఆదర్శప్రాయుడైనాడు. వాల్మీకి మహర్షి విరజిత శ్రీమద్రామాయణాన్ని భారతీయ భాషల్లో అనేకమంది అనువదించుకున్నారు. తమతమ ప్రాంతాలకు ప్రాతినిధ్యాన్ని కల్పిస్తూ చాలామంది రామకథను తయారు యాస, భాషలలో రాసుకున్నారు. మొల్లరామాయణాన్ని ఆచార్య కె.మలయవాసిని పరిమళ వ్యాఖ్యానంతో టిటిడి భక్తులకు అందుబాటులోకి తెచ్చింది. అలాగే వేదవ్యాసమహర్షి విరదసి అష్టాదశపురాణాల్లో ఒకటైన విష్ణుపురాణం. శ్రీహరి తనకు ప్రధానంగా మూడు గురుతల బాధ్యతలు ఉన్నట్లు గీతలో తెలియజేశాడు. త్రిమూర్తాత్యాత్మక స్వరూపుడు శ్రీహరి అని అతడే సర్వోత్తముడని తెలియజేస్తోంది. ఈ రెండు గ్రంథాలను బుధవారం ఉదయం కల్పవృక్ష వాహనసేవలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఢిల్లీ స్థానిక సలహామండలి ఛైర్మన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆవిష్కరించారు.



బుధవారం ఉన్నతవిద్యామండలి ఛైర్మన్‌కు వినతిపత్రం అందజేసిన టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు

## ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్‌ను రద్దుచేసి విద్యార్థులకు తీరని ద్రోహం

### వెంటనే కౌన్సెలింగ్ కోరుతూ టిఎన్‌ఎస్‌ఎఫ్ నిరసన

**అమరావతి, అక్టోబరు 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్ నిర్వహణపై ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంభిస్తోందని, అందుకు నిరసనగా జోన్-3 పరిధిలోని పార్లమెంట్ టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షుడు బుధవారం రాష్ట్ర ఉన్నత విదా ్య మండలి ఛైర్మన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఎంసెట్ 3వ విడత కౌన్సెలింగ్‌ను తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు..ఈ మేరకు ఉన్నత విద్యా ఛైర్మన్ హేమచంద్రరెడ్డికి వినతి పత్రం అందజేశారు.. ఈసందర్భంగా నాయకులు మాట్లాడారు.. ఇంజనీరింగ్ ప్రవేశాలకు సంబంధించి రాష్ట్రంనుంచి ఏటా లక్షలాది మంది ఎంసెట్ రాస్తుంటారని గుర్తుచేశారు. ఇప్పటివరకు ఏటా3 విడతల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తుండగా, ఈ ఏడాది అర్థాంతరంగా రెండు కౌన్సెలింగ్‌లకే పరిమితం చేయటం బాధాకరమని అన్నారు. ఈ విషయం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌సిఎం జగన్‌కు లేఖ కూడ రాశారని గుర్తుచేశారు. పద ్ధతిగా జరగాల్సిన 3వ విడత కౌన్సెలింగ్‌ను రద్దుచేసి విద్యార్థులకు తీరని ద్రోహం చేశారని మండి పడ్డారు. మంత్రి బొత్స సత్యనారాయణ కౌన్సెలింగ్ డేట్ ఇస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చి మోసగించారన్నారు.. రాష్ట్రంలోఇప్పటి వరకు ప్రతి ఏటా మూడువిడతల కౌన్సెలింగ్ నిర్వహిస్తుండగా, ఈ ఏడాది రెండు విడతలకే పరిమితం చేయటం వెనుక ఆంతర్యం ఏంటో ప్రభుత్వం సమాధానం చెప్పాల్సి ఉంద న్నారు.. స్పాట్ అడ్మిషన్లు అయితే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించక్కర్లేదని, కౌన్సెలింగ్ సీట్లయితే చెల్లించాల్సి వస్తుందనే కుతంత్రంతోనే ఏకంగా 3వ విడత కౌన్సెలింగ్‌ను రద్దు చేయటం అన్యాయమని అన్నారు.. స్పాట్ అడ్మిషన్లు, కన్వీనర్ కోటాలో సిఎస్ఇ సీట్లన్నీ అమ్ముకునేందుకు సర్కారు విద్యార్థులజీవితాలతో ఆడుకుంటోందని ఎద్దేవా చేశారు.



దువ్వాడ సమీపంలో నరవ గ్రామంలో పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త డాక్టర్ వైవి సుబ్బారెడ్డితో కలిసి అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ జిల్లా వైస్ ప్రెసిడెంట్ దామా సుబ్బారావు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)

# ధైర్యలక్ష్మి అలంకరణలో కనక మహాలక్ష్మీ



విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవములు 2023 శ్రీ అమ్మవారి దేవస్థానం శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములలో భాగంగా 4వ రోజు బుధవారం శ్రీ దేవి నవరాత్రి మహోత్సవ సంకల్పం మండపారాధన, కలశస్థాపన, సప్తశతి, మహావిద్యా, శ్రీ చక్ర నవావరణార్చన పూజలు మహాలక్ష్మీ హోమం మిగతా 11లో

### రాష్ట్రంలో జగన్ స్కీములు వర్సెస్

# చంద్రబాబు స్కాములు

**ఏపీలో మంచికి చెడుకి మధ్య సమరం -21లక్షల మందికి ఒక్క రోజులోనే కుల ధృవీకరణ పత్రాలు -జాతీయ ఉత్తమ నటుడి అవార్డు గ్రహీత అల్లు అర్జున్‌కి అభినందనలు : ఎంపీ విజయసాయి రెడ్డి**



విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త ప్రతినిధి

సీఎం జగన్మోహన్ రెడ్డి పేరు చెబితే ఎవరికైనా టక్కున గుర్తుకు వచ్చేది పేద బడుగు, బలహీన వర్గాలకు అమలు చేసే సంక్షేమ పథకాలు, స్కీములు, అయితే ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు పేరు వినగానే ఆయన చేసిన స్కాంలు గుర్తుకు వస్తాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సోషల్ మీడియా వేదికగా పలు అంశాలు వెల్లడించారు. రాష్ట్రంలో మంచికి చెడుకు మధ్య సమరం జరుగుతోందని, మిగతా 11లో

# సంక్షేమం, అభివృద్ధి, ఆరోగ్యమే సీఎం జగన్ ధ్యేయం....

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు





విశాఖపట్నం అక్టోబర్ 18, ప్రభాతవార్త

పేదలకు మెరుగైన ఆరోగ్య సేవల అందించాలని అందుకే గ్రామ గ్రామాలోని ప్రజానికానికి అవసర మైన మందులు వైద్య పరీక్షలు ఉచితంగా అందిస్తూ సంక్షేమం అభివృద్ధి ఆరోగ్యమే ధ్యేయంగా ప్రభుత్వం కొనసాగుతుందని డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు తెలిపారు. మండలంలోని రైవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను మంత్రి పరిశీలించారు. ఈ మిగతా 11లో

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం కావాలి

**పెందుర్తి జగనన్నకు చెబుదాం.. కార్యక్రమంలో కలెక్టర్ డాఏ మల్లికార్జున -వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై 79 వినతులు సమర్పించిన అర్జీదారులు**



విశాఖపట్నం అక్టోబర్ 18, ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం వేదికగా ప్రజల నుంచి వస్తున్న వినతులపై సకాలంలో సరైన విధంగా స్పందించాలని సమస్యకు శాశ్వత పరిస్కారం చూపటమే అంతిమ లక్ష్యంగా అధికారులు చర్యలు తీసికోవాలని జిల్లా కలెక్టర డా.ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. జగనన్నకు చెబుదాం పెందుర్తి మండల స్థాయి కార్యక్రమం స్థానిక జిల్లా సమాఖ్య భవన్లో బుదవారం నిర్వహించారు జిల్లా కలెక్టర డాఎ మల్లిఖార్జున జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాధన్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు రెవెన్యూ విభాగానికి సంబంధించి రీసర్వే భూ సరిహద్దులు విస్తీర్ణం విభేధాలు అక్రమణలు జీవీఎంసీ పరిధిలోని మౌలిక వసతుల కల్పన మురుగు కాలువల తవ్వకం ఇంటింటికి కుళాయిల ఏర్పాటు వీధి లైట్ల ఏర్పాటు తదితర సమస్యలపై 79మంది అర్జీదారులు వినతులు సమర్పించారు విద్యుత్ బ్యాటరీ సహకారంతో నడిచే ట్రై సైకిల్ కావాలని కోరుతూ అర్జీలు తీసుకొచ్చిన వికలాంగుల వద్దకు కలెక్టరే స్వయంగా బయటకు వెళ్లి వినతులు స్వీకరించారు. వారి సమస్యపై సానుకూలంగా స్పందించి కలెక్టర విద్యుత్ వాహనం సమకూర్చేందుకు చర్యలు మిగతా 11లో

### చంద్రన్న హయాంలో వారం ముందే

# జీతాలందుకున్న రోజుల అవి

**దసరా దీపావళి, రంజన్ వంటి పండుగలకు : మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

చంద్రన్న హాయంలో దసరా దీపావళి, రంజాన్ వంటి ప్రముఖ పండుగలకు వారం ముందే జీతాలందుకున్న రోజుల నుంచి జగనన్న పండగోస్తుంది మా జీతాలన్న మమ్మల్ని కరుణించన్న అనే రోజులు వచ్చాయి. అమ్మో ఒకటో తేదీ ..ఇది పాత మాట ఇప్పుడు ఆ తేదీనే మర్చిపోయిన రోజులు ఇవి... రాష్ట్ర విద్యావంతుల్లారా ఆలోచించండి విజన్‌కు ఉన్న విలువ...విధ్వంసం తెచ్చే వినాశనం ఏంటో మీకు అర్ధమైవుంటుంది. 2024లో మన రాష్ట్ర భవిష్యత్‌కు మీరు దిక్సూచిలా ముందుండి రాష్ట్రాన్ని రక్షించ డండి...ఎక్స్ ట్విట్టర్ వేదికగా శ్రీనివాసరావు వైసీపీ ప్రభుత్వ అధికారంలోకి మిగతా 11లో

# విపత్తుల నివారణపై ప్రత్యేక దృష్టి

**నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి**



విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

వాతావరణం మార్పు విపత్తుల నివారణపై జీవీఎంసీ ప్రత్యేక దృష్టి సాధించిందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె వాతావరణ మార్పు విపత్తుల నివారనపై ఫోర్ పాయింట్ హోటల్లో జీవీఎంసీ ఎస్ ఆర్ యు సంయుక్తంగా నిర్వహించిన టీ క్యాస్ సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా నగర మేయర్ గొలగాని మాట్లాడుతూ సువిశాలమైన విశాఖ నగరానికి సముద్ర తీర ప్రాంతం ఎన్నో ఫ్యాక్టరీలు ఉన్నాయని తెలిపారు. వాతావరణ సమతుల్యత కోసం విశ్వ ప్రయత్నాలు చేయడం జరుగుతుందని ఒకప్పుడు విశాఖపట్నం చిన్న గ్రామంలో ఉండేదని నేడు 100స్మార్ట్ సిటీ నగరాలలో విశాక ఒకటిని తెలిపారు. విశాఖలో 35శాతం మిగతా 11లో

# రైవాడ జలాశయంలో 8.30లక్షల చేప పిల్లలు విడుదల చేసిన డిప్యూటీ సీఎం





విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

రైవాడా రిజర్వాయర్ లో ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం ద్వారా 8.30లక్షల చేప పిల్లలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు విడుదల చేశారు. 8.30లక్షల చేప పిల్లలలో 3 అంగుళాల సైజ గల 6.8లక్షల రాగండి 80 వేల బొచ్చె 80వేల మోసు చేప పిల్లలు వదలడం జరుగుతుంది ఈకార్యక్రమంలో మండల ఎంపీపీ రాజేశ్వరి భాస్కర్ రావు, జెడ్పీటీసీ కర్రీ సత్యం, మత్స్యశాఖ అధికారులు వైసీపీ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

### జగనన్నకు చెబుదాం ..

# అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి**


12లో



అదేమి రాజ్యం ఇదేమీ రాజ్యం దొంగల రాజ్యం అంటూ విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆధ్వర్యంలో ఇసుకతోట సిగ్నల్ జంక్షన్ వద్ద కాగడాలతో నిరసన కార్యక్రమం చేపట్టిన దృశ్యం. (విశాఖపట్నం - ప్రభాతవార్త)

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

**పోలీసు కుటుంబాల సమస్యల పరిష్కారం కొరకు సమావేశం : అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్**



11లో

# విశాఖలో మరో హత్య

**కత్తితో మహిళ గొంతులో పొడిచిన వ్యక్తి -ఆపై తనకు తాను గొంతుకోసుకున్న వైనం -అక్కడికక్కడే మహిళ మృతి - వివాహేతర సంబంధమా....? ఆర్ధిక వ్యవహారమా...? -ద్వారకానగర్, సత్య శ్రీదేవి కాంప్లెక్స్‌లో ఘటన**


10లో



# రాజకీయ వ్యభిచారి...కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు

**లేళ్ళ ఏపార్టీకి చెందిన వాడు.....? -వైకాపా ముసుగు తొడుక్కున్న గుంటనక్క..లేళ్ళ -లేళ్ళది... రాజకీయ లబ్దికోసం దేనికైన బరితెగించే వ్యక్తిత్వం -విశాఖ జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు సూటి ప్రశ్నలు**


11లో

## ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలంకరణ

నక్కపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గరుడాద్రి పర్వతంపై వేంచేసి ఉన్న శ్రీకల్కి వేంకటేశ్వర స్వామివారి ఆలయంలోని శ్రీగోదాదేవి అమ్మవారి మూలవిరాట్, ఉత్సవమూర్తులకు బుధవారం నూతన వస్త్ర అలంకరణలు చేశారు.కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నార

## చంద్రబాబును అక్రమ అరెస్టు చేశారంటూ కరపత్రాల పంపిణీ



పాయకరావుపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అక్రమ అరెస్టు చేసారంటూ టిడిపి మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా పట్టణ 73వ బూత్ కన్వీనర్ పెన్నింటిసూరిబాబు నివాస ప్రాంతం బృందావనంలో ఇంటింటా కరపత్రాలు అందచేసారు. కార్యక్రమంలో పల్లావిలియంకేరి, లెక్కలగోవిందు, బొందు కాశీవిశ్వనాథ్, జూరెడ్డిప్రసాద్, మలిపెద్ది వెంకటరమణ, బత్తిన అచ్చిరాజు, గుల్లానాగరాజు, వేములపూడి అప్పారావు, పెదిరెడ్డిపండు, సిహెచ్ పేర్రాజు,రాజానఆది, ఏడిద సురేష్, వులబల సతీష్, డినాగేశ్వరరావు, శ్రీను, పల్లాశ్రీను, రత్నాకర్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

పాయకరావుపేటరూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:



సీబీఎస్ఈ క్లస్టర్-7 కబడ్డీపోటీలు ఈనెల 14నుండి 16వరకూ హైదరాబాద్ గండిపేటలో పల్లవి ఇంటర్నేషనల్ స్కూలులో నిర్వహించారు. ఈపోటీలలో ఆంధ్రా, తెలంగాణ నుంచి బాలుర విభాగంలో 54జట్లు, బాలికలవిభాగంలో 24జట్లు పాల్గొన్నాయి. హోరాహోరీగా సాగిన ఈ పోటీల నందు శ్రీప్రకాష్‌విద్యానికేతన్ బాలురజట్టు ప్రధమస్థానం సాధించింది. బాలుర విభాగంలో ఫైనల్‌లో హీల్‌స్కూల్ విజయవాడ జట్టుపై శ్రీప్రకాష్‌విద్యా నికేతన్‌జట్టు 28-47పాయింట్లతో విజయం సాధించి ప్రధమస్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు నవంబర్ 24నుండి 27వరకూ హర్యానారాష్ట్రం,కర్నాల్‌లో ఎస్ఎస్ ఇంటర్నేషనల్ స్కూలు నందు జరిగే సీబీఎస్ఈ జాతీయస్థాయి కబడ్డీపోటీల నందు పాల్గొననున్నారు. జాతీయస్థాయి కబడ్డీపోటీలకు ఎంపికైన విద్యార్థులను సంస్థ యాజమాన్యం సిహెచ్‌వికె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయప్రకాష్, ప్రిన్సిపాల్ మూర్తి, అపర్ణ, నీలాదేవి, కోచ్ లక్ష్మణ్ అభినందించారు.

## 60 రోజుల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం

### కన్స్యూమర్ గ్రీవెన్స్ ఫోరం చైర్మన్ సత్యనారాయణ



పాయకరావుపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

విద్యుత్ విషయంలో ఎలాంటి సమస్య తలెత్తినా 60 రోజుల్లోగా పరిష్కరిస్తామని కన్స్యూమర్ గ్రీవెన్స్ ఫోరం చైర్మన్ బి. సత్యనారాయణ అన్నారు. బుధవారం స్థానిక సబ్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన గ్రీవెన్స్‌ఫోరం కార్యక్రమానికివిచ్చేసారు. ఈసందర్భంగా పాయకరావుపేటనుంచి సుమారు 8కుపైగా విద్యుత్ సమస్యలను వినియోగదారులు ఫోరం దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా ఫోరం చైర్మన్‌సత్యనారాయణ మాట్లాడుతూ మొత్తం ఇప్పటివరకూ తన పరిధిలో 7వేల529 విద్యుత్‌సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. ఈఏడాది జనవరి నుండి అక్టోబర్ నెల ఇప్పటివరకూ 359 విద్యుత్‌సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వినియోగదారుడు ఇచ్చిన సమస్యలను పూర్తిగా పరిశీలించి అనంతరం సమస్యకు కారణమైన వ్యక్తులతోనూ సమస్య ఎదుర్కొంటున్న వ్యక్తులతోనూ ఫోన్‌ద్వారా మాట్లాడి అనంతరం వివరాలు క్షుణ్ణంగా తెలుసుకుని సమస్య పరిష్కరిస్తామన్నారు. ఒకవేళ సమస్యలు కఠినం అనిపిస్తే విశాఖలో ఉన్న తమ ఆఫీసుకు రప్పించివివరాలు తెలుసుకుని సమస్యకు ముగింపు తీసుకువస్థామన్నారు. విద్యుత్ వినియోగదారుల కంప్లైంట్‌లో విద్యుత్‌శాఖ సిబ్బంది తప్పని తేలితే వారిపై కూడా చర్యలు తీసుకునే విధంగా ఫోరం పనిచేస్తుందన్నారు. విద్యుత్‌సప్లై విషయంలో విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం చేస్తే వినియోగదారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యుత్‌సప్లై ఆగిపోయిన 6 గంటలలోపు తిరిగి విద్యుత్‌సప్లై ఇవ్వక పోతే విద్యుత్‌శాఖనుంచి వినియోగదారునికి రోజుకు రూ. 100 చొప్పున నష్టపరిహారం చెల్లిం చాల్సి ఉంటుందన్నారు. విద్యుత్‌సప్లై విషయంలో విద్యుత్‌శాఖ తప్పిదం ఉన్నప్పుడు మాత్రమే ఈనిభందన వర్తిస్తుందన్నారు. ఈవిధంగా నూట ఒక్క మంది విద్యుత్‌శాఖకు రూ5. 49,550ఫైన్ విధించడం జరిగిందన్నారు. అదేవిధంగా కొత్తమీటర్‌కోసం దరఖాస్తు చేసుకునేవారికి సకాలంలో మీటర్ ఇవ్వకపోతే దానికి సరైన కారణం డిఫార్టుమెంటు చూపని పక్షంలో డిఫార్ట్మెంట్‌పై ఫోరం చర్య తీసుకోవాలని సూచి స్తున్నట్లు అన్నారు. ఫైనాన్సు, టెక్నాలజీ మెంబర్సు ఎస్‌హరిబాబు, విజనార్ధన్‌రావు, ఇం డిపెండెంట్ మెంబర్ ఆర్‌సురేంద్రకుమార్, సబ్‌డివిజన్ ఏడిఈ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బాబు అరెస్టుపై సైకిళ్లతో నిరసన ర్యాలీ

పాయకరావుపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త:



టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మండలప్రజాపరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెల రాజబాబు, పాయకరావుపేట, తుని భవన నిర్మాణ కార్మికసంఘం అధ్య క్షులు మజ్జూరినారాయణరావు ఆధ్వర్యంలో సైకిళ్ళపై నిరసన చేపట్టారు. స్థానిక శ్రీపాండు రంగదేవస్థానంలో పూజలు ఆచరించి దేవస్థానం వద్ద నుంచి జాతీయ రహదారి వైజంక్షన్ వరకూ ప్రధాన రహదారిపై 81సైకిళ్ళతో నిరసన ర్యాలీ చేసారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. చంద్రబాబును తక్షణమే విడుదలచేయాలని లేకపోతే అతి తొందరలోనే మీరు తగుమూల్యం చెల్లించుకుంటారని తెలియచేసారు. మండల మాజీసర్పంచ్ ఫోరం అధ్యక్షులు దేవవరపు ఆనంద్, పెదరామభద్రపురం మాజీసర్పంచ్ కలిగట్లశ్రీను, గొల్లపల్లినాగు, సుంకర సూరిబాబు, తలారిరాజా, భజంత్రీశివ, గంపలసుబ్బారావు, కోడూరునూకరాజు, గంటాథామస్, నారపురెడ్డి నానాజీ, సఖిలేటినాగేశ్వరరావు, ముత్తిజగదీష్, రామకృష్ణ, గోవింద్, శివాజీ, భద్రం తదితరులు ఉన్నారు.

## పేదలపాలిట వరం ..జగనన్న' ఆరోగ్య సురక్ష

### రేవళ్లలో ఎంపిపి బడుగు రమేష్




కొయ్యూరు, అక్టోబర్18, ప్రభాతవార్త

సిఎం జగన్ ప్రతిష్టాత్మకంగా అమల్లోనికి తెచ్చిన జగనన్న ఆరోగ్యసురక్ష పథకం రాష్ట్రంలోని ప్రజలందరి ఆరోగ్యం పాలిట వరంగా మారిందని ఎంపిపి బడుగురమేష్ అభివర్ణించారు. బుధవారం మండలంలోని రేవళ్లగ్రామసచివాలయంలో అధికారులు,వైద్యసిబ్బంది,అంగనవాడికార్యకర్తలు స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎంపిపిరమేష్ మాట్లాడుతూ-మారుమూల గ్రాయాల్లో సైతం ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి ప్రజలకు 18 రకాల వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేస్తున్నట్టు వివరించారు. మహత్తరమైన ఇటువంటి కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగపర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో 327 మంది వైద్యపరీక్షలు చేయించుకుకోగా వారికి మందులు పంపిణీచేసారు. స్థానిక సర్పంచ్ జనుమూరి వెంకటలక్ష్మి, వైఎస్‌సర్పంచ్ జన్నినాగేంద్ర, ఎంపిడిఒ లాలంసీతయ్య, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకట రమణ, అంబటి నూకాలమ్మ, సచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, బిసిడైరెక్టర్ గాడినాగమణి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటిముసిలినాయుడు, పిఎసిఎస్ అధ్యక్షుడు సుమర్లసూరిబాబు, డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,అంగనవాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### 28న మర్రివాడలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

మండలంలోని మర్రివాడ గ్రామసచివాలయంలో ఈనెల 24న జరగాల్సిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని దసరా పండగ దృష్ట్యా ఈనెల 28కి వాయిదా వేసినట్టు ఎంపిడిఒ లాలంసీతయ్య బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ మార్పును స్థానిక సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, పంచాయితీప్రజలు గమనించాలని ఎంపిడిఒ లాలంసీతయ్య కోరారు.

## ప్రభుత్వ అధికారులపై దాడులు చేస్తే ఊరుకోం

### ఆదివాసీ వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు అప్పారావు

రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ ఐటిడిఏ అధికారులు మొదలు కొని మండల రెవిన్యూ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారుల వరకూ కొంత మంది వారిస్వార్ధ, రాజకీయ ప్రయోజనాల కోసం దాడులు చేయడం మంచి పద్ధతి కాదని, అలా చేస్తే ఆదివాసీ వాల్మీకి సంఘం తరుపున చూస్తూ ఊరుకోమని రాజవొమ్మంగి మండల ఆదివాసీ వాల్మీకి సంక్షేమ సంఘ అధ్యక్షులు వజ్రపు అప్పారావు, జిల్లా సహాయ కార్యదర్శి రాళ్ళగడ్డ అర్జున్‌లు బుధవారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. మన ప్రాంతంలో పనిచేస్తున్న అధికారులపై దాడులు చేయడం, దుర్భాషలాడటం ఆదివాసీ సంస్కృతి కాదన్నారు. ప్రశాంతంగా రంపచోడవరం నియోజకవర్గంలో తెగలు, కులాలు, వ్యక్తులు మధ్య గొడవలు రేపి అల్లర్లు సృష్టిస్తే ఊరుకోమని హెచ్చరించారు.అధికారులపై పదేపదే దాడులు చేసే వ్యక్తులు, సంఘాలపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు, పోలీస్‌శాఖ వారిని ఆదివాసీ వాల్మీకి సంక్షేమ సంఘం తరుపున విజ్ఞప్తి చేస్తున్నారు. అన్ని తెగలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయాలని చూస్తే ఊరుకోమన్నారు. ప్రభుత్వ అధికారులకు ఆదివాసీ వాల్మీకి సంఘం అండగా ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థికి రూ.40 వేలు యుటిఎఫ్ సహాయం అందజేత

రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త:




అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చికిలింత గ్రామానికి చెంది అదే గ్రామ మండల ప్రజాపరిషత్ ప్రాధమిక పాఠశాలలో చదువుతున్న జుర్రా రిషవర్ధన్ ప్రమాదవశాత్తూ గాయపడి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొంది ఇంటికి వచ్చిన విషయం తెలిసిందే. బుధవారం చికిలింత గ్రామంలో రిషవర్ధన్ ఇంటికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని యుటిఎఫ్ నేతలు అడిగి తెలుసుకున్నారు.ఆంధ్రప్రదేశ్ ఐక్యఫేడరేషన్ ఉపాధ్యాయ మిత్రులు, కొన్ని పాఠశాలల విద్యార్థులు నుండి విద్యార్థి వైద్యసహాయం కోసం సేకరించిన రూ.40,650లను యుటిఎఫ్ మండల కమిటీ, స్థానిక సర్పంచ్ కోండ్ల సూరిబాబు వారి ఆద్వర్యంలో కొంత నగదు ఫిక్స్‌డ్ డిపాజిట్, కొంత నగదుని అందజేసారు. కార్యక్రమంలో సర్పంచ్ కోండ్ల సూరిబాబు, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మఠం ఉదయ్, జిల్లా కార్యదర్శి సొర్లం రాజబాబు, గౌరవ అధ్యక్షులు సత్యవతి, యుటిఎఫ్ మండల అధ్యక్షులు దాసరి పైడిమల్లి, ప్రధాన కార్యదర్శి పొట్టబోయిన రమణ, అసోసియేట్ అధ్యక్షులు పరిశిక సుబ్బారావు, అసోసియేట్ మహిళా అధ్యక్షులు తాడే లక్ష్మీప్రసన్న, కోశాధికారి శ్రీను, జిల్లా కౌన్సిలర్ మిరియాల రమేష్‌బాబు, చికిలింత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్సు బాధ్యులు మఠం శేఖర్‌బాబు, ఉపాధ్యాయులు రామకృష్ణ,చిట్టిబాబు, బుజ్జిబాబు, రాజ్‌కుమార్, ఆవూరి సతీష్ పాల్గొన్నారు.

## దసరా సామూహిక కుంకుమ పూజలు



రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త:

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గల చికిలింత, కొమరాపురం గ్రామాల్లో బుధవారం దేవీశరన్నవరాత్రులు సందర్భంగా ఆంధ్ర వనవాసీ కళ్యాణ ఆశ్రమం రాజమహేంద్రవరం వారి ఆద్వర్యంలో సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. చికిలింత గ్రామ ప్రారంబంలో పూజలు చేయించటానికి వచ్చిన ఆంధ్రవన వాసీ నగరీయ కార్యకర్త చిలుకూరి రాధాకృష్ణ, ఇరగవరపు పద్మావతి, ఆచంట సీతారాం, వల్లీదేవి దంపతులు, శ్రీనివాసరాజులను గిరిజన మహిళలు కాళ్ళు కడిగి హారతులను ఇచ్చి పూలమా లలను వేసి కోలాట నృత్యాలతో దుర్గాదేవి ఆలయం వరకూ తీసుకుని వచ్చారు.అనంతరం వనవాసీ ఆశ్రమ్ ద్వారా దుర్గాదేవి ఫోటో, కుంకుమ, పసుపు వస్త్రం, గాజులను భక్తులకు అందించారు. భక్తులతో రాధాకృష్ణ విఘ్నేశ్వరుని పూజ, అమ్మవారికి కుంకుమ పూజలను చేయించారు. చికిలింత, కరుదేవపాలెం, మద్దిబందల, పెదగర్రంగి, మారేడుబాక పంచాయతీ కోసూరివారివీధి పలు గ్రామాల నుంచి మహిళలు పూజల్లో పాల్గొన్నారు. కొమరాపురంలో కూడా సామూహిక కుంకుమ పూజలను చేసారు.చికిలింత సర్పంచ్ కోండ్ల సూరిబాబు, మాజీ సర్పంచ్ ఆగూరి సింహాచలం, మాజీ యంపిటిసి కాకర చంటమ్మ, చిలుకూరి రాధాకృష్ణ, ఇరగవరపు పద్మావతి, ఆచంట సీతారాం, వల్లీదేవి, బండి శ్రీనివాస రాజు, సమరసత సేవాపౌండేషన్ సబ్‌డివిజన్ ధర్మప్రచారక్ చలుమర్తి విశ్వనాధ్‌రెడ్డి, రాజవొమ్మంగి మండల సమరసత కన్వీనర్ చోడి శివకృష్ణ, వనవాసీ జిల్లా కార్యదర్శి మడకం శ్రీనివాస్, జిల్లా సంఘటన మంత్రి బాలకృష్ణ, గిరిజన అర్చకులు పల్లాల ఈశ్వర్‌రెడ్డి, కోసూరి సుబ్రమణ్యం, కాకర శంకురమయ్య, జర్తా బాబూరావు, జనుమూరి చిన్నబ్బాయి మాష్టారు, జనుమూరి రాజబాబు, కాకర రాజబాబు, కాకర చిన్నబ్బాయి, కోసూరి పండబ్బాయి, చింతల తాతారావు, భక్తులు పాల్గొన్నారు.

## గిరిజన సంస్రృతి సాంప్రదాయం, వైద్యం పరిరక్షణే ఆంధ్ర వనవాసీ లక్ష్యం

రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త:



గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, గిరిజన వైద్యం పరిరక్షణే ఆంధ్రవనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్ లక్ష్యమని రాజమహేంద్రవరం జిల్లా ప్రముఖ్ చెరుకూరి రాధాకృష్ణ అన్నారు. బుధవారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చికిలింత, కొమరాపురంలో వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్ ఆద్వర్యంలో దసరా సందర్భంగా సామూహిక కుంకుమ పూజలను చేయించే కార్యక్రమానికి వచ్చారు. ఈసందర్భంగా చికిలింతలో రాధాకృష్ణ ప్రభాతవార్త మాట్లాడుతూ ఆంధ్రవనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్ ఆద్వర్యంలో దార్మిక కార్యక్రమాలు, శ్రద్ధాజాగరణ, పూజలు, భజనలు, విద్యావిహార్ హాస్టల్స్, క్రీడా ప్రగల్బం, ఆటలు, విలువిద్య, ప్రతీ పండుగ రోజున సామూహిక పూజలను చేయిస్తున్నట్లు వివరించారు. అల్లూరి జిల్లా అడ్డతీగల, వైజాగ్‌లో ఆంధ్రవనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్ విద్యార్థులకు హాస్టల్స్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఆంధ్ర వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్ జిల్లా సంఘటన్ మంత్రి బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి మడకం శ్రీనివాస్, సమరసత సేవా పౌండేషన్ సబ్ డివిజన్ ధర్మప్రచారక్ చలుమర్తి విశ్వనాద్‌రెడ్డి, మండల కన్వీనర్ చోడి శివకృష్ణ, గిరిజన అర్చకులు కోసూరి సుబ్రమణ్యం, పల్లాల ఈశ్వర్‌రెడ్డి, సర్పంచ్ కోండ్ల సూరిబాబు, కాకర శంకురమయ్య, మాజీ సర్పంచ్ ఆగూరి సింహాచలం, మాజీ యంపిటిసి కాకర చంటమ్మ, జనుమూరి చిన్నబ్బాయి మాష్టారు, జర్తా బాబూరావు, జనుమూరి రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

## నరసింగపల్లిలో పేదలకు బట్టలు పంపిణీ

### తండ్రి ఆశయాలను నెరవేరుస్తున్న గంధం సునీత

కశింకోట,అక్టోబర్ 18 ప్రభాతవార్త

బతికుండాగానే తల్లిదండ్రులను కొడుకులు కుమార్తెలు పట్టించుకోని ఈ రోజుల్లో తండ్రి ఆశయాలను నెరవేరుస్తున్నా వారు చాలా అరుదుగా కనిపిస్తారు.అలాంటి వారిలో మండలంలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన దివాంగత పారిశ్రామికమేత్త గంధం నందగోపాల్ కుమార్తె గంధం సునిత ఒకరిని చెప్పవచ్చు మండలంలోని సర్సింగపల్లి గ్రామానికి చెందిన దివంగత ప్రముఖ పారిశ్రామికవేత్త గంధం నందగోపాల్ ఆశయాలను నెరవేరుస్తూ ఆవర వర్ధంతి సందర్భంగా ఆయన కుమార్తె గంధం సునీత గిరిధర్ బుధవారం పేదలకు బట్టలు పంపిణీ చేశారు.అలాగే తన తండ్రి నందికోపులు ఉన్నప్పుడు మూడు పేద కుటుంబాలను దత్తత తీసుకొని వారికి బీమా సదుపాయం కల్పించారు కానీ సునితకు తెలియని విషయం ఈ పేద కుటుంబాల బీమా సదుపాయం తెలుసుకొని బ్యాంకు వార్లతో మాట్లాడి ఒక్కొక్క కుటుంబానికి రెండేసి లక్షల రూపాయలు చోప్పన చెక్కులు అందచేశారు. కార్యక్రమంలో చుట్టుపక్కల పేదవారికి అన్నదాన కార క్రమం కూడా నిర్వహించారు. వైసిపి అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు పార్గమెంట్ నియోజకవర్గం పరిశీలకులు దాడి రత్నాకర్ వ్యాపారవేత్తలు ముక్క శ్రీనివాసరావు ఆల్ఫా కృష్ణ ఆ పార్టీ నాయకులు కోనటాల హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.




## ఎంపి మాధవి దంపతుల ఔదార్యం

### అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి ఆర్థిక సాయమందించిన శివప్రసాద్

కొయ్యూరు, అక్టోబర్18, ప్రభాతవార్త



అనారోగ్యంతో బాధపడుతూ ప్రాణాపాయంతో కొట్టుమిట్టాడుతున్న ఓ చిన్నారికి అరకు ఎంపి గొడ్డేటిమాధవి, శివప్రసాద్ దంపతులు వైద్యం నిమిత్తం ఆర్థికసాయమందించి తమ ఔదార్యాన్ని మరోసారి చాటుకుని తద్వారా మానవత్వాన్ని నిలబెట్టారు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని బాలారం పంచాయితీలోని నిరుపేదకుటుంబానికి చెందిన నాగులాపల్లి కొండబాబు యొక్క ఆరునెలల వయసుగల కుమార్తె స్వీటీ అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నం కెజిహెచ్‌లో చికిత్సపొందుతుందని, అయితే ఆ చిన్నారి తల్లిదండ్రులు అతినిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో ఖర్చులకుసైతం డబ్బులులేక ఇబ్బందిపడుతున్నారని తెలుసుకున్న అరకుఎంపి గొడ్డేటిమాధవి స్పందించి వెంటనే సాయమందించాలని ఆమె భర్త నేనుసైతంఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్‌కు సూచించగా ఆయన ఆ చిన్నారి తండ్రికి ఎంపికార్యాలయంలో రూ.5వేలు బుధవారం ఖర్చులనిమిత్తం అందించడం జరిగింది. అంతేగాక ఎటువంటి ఆపదవచ్చినా తమవంతు సహకారం అందిస్తామని భరోసానిస్తూ, చిన్నారి త్వరగా కోలుకోవాలని శివప్రసాద్ ఆకాంక్షించారు.

## వైవి సుబ్బారెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### వైసిపి మండల అధ్యక్షుడు జల్లిబాబులు,ఎంపిపి బడుగు రమేష్

కొయ్యూరు, అక్టోబర్18, ప్రభాతవార్త



ఈనెల 20న శుక్రవారం చింతపల్లిలో జిల్లావైసిపిపరిశీలకులు వైవిసుబ్బారెడ్డి సమావేశకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండలవైసిపి అధ్యక్షుడు జల్లిబాబులు, ఎంపిపి బడుగురమేష్ బుధవారం ఒకప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటిసి,వైస్‌ఎంపిపిలు, వివిధ కార్పోరేషన్ డైరెక్టర్లు,చైర్మన్లు, సచివాలయకన్వీనర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, గృహసారధులు, మండలనాయకులు, కార్యకర్తలు విధిగా హాజరై విజయవంతం చేయాలని వారుకోరారు.

## పథకాల పేర్లు అమోఘం..ప్రజలకు 'మేలు'శూన్యం..!

### వైసిపి ఒరగబెట్టిందేమీలేదు,కక్షతోనే 'బాబు'అరెస్టు-మాజీఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



కొయ్యూరు, అక్టోబర్18, ప్రభాతవార్త

ప్రస్తుతం వైసిప ి ప్రభుత్వం అమలు చేస్తున్నామని చెబుతున్న సంక్షేమ పథకాల పేర్లు మాత్రమే అమోఘమని, వాటివల్ల ప్రజలకు కలిగేమేలు శూన్యమని టిడిపి పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి ధ్వజమెత్తారు. బుధవారం మండలంలోని కొండగోకిరి,రత్నం పేటపం చాయితీల్లో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోటదొరబాబు ఆధ్వర్యంలో 'బాబుతోనేను' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న గిడ్డిఈశ్వరి మాట్లాడుతూ-గత టిడిపిప్రభుత్వం అమలుచేసిన కొన్నిసంక్షేమపథకాలకు పేర్లుమార్చి వైసిపిప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందన్నారు. బెస్ట్‌అవాలబుల్ పాఠశాలలకు టిడిపిప్రభుత్వం రూ.30వేలచొప్పున ఇచ్చేదని, వాటిని ఇప్పుడు వైసిపిప్రభుత్వం రద్దుచేసి అమ్మఒడిపేరుతో తల్లిదండ్రులను మోసంచేస్తోందన్నారు. ఒకచేత్తో ఇచ్చి, మరోచేత్తో రెట్టింపు లాక్కోవడమే వైసిపిప్రభుత్వపాలన తీరన్నారు. వైసిపిప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని తెలుసుకున్న వైసిపిప్రభుత్వం టిడిపి అధినేత చంద్రబాబుపై అక్రమకేసులు బనాయించి జైలులో పెట్టారన్నారు. చంద్రబాబు బయటుంటే గులవలేమని వైసిపినేతలకు తెలిసిపోయిందన్నారు. చంద్రబాబుపై మోపిన ఒక్క అభియోగాన్ని కూడా వైసిపిప్రభుత్వం నిరూపించలేకపోయిందన్నారు. టిడిపి పార్టీఫండ్‌ను అవినీతిగా చూపించాలని వైసిపిసర్కారు విఫలయత్నం చేసిందన్నారు. ప్రతీరాజకీయపార్టీకి పార్టీఫండ్ ఉంటుందని గిడ్డిఈశ్వరి గుర్తుచేసారు. అటుపై రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంభంధించి పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. 'బాబు షూరిటీ,భవిష్యత్ గ్యారంటీ'లోని సంక్షేమపథకాలను ప్రజలకు వివరించారు.

### టిడిపిలో భారీ చేరిక

కాగా మాజీఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిడ్డి ఈశ్వరి సమక్షంలో మండలంలోని కొమ్మిక పంచాయితీకి చెందిన పలువురు వైసిపి కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కార్యకర్తలు చెక్కా చంటిబాబు, చెక్కా అప్పారావు, కుందులరమేష్, చేరరోషిణి,రమణమ్మ, బొందులశిరీష, రమేష్, అనూష, విరీష, అమరవల్లిలక్ష్మమ్మ, పైడమ్మ, శ్యాంబాబు, తదితరులను పార్టీ కండువాలు కప్పి గిడ్డిఈశ్వరి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గిడ్డిఈశ్వరి మాట్లాడుతూ-గ్రామాల్లోని ప్రజలు, ఇతర పార్టీకార్యకర్తలు వైసిపి పాలన పట్ల విసుగుచెంది ఉన్నారని, వారంతా టిడిపిలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. టిడిపి నేతలు కొర్రు రామూర్తి, ఉల్లివెంకటేశ్వర్లు, వై.వరహాలబాబు, కసవరాజు అచ్చయ్యనాయుడు, లింగేటి శంకరరావు, ఏలూరురత్నం, వనగలస్వామినాయుడు, సుమర్ల సాంబశివరావు, దారకొండ నారాయణమూర్తి, పనసలరాము, జంపా వెంకటరమణ, వజ్రపురమణ, పుషకపలత, పక్కుర్తికృష్ణ, మాతెగణేష్, కొర్రు పుల్లయ్య, లోతాసింహాచలం, గాలి చిన్నారావు పాల్గొన్నారు.

## వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

### -రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన విశాఖ జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు



గాజువాక,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త:

అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని విశాఖ జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు, 86వ వార్డు వైకాపా ఇంచార్జ్ దామా సుబ్బారావు స్పష్టం చేసారు. బుధవారం జీవీయంసీ 86వ వార్డు పరిధి పాదాలమ్మ గుడికి వెళ్లే రోడ్డు నూతనంగా వేయనున్న నిర్మాణం పనులకు విశాఖ జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు చేతుల మీదుగా శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ వార్డులోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పర్చి మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతామన్నారు. మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత నిస్తున్నామని, అలాగే ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందేవిధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. వైకాపా పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికలలో మళ్ళీ జగన్మోన్‌రెడ్డే ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. కార్యక్రమంలో వార్డు వైకాపా అధ్యక్షుడు వెలుగుల పరశురాముడు, నాయకులు చేగొండి శ్రీను, బాల, రాజు, నిర్మలమ్మ, పట్నాయక్, మేస్త్రీ శ్రీను, యోహన్, సుబ్బయ్య, రామునాయుడు, ఆర్మిరాజు, రెడ్డి, వర్మ, ప్రసాదు, మూర్తి, సునీల్ కాసీం, తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత వార్త

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

విశాఖపట్నం జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి,ముంచంగిపుట్టు, అనంతగిరి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 25-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

## తామర వ్యాధి ముప్పుపై అవగాహన

**-ప్రముఖ చర్మవ్యాధి వైద్యులు డా. వెంకటాచలం**

విశాఖపట్నం అక్టోబర్ 18, ప్రభాతవార్త

తామర వ్యాధి పలు సందర్భాల్లో ముప్పుగా ఎందుకు మారుతుందని యాంటీ ఫంగల్ స్టెరాయిడ్ కలిపి తయారుచేసిన మందులను ఎందుకు నిషేధించాలని తదితర అంశాలపై చర్మవ్యాధి నిపుణులు జి హెచ్ టి స్కిన్ హెయిర్ క్లినిక్ డెర్మటాలజిస్ట్ హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ డాక్టర్ కె వెంకటాచలం వివరించారు. ఈ మేరకు జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ తామరను చర్మవ్యాధి నిపుణులు రింగ్ వార్మ్ అని పిలుస్తారన్నారు. ఇది చర్మ ఉపరితలానికి సోకిన ఇన్ఫెక్షన్ .ఇది రోగి జుట్టు , గోళ్ళపై కూడా ప్రభావం చూపుతుంది రోగి చర్మంపై పొలుసులతో కూడిన ఒక రింగ్ ఆకారంలో వ్యాధి పెరుగుతుందన్నారు. ఇది తీవ్రమైన దురదతో కూడి ఉంటుందని ఇది పిల్లలకు కూడా సంక్రమించే ప్రమాదం ఉందన్నారు. కొన్ని సార్లు కుక్క పిల్లినుంచి కూడా ఇలా మనుషులకు వ్యాప్తి చెందవచ్చునని అయితే రోజురోజుకి దీనికి చికిత్స కష్టమవుతోందని ఎందుకంటే చాలా మంది రోగులు యాంటీఫంగల్, శక్తివంతమైన స్టెరాయిడ్ కలిపియున్న మందులు ఓవర్ ది కౌంటర్ అంటే షాపులలో కొనుక్కుని వాడేస్తున్నారని దీనివలన వెంటనే పైపైన ఉన్న వ్యాధి తగ్గినట్లు కనిపించినా తరువాత రింగ్ వార్మ్ రెండవసారి మరింత తీవ్రమవుతుందన్నారు. స్టెరాయిడ్ రోగనిరోధకశక్తిని తగ్గిస్తాయి అందుకే చర్మవ్యాధి నిపుణుల పర్యవేక్షణలోనే దీనికి చికిత్స చేయాలని ఇప్పటికే చాలా రింగ్ వార్మ్ చికిత్సలు దీనిపై వాటి ప్రభావాన్ని కోల్పోతున్నాయన్నారు. అందుకే మందుల షాపులలో చర్మవ్యాధి నిపుణుల సిఫార్సు తోనే మందులను విక్రయించాల్సిన అవసరం ఉందని స్టెరాయిడ్స్ యాంటీ ఫంగల్ కలిసి ఉన్న మందులను నిషేధించవలసిన అవసరం ఉంది ఇలా రోగికి కూడా ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. దీనితోపాటు పరిశుభ్రత తడి చర్మంపై బట్టలు ధరించకపోవడం బిగుతైన లోదుస్తులు ధరించడం వ్యాధి సోకిన వ్యక్తికి సంబంధించిన సబ్బు టవల్స్ విడిగా ఉంచడం, వారి బట్టలు విడిగా ఉతకడం చేయాలి. ఈ విషయాలలో అవగాహన పెంచడానికి ప్రభుత్వ సమాజం కూడా బాధ్యత తీసుకోవాలని లేకపోతే ఈ వ్యాధి పెరుగుతూ పోయి కొన్నాళ్లకి ఏ మందులకు లొంగని మహమ్మారిగా మారే ప్రమాదం ఉందని డాక్టర్ వెంకటాచలం హెచ్చరించారు.



## శ్రీ మహాలక్ష్మీదేవిగా దుర్గమ్మవారు

అగనంపూడి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:

శ్రీ బొర్రమాంబ ఆలయ కమిటి ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ దుర్గాదేవి నవరాత్రుల్లో భాగంగా బుధవారం అగనంపూడి దుర్గాలమ్మ ఆలయంలో మహాలక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిస్తున్న దుర్గాలమ్మ.

## 13వ వార్డులో సామాజిక భవన నిర్మాణానికి శంకుస్థాపన

ఆరిలోవ, అక్టోబర్ 18, ప్రభాతవార్త :



స్థానిక 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవ ప్రాంతంలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో సామాజిక భవన నిర్మాణానికి బుధవారం విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ శంకుస్థాపన నిర్వహించారు. ఎంపీ నిధులతో మంజూరైన 25 లక్షల రూపాయల వ్యయంతో ఈ సామాజిక భవన నిర్మాణానికి త్వరిత గతిన నిర్మాణం చేపట్టాలని స్థానిక గుత్తేదారులకు ఎంవీవీ పేర్కొన్నారు. కార్యక్రమంలో జీవీయంసీ అధికారులు,పార్టీ నాయకులు బి. వెంకటరెడ్డి, కె. శిరీషా, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో ఘనంగా దసరా నవరాత్రులు



ఆరిలోవ, అక్టోబర్ 18, ప్రభాతవార్త:

స్థానిక 10వ వార్డు పరిధిలోగల పాత డైరీఫారం వద్ద ఎస్వీఆర్ గ్రంధ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ నవరాత్రుల మహూత్సవాలు ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుండే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. జోన్-2 జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఆరిలోవ శాంతిభద్రతల ఎస్.ఐ. సూర్యనారాయణ కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కమిటీ కార్యవర్గ సభ్యులు పూలదండలతో స్వాగతం పలికి సాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వైదా నారాయణరావు, కంట్రేడ్డి కన్నబాబు, నింగిబోతు శ్రీనువాసరావు, కంటుబోతు తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రోమా వార్షిక ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ ప్రచారం ప్రారంభం

విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

టాటా ఎంరటప్రైజ్ అయిన క్రోమా తమ వార్షిక భారీ ఫెస్టివల్ ఆఫ్ డ్రీమ్స్ ప్రచారంతో తిరిగి వచ్చింది. క్రోమా స్టోర్స్ క్రోమా వెబ్‌సైట్ క్రోమా డాట్ కామ్ అంతటా గృహోపకరణాలు టీవీలు ల్యాప్‌టాప్ లు మొబైల్‌లు మరిన్ని విభాగాలలో డీల్ లు మరియు ఎంతో ఆసక్తిగా ఎదురుచుస్తున్న ఆఫర్‌లు 25అక్టోబర 2023 వరకు అందుబాటులో ఉంటాయి అదనంగా జీవితాకాలంలో ఒకసారి మాత్రమే అన్నట్లుగా క్రోమా నుంచి కొనుగోలు చేసే కస్టమర్‌లుస్టోర్‌లలో లక్కీ డ్రా ద్వారా కిక్ ఈవీ ద్వారా ఎలక్ట్రిక్ బైక్‌లను గెలుచుకునే అవకాశం వుంది క్రోమా రాష్ట్రవ్యాప్తంగా 13ప్లస్ సోర్‌లు క్రోమా డాట్ కామ్ నెట్‌వర్కు ను కలిగి ఉంది. రాష్ట్రంలోని శక్తివంతమైన కమ్యూనిటీల నుంచి అందుతున్న అద్భుతమైన స్పందన ద్వారా మరింత విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు.

## మెడ్సిస్ పాత్‌ల్యాబ్‌లో
# వందశాతం వాటా కొనుగోలు

జగదాంబ, అక్టోబర్ 18, ప్రభాతవార్త

ఒక పెద్ద పరిమాణంలో బెంగుళూరుకు చెందిన డయాగ్నోస్టిక్ సర్వీస్ ప్రొవైడర్, మణిపాల్ హెల్త్ మ్యాప్, హైదరాబాద్‌కు చెందిన మెడ్సిస్ పాత్‌ల్యాబ్‌లో 100 శాతం వాటాను కొనుగోలు చేసింది. తన పేరెంట్‌బ్రార్ మణిపాల్ ట్రూటెస్ కింద, మణిపాల్ హెల్త్‌మ్యాప్ తన ఉనికిని 23 అదనపు కేంద్రాలతో విస్తరించింది. ఇది మొత్తం సంఖ్యను 16 రాజుష్టాలో 100 ప్లస్ కేంద్రాలకు తీసుకువెళ్ళింది. ఇది ప్రధాన ఇంటిగ్రేటెడ్ డయాగ్నొస్టిక్ సేవల బ్రాండ్‌గా స్థానాన్ని బలోపేతం చేస్తుంది. మణిపాల్ హెల్త్ మ్యాప్ మెడ్సిస్ పాత్‌లాబ్స్‌లో 84శాతంలో వాటాను ఏప్రిల్ 2022లో రూ.100 కోట్లు చెల్లించి మొత్తం నగదు లావాదేవీలో కొనుగోలు చేసింది.తన ఇటీవల లావాదేవీలో ఇది మిగిలిన 16శాతం వాటానుకూడా దక్కించుకుంది.హైదరాబాద్‌లో ప్రధానకార్యాలయం ఉన్న మెడ్సిస్ పాత్‌లాబ్స్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా 23 ప్రయోగశాలలను కలిగి ఉంది.ఈ కేంద్రప్రయోగశాల ఎన్‌ఎబిఎల్ గుర్తింపును కల్గి ఉంది.ఇది ఆరోగ్యసంరక్షణలో శ్రేష్టతకు సమూహం నిబద్ధతను సూచిస్తుంది.

## గజలక్ష్మి అలంకరణలో శ్రీకన్యకాపరమేశ్వరి

గాజువాక అక్టోబర్18,ప్రభాతవార్త



గాజువాక ఆర్య సంఘం, దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమైయ్యాయి. దీంట్లో భాగంగా బుధవారం అమ్మవారు గజలక్ష్మి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితుల మంత్రోచ్ఛరణతో తెల్లవారుజామునుంచే మూలవిరాట్ కు పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు, లలిత సహస్రనామ, కుంకుమ అర్చనలు, అష్టోత్రం,కలశాల అభిషేకాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమంలో భక్తులు,భవానీలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రసాదాలను స్వీకరించారు. ఈ సంధర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దసరా నవరాత్రులు సంధర్భంగా ఒక్కొక్క రోజు ఒక్కొక్క అవతారంతో అమ్మవారు దర్శనమి స్తారని తెలిపారు. అమ్మవారికి ప్రతీ రోజు ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు వైభవంగా నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి కృపకు పాత్రులకావాలని కోరారు.భక్తులకు ప్రత్యే ఏర్పాట్లు చేసామని తెలిపారు. తొమ్మిదిరోజుల పాటు ఉత్సవాలు కొనసాగు తాయన్నారు. ఆర్యసంఘం ప్రతినిధులు, ఉత్సవకమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో మూడోరోజూ గడపగడపకు మన ప్రభుత్వం

**హారతులతో ఎంవీవీకు మహిళలు ఘన స్వాగతం**



ఆరిలోవ, అక్టోబర్ 18, ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా జగనన్న పాలన జన రంజికంగా ఉందని విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనా రాయణ అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక 13వ వార్డు ఎస్ఎస్ఎన్ నగర్, రామకృ ష్ణపురంలో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్ళి మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలన గురించి అడిగి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. రామకృష్ణాపురం 3వ రోజు గడపగడపకు వెళ్ళి 300 గడపలకు వెళ్ళి ఈ నాలుగేళ్ళలో వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలన పై వివరించి, ప్రజల అభిప్రాయాలు మరియు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సందర్భంగా ఎంవీవీ మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రానున్న ఎన్నికలలో మరల ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకునే దశగా ప్రతి ఒక్కరు సంక్షేమ అభివృద్ధి పాలనకు అద్దం పట్టేలా ప్రతి ఒక్కరూ ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆశ్వీరదించి ఇక్కడ తూర్పు నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో వైసీపీ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బోండా శ్రీనివాసరావు, పార్టీ నగర కార్యదర్శి చోక్కర శేఖర్, వార్డు మహిళ అధ్యక్షురాలు కె. శిరీషా, బి. వెంకటరెడ్డి, కాకర గోవింద్, వంకర బాబురావు, దుర్గారావు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## జీలో దసరా కలిసుందాం రా ఉత్సవాలు

ఆరిలోవ, అక్టోబర్ 18, ప్రభాతవార్త :

జీ తెలుగు సంప్రదాయం, సంస్కృతిని ప్రతిబింబించే ఉత్సవాలు, వేడుకలను మరింత వినోదంగా మార్చేందుకు దేవీ నవరాత్రులు సందర్భంగా ప్రముఖ నటీనటులతో సంప్రదాయం, సంస్కృతి ఉట్టిపడేలా ఈ దసరా పండుగకి దసరా 'కలిసుందాం రా' అనే ప్రత్యేక కార్యక్రమంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేస్తోందని మీడియా ప్రతినిధి తెలిపారు. మైమరపించే వినోదం నిండిన దసరా కలిసుందాం రా అక్టోబర్ 22 ఆదివారం సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్నదని వెండితెర, బుల్లితెర ప్రముఖ నటీనటులంతా ఒకేచోట చేరి జరుపుకున్న ఈ ఉత్సవం విజయానికి ప్రతీక అయిన విజయదశమి మరింత ప్రత్యేకంగా మారుస్తుందన్నారు. హీరో రవితేజ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమం ఆద్యంతం తెలుగు ప్రేక్షకులను అలరించనుందని, కార్యక్రమంలో నటీనటులతో రవితేజ సరదా సంభాషణలు ఆద్యంతం అలరిస్తాయన్నారు. జయప్రద, రాశి, సంఘవి, ప్రేమ, యమున, ఆమని వంటి ప్రముఖ నటీమణులు హాజరై ప్రేక్షకులకు వినోదం పంచేందుకు సిద్ధమయ్యారన్నారు.

## కస్టమర్ టచ్ పాయింట్స్ చేరుకున్న స్కోడా ఇండియా

ఆరిలోవ, అక్టోబర్ 18, ప్రభాతవార్త:

స్కోడా ఇండియా తమ ఉత్పత్తులతో వినియోగదారుల నమ్మకాన్ని గెల్చుకుని ఇప్పుడు తాజాగా తన ఉత్పత్తి వ్యూహాలను ప్రారంభించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఇందుకోసం ఈ స్పెషల్ పండుగ సీజన్‌ను ఉపయోగించుకుని ఆఫర్లను ప్రకటించిందని తద్వారా తన నెట్వర్క్ ను భారతదేశం అంతటా 250 కస్టమర్ టచ్ పాయింట్‌లకు విస్తరించే మైలురాయిని సాధించిందన్నారు. కంపెనీ యొక్క డ్రైవింగ్ కార్లు అయినటువంటి - కుషాక్ (ఎస్ యు వి) , స్లానియా సెడాన్ భారతదేశంలో స్కోడా బ్రాండ్ను మరింతగా పెంచడంలో, విస్తరించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. దీంతో పాటుగా కస్టమర్ సెంట్రిసిటీపై లేజర్ షార్ప్ ఫోకస్ ఉందని దీనిలో నెట్వర్క్ విస్తరణ కీలకపాత్ర పోసిస్తుందన్నారు. స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పెట్రో సాల్క్ మాట్లాడుతూ ఉత్పత్తి వ్యూహాలు వినియోగదారులకు మరింత సన్నిహితంగా, అందుబాటులో ఉండేలా చేసుకోవాలని 250వ కస్టమర్ టచ్ పాయింట్ అనేది దేశవ్యాప్తంగా మేం చేరుకున్న ఒక మైలురాయని నెట్‌వర్క్‌ను విస్తరించడం, కస్టమర్లకు యాజమాన్య అనుభవాన్ని మెరుగుపరచడం మరింతగా కొనసాగిస్తామన్నారు. కర్ణాటకలోని గుల్బర్గాలో సేల్స్ అవుట్లెట్ ప్రారంభోత్సవం ద్వారా 250వ కస్టమర్ టచ్ పాయింట్ ల్యాండ్ చేరుకుందని తెలిపారు.

## కెవిబి త్రైమాసిక ఆర్థిక ఫలితాలు వెల్లడి

జగదాంబ, అక్టోబర్ 18,ప్రభాతవార్త

కరూర్ వైశ్యాబ్యాంక్ గతనెల 30తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి ఫలితాలను ప్రకటించింది. వ్యాపార ప్రగతి, లాభదాయికత, అలాగే సొత్తు నాణ్యతల విషయంలో బ్యాంక్ తన ఆరోగ్యకరమైన పనితీరుని కొసాగిస్తుందని కెవిబి మేనేజర్ తెలిపారు. జమాఖర్చుల పట్టి పరిమాణం 2022 సెప్టెంబర్ 30 నాటికి రూ.86,365 కోట్లు కాగా,13.97శాతం ప్రగతితో 2023 సెప్టెంబర్ 30 నాటికి .98, 434 కోట్లుగా నిలిచిందన్నారు. మొత్తం వ్యాపారం 2023 సెప్టెంబర్30 నాటికి రూ.1,53,516 కోట్లగా నిలిచిందని, గత ఏడాదికన్నా 14.15 శాతం ప్రగతి సాధించిందన్నారు. అంటే రూ.19,032 కోట్లు పెరిగిందన్నారు. గత ఏడాది ఇదే అర్థసంవత్సరంలో రూ.479కోట్లుగా ఉన్నది, ఈసారి రూ.737 కోట్లు సాధించిందన్నారు. గత సంవత్సరం ఇదే అర్థసంవత్సరానికి ఇది రూ.1,048 కోట్లుగా ఉందని చెప్పారు.

## ఉత్తేజభరితమైన అమెజాన్ పే చెల్లింపుతో ఆదా చేయండి

జగదాంబ, అక్టోబర్ 18, ప్రభాతవార్త

పండుగ సీజన్ ఆరంభం కాకవడంతో ఉత్తేజభరితమైన అమెజాన్ పే చెల్లింపు ఆఫర్స్ వాడటం ద్వారా మీరు అదనపు విలువను పొందవచ్చు. మరియు భారీగా ఆదా చేయవచ్చు. అమెజాన్ పే ద్వారా మీరు త్యంత విజయవంతమైన , నందకరమైన చెల్లింపు అనుభవాన్ని కల్గి ఉన్నారని ఈప్రత్యేకమైన ఆఫర్స్, బహుమతులు నిర్ధారిస్తాయి. ప్రైమ్ సభ్యులకోసం ప్రత్యేకమైన డీల్స్ నుండి క్యాష్ బ్యాక్స్ వరకు, తక్షణ బ్యాంక్ ఆఫర్స్, ఇంకా ఎన్నో అమెజాన్ పేతో మీరు ఈ విధంగా భారీగా ఆదాచేయవచ్చో ఇక్కడ పరిశీలిద్దాం. ప్రైమ్ సభ్యుడిగా మారడానికి ఉత్తమమైన సమయం ఈనెల 8న ఆరంభమయ్యే అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్-2023 సమయంలో అమెజాన్‌డాట్ ఇన్‌లో ఆర్డర్ ఇవ్వడం ద్వారా 1,500 రూపాయల విలువగల ప్రత్యేకమైన ఆఫర్స్‌ను ప్రైమ్ సభ్యులు పొందవచ్చు.

## లక్ష్మీదేవి అవతారంలో పూజలందుకున్న దుర్గాదేవి

రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో దేవీశరన్నవ రాత్రులు సందర్భంగా గ్రామ గ్రామాన దుర్గాదేవికి భక్తులు పూజలను చేస్తున్నారు. బుధవారం లక్ష్మీదేవి అవతారంలో అమ్మవారిని భక్తులు పూజలను నిర్వహించారు. మండలంలో శరభవరం, కొండపల్లి, సూరంపాలెం, రాజవొమ్మంగి, దూసరపాము, కిర్రాబు, కొత్తకింద్ర, లబ్బర్తి, లాగరాయి, తంటికొండ, వట్టిగడ్డ, గింజర్తి, జెడ్డంగి, ఎబికాలనీ, చికిలింత, వాతంగి, ఒగిపాలెం, పలు గ్రామాల్లో దసరా పూజలు కొనసాగుతున్నాయి.

## మూడు నెలలకొకసారి వైద్యశిబిరాలను కొనసాగించాలి

**సర్పంచ్, గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు**



రాజవొమ్మంగి, అక్టోబరు 18, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను ప్రతీ మూడు నెలల కొకసారి నిర్వహించాలని అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయితీ సర్పంచ్, గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు అన్నారు. బుధవారం లోదొడ్డి ఆశ్రమ పాఠశాల ఆవరణలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని సర్పంచ్ రామారావు, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సభలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అభినందనీయమని సర్పంచ్ రామారావు అన్నారు. యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్షలో ఇంటింటా సర్వే చేయించి మెరుగైన వైద్యసేవలను అందించడం జరుగుతుందన్నారు. మెరుగైన వైద్యసేవలకు రిఫర్ చేయడం జరుగుతుందని జెడ్డంగి పిహెచ్‌సి డా.సుజి అన్నారు.కార్పోరేట్ వైద్యం మన వద్దకే వచ్చి ఉచితంగా అందించడం మహోత్తర కార్యక్రమమని వైస్‌యంపిపి జుర్రా రాజేశ్వరి తెలిపారు. అనంతరం ఐసిడియస్ సూపర్‌వైజర్ అమ్మిరాజు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలించి, వంటకాలను రుచి చూసారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్ ఆద్వ ర్యంలో దోమతెరలు వినియోగం, దోమలు వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన సదస్సుని నిర్వహించారు. 252 మందికి డా.సుజి, రాజవొమ్మంగి డా.కె.ఉషశ్రీ, డా.రహీమా నస్రీన్, వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. 57 మందికి కంటి పరీక్షలను కంటి వైద్యనిపుణులు నానాజీ చేసారు. వైద్యశిబిరానికి వచ్చిన రోగులకు త్రాగునీరు, బోజన ఏర్పాట్లు చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లోతా రామారావు, వైస్‌యంపిపి జుర్రా రాజేశ్వరి, వైసిపి సీనియర్ నేత జుర్రా రాజేశ్వరి, బూసరి దేవుడు, రుంజా మరియ్యమ్మ, మేలిన రాజేశ్వరి, జర్తా రాజబాబు, సిపియం నాయకులు జర్తా రాజు, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, యంపిహెచ్ఇఓ లక్ష్మణరావు, యం.యల్.హెచ్.పిలు భవాని, సరస్వతి, రమ్య, మురళి, కుమారి, లక్ష్మి, ఎల్.టి నాగేశ్వరరెడ్డి, హెల్త్‌అసిస్టెంట్లు కంచెం శ్యామూల్, సింగిరెడ్డి పద్ధరాజు, సిడిపిఓ యల్.దేవమణి, సూపర్‌వైజర్ బొరగా అమ్మిరాజు, ఎఎన్ఎమ్‌లు పి.వి.వి.లక్ష్మి, నూకాలమ్మ, రాజులమ్మ, 104 డిఇఓ శ్రీనివాస్. శివకనక రాజు, అంగన్వడీ వర్కర్లు సత్యవేణి, గంగ, లోవకుమారి, నాగమణి, ఆశలు వెంకటలక్ష్మి, యేసమ్మ, అక్కయ్యమ్మ, మల్లేశ్వరి, చంద్రకళ, లోవకుమారి, మల్లేశ్వరి వలంటీరు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుతో సిఐడి కుట్రలు బట్టబయలు

**-బుద్ధ నాగ జగదీష్**



అనకాపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును జగన్‌రెడ్డి ప్రభుత్వం సిఐడి అధికారులు కుమ్మక్కై అక్రమ కేసులు పెట్టి 38రోజులుగా జైల్లో ఉంచి ప్రభుత్వం రోజుకొక జీవో విడుదల చేస్తూ చంద్రబాబును లేకుండా చేయాలని దురుద్ధేశంతో అతని ఆరోగ్య పరిస్థితి పై హెల్త్ బులిటన్లో వాస్తవాలను దాచి వేయడం రోజువారి మూలాకత్ కుదింపు వంటి చర్యలకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తేనందున నిరసనగా బుధవారం ప్రభుత్వానికివ్యతిరేకంగా సైకిల్ ర్యాలీ పట్టణంలో చేపట్టామని తెలుగుదేశం పార్టీఅనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ రావు జగన్‌రెడ్డిపై మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలను పక్కతోవ పట్టించడానికి చంద్రబాబు నాయుడు ప్రజలు కేసులు మీద కేసులు సిఐడి అధికారుల చేత పెట్టిస్తున్నారని వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం దివాలా తీసింది అని చీఫ్ సెక్రటరీ జోహార్‌రెడ్డి ప్రకటించారని రోజువారి మద్యం నమ్మకంపై వచ్చే 15కోట్లతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని దసరా పండుగ వస్తున్న అక్టోబర్ నెల జీతాలు ఉద్యోగ విరమణ చేసిన వారికి పెన్షన్లు కాంట్రాక్టు ఉద్యోగులకు తదితరులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని గత రెండు మాసాలుగా రోజువారీగా రిజర్వ్ బ్యాంక్ దగ్గర అప్పులు తీస్తున్నారని ఇప్పటికే ప్రభుత్వం అప్పు 10, 97,000వచ్చిందని దీనిలో ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో 2, 31,000 కోట్లు రూపాయలు మాత్రమే ఇచ్చారని తక్కిన 8,66,000 కోట్లు ఎక్కడికి వెళ్లాయో లెక్కలు చెప్పడం లేదని అడిగిన వారిపై ఎదురుదాడి చేస్తున్నారని, అభివృద్ధికి ఖర్చు చేశారేమో అనుకుందామన్న రాజధాని నిర్మాణం చేయలేదని రాష్ట్రంలోఎక్కడ రోడ్లు నిర్మాణాలు చేపట్టలేదని మరి ఈ డబ్బంతా ఎక్కడికి పోతుందో ఎవరి దగ్గర ఉందో అసలు ఈ దేశంలో ఉందా విదేశాలకు తరలించేసారా అనే అనుమానాలు ప్రజలకు ఉందని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. డా. కె కె వి ఏ నారాయణరావు, మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులకు 31,519 కోట్లు బకాయి పడ్డారని సకాలంలో జీతాలకే దిక్కు లేదని పిఆర్సి డి ఎ, సిపిఎస్ కాంట్రిబ్యూషన్ మెడికల్ బిల్లులు జిపిఎఫ్ ఏపీ జీఎల్ఐ సరెండర్ లీవ్లు, లీవ్ ఎన్ కా ష్యమెంట్ల రూపంలో తమకు అందవలసిన ఆర్థిక ప్రయోజనాలను ఈ ప్రభుత్వం తెలుస్తుందని నమ్మకం లేదన ఉద్యోగస్తులు వాపోతున్నారని అన్నారు. మధ్యనిషేధం చేస్తామని చెప్పిన జగన్‌రెడ్డి ప్రభుత్వం నిషేధం మాట దేవుడెరుగు గానీ ఇప్పుడు పల్లెపల్లెనా అక్రమ మద్యం ఎక్కడంటే అక్కడ దొరకుతున్న ఎక్సైజ్ శాఖ సహారంతో నడుస్తున్నాయని ప్రభుత్వ సలహాతోటే బెల్టు షాపులు స్థానికవైసీపీ నాయకులు సహాకారంతో నడుస్తున్నాయని ఊరు వాడ మద్యంతో మత్తెక్కిస్తున్నారని ప్రజల జీవితాలతో జగన్‌రెడ్డి ఆడుకుంటున్నారని నారాయణరావు జగన్‌రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈకార్యక్రమంలో ధనాల విష్ణుకుమార్ చౌదరి సూరే సతీష్ కడిమిశెట్టి నరసింగరావు, సాలపు నాయుడు మారిశెట్టి శంకర్రావు సాలాపు నాయుడు మారిశెట్టి శంకర్రావు వేగి వెంట్రాపు గుడాల సత్యనారాయణ పూడి త్రినాధ్ కరిమల్లేశ్వరరావు ఎర్రంశెట్టి వెంకటి పెంటకోట శివరామ దాడి వేణు కోరకొండ అప్పారావు, సిమ్మేటి రామకృష్ణ పొలిమేర నాయుడు దూలం ప్రసాదు కాండ్రేగుల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అమెజాన్ డాట్ ఇన్‌లో
## దసరా డిలైట్స్‌పై అద్భుతమైన డీల్స్

విశాఖపట్నం అక్టోబర్ 18, ప్రభాతవార్త

మనం పండుగ ఉత్సవాలు ప్రారంభించడంతో పండుగ నిత్యావసరాలు ఇండియన్ స్వీట్లు స్నాక్స్, డ్రై ఫ్రూట్స్ హోమ్ డెకోర్ కాస్మెటిక్స్ ఎలక్ట్రానిక్స్ , స్మార్ట్ఫోన్లు యాక్సెసరీస్ పెద్ద ఉపకరణాలు ఫ్యాషన్ బ్యూటీ ఎసెన్షియల్స్ ఇలా ఎన్నో రకాల ఉత్పత్తులను అమెజాన్ డాట్ ఇన్ దసరా డిలైట్స్తో ప్రత్యేకంగా ఎంపికచేయబడిన ఉత్పత్తులను అందిస్తోంది అమెజాన్ డాట్ ఇన్ పై దసరాడిలైట్స్తో ప్రత్యేకంగా ఎంపికచేయబడిన ఉత్పత్తులను అందిస్తోంది. అమెజాన్ డాట్ ఇన్ పై దసరా డిలైట్స్ ఈ పండుగ సీజలన్లో వినయోగదారులకు విలువ ఆధారిత ఆఫర్లు, డీలు న్లు ఆస్వాదించడానికి వన్ స్టాప్ డిస్టినేషన్ ఇది విస్తృతశ్రేని ఉత్పత్తులు ప్రసిద్ధ బ్రాండ్లకు ప్రాప్యతను అందిస్తుంది స్మార్ట్ఫోన్లు, కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్ ఫ్యాషన్ బ్యూటి ఎసెన్షియల్స్ హోమ్ కిచెన్ పెద్దఉపకరణాలు టీవీ మరియు మరెన్నో కేటగిరీలతో సహా సహేలీ, కారిగర్ లు హస్తకళాకారుల నేత కార్మికులు బ్రాండ్లు స్థానిక పొరుగు దుకాణాలతో సహా విక్రేతల నుంచి ఉత్పత్తులను షాపింగ్ చేయవచ్చు అమెజాన్ డాట్ ఇన్ దసరా డిలైట్స్ నుంచి వినియోగదారులు ఎంచుకోగల కొన్ని ఉత్పత్తులు ఇక్కడ వున్నాయి.అన్ని ఆఫర్లు మరియు డీల్స్ పాల్గొనే విక్రేతల నుంచి ఉంటాయి.


**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

విశాఖపట్నం జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు
భీమిలి, ఆనందపురం, తగరపువలస, పద్మనాభం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 25-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9052142215


## అలరించిన కూచిపూడి నృత్యాంశాలు

**-దేవాదాయ ధర్మాదాయ శాఖ**

విశాఖపట్నం అక్టోబర్ 18, ప్రభాతవార్త



శ్రీకరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో మంగళధ్వని మంత్రాలతో అత్యంత వైభవంగా శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు, ధర్మప్రచార వారోత్సవాలు సాంప్రదాయరీతిలో ఘనంగా జరుగుతున్నాయి. సన్నిధిలో వేంచేసి ఉన్న పోలమాంబ కుంచుమాంబ, నిలమాంబ అమ్మవార్లకు ఉత్సవమూర్తికి ఉపాలయాల్లో ఉన్న అమ్మవార్లకు శ్రీ దుర్గాదేవికి ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు జరిపి చండీహోమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా కట్ట జేజి నారాయణ భాగవతార్‌చే భక్త మార్కండేయ చరిత్ర హరికాధాగానం, చందన డాన్స్ అకాడమి వ్యవస్థాపకురాలు నాట్య గురువు కూచిపూడి చందన శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యంశాలు అందర్నీ అకట్టుకున్నాయి అనంతరం ఆలయ ఈవో కే గాయిత్రి కళాకారులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపి చిన్నారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా ఆలయ ఈవో కే గాయిత్రి ఆలయ చైర్మన్ శంకర్‌రెడ్డి ఆలయ అర్చకులు సిబ్బంది నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

జగదాంబ జంక్షన్ బ్రాంచి - 60409, సెయింట్ ఆంథోనీ చర్చ్ ఎదురుగా, హోటల్ గ్రీన్ పార్క్ రోడ్, విశాఖపట్నం - 530 002, ఫోన్ : 94418 86552

**బంగారు నగల వేలము ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణము గడువు తీరిననూ చెల్లించలేదు. సదరు వ్యక్తులకు నోటీసులు పంపియున్నాము. సదరు నోటీసులను పంపినప్పటికీ ఖాతరు చేయనందున వారి బకాయిలను రాబట్టుకొనుటకు బ్యాంక్ నిబంధనలు అనుసరించి తేది.27-10-2023 అనగా శుక్రవారం మధ్యాహ్నం గం.3-00 లకు బ్యాంకు ఆవరణలో బహిరంగంగా వేలం వేయుటకు నిర్ణయించడమైనది.

షరతులు : 1) నోటీసులు చేరని వారు ఇదే ఆఖరు నోటీసుగా భావించవలెను. 2) ఎటువంటి కారణములు తెలుపకనే వేలము వేయుటకు, నిలుపుదల చేయుటకు పూర్తిగా / పాక్షికంగా రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలవు. 3) ఈ ప్రకటన ఖర్చు అప్పుదారే భరించవలెను. 4) వేలములో పాల్గొనువారు తప్పనిసరిగా రూ.10,000/- ధరావత్తు సొమ్ము చెల్లించవలెను. వేలము పాడిన వెంటనే పూర్తిగా సొమ్ము చెల్లించి నగలను స్వాధీనం చేసుకోవలెను. లేనిచో ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు.

| అకౌంట్ నెం. | అకౌంట్ పేరు | బరువు గ్రా॥లలో |
|---|---|---|
| 41128222276 | శ్రీమతి గొల్ల శ్రీలక్ష్మి, భర్త: గొల్ల గణేశ్వరరావు | 161.00 |

తేది: 18-10-2023, ప్రదేశం: విశాఖపట్నం సం/- బ్రాంచ్ మేనేజర్

## పొంగలిపాకలో జగనన్న సురక్ష



మాడుగుల, అక్టోబర్ 18, ప్రభాతవార్త

పొంగలి పాక గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కింతలి, కేజే పురం పీహెచ్సీ పరిధిలో గల డాక్టర్స్ హెల్త్ డిపార్ట్మెంట్స్ సర్వీసు అందిస్తూ వివిధ వ్యాధులను గుర్తించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ మీనా కుమారి, వైస్ ఎంపీపీ టివి రాజారామ్, గ్రామ సర్పంచ్ ఎస్ సత్యనారాయణ, ఎంపిటీసీ సన్యాసిరావు, ఎక్స్ సర్పంచ్ ఉందురు దేవుడు అంగన్వాడి పిఓ విమల మంగ తల్లి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది రోగులు పాల్గొని తనిఖీలు నిర్వహించుకున్నారు.

## సిహెచ్ నాగాపురంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం



గొలుగొండ, అక్టోబర్ 18, ప్రభాతవార్త

మండలంలో సిహెచ్ నాగాపురంలో భవానీలు ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. భవాని సేనాపతి వరహాలు బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగాన ఈ ఏడాది నవరాత్రి ఉత్సవాలలో మా గ్రామంలో అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు సహకరించి తోచిన సహాయ అందిస్తున్నారు. రామాలయం వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాదం స్వీకరించారని కోరారు. భవానీ భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు ఇంటివద్దకే వైద్య సేవలు



అడ్డతీగల,అక్టోబర్18, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం పార్టీల కతీతంగా పేద ప్రజలకు ఇంటి వద్దకే వైద్య సేవలు అంది స్తుందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డి.భీమవరం సర్పంచ్ చెక్కా శంకర్ బాబు, సోమన్నపాలెం సర్పంచ్ కించు పెద్దబ్బాయి రెడ్డి అన్నారు. బుధవారం డి.భీమవరం సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఎంపీటీసీ నడిపల్లి లావరాజు మాట్లాడుతూ పేద ప్రజల కొరకు ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కలసాకారం అవుతుందని,ఇదుగు బలహీన వర్గాల వారికి ఈ పథకం ఒక వరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు పాల్గొని పేద ప్రజలకు ఉచితంగా అనేక వైద్య సేవలు అందించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మందులను ఉచితంగా పంపిణీ చేశారు. మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆస్పత్రికి సిఫార్స్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల ఎంపీడీవో ఎం.విజయ రంగారావు ఎల్లవరం డాక్టర్ ప్రత్యూష, దుప్పులపాలెం డాక్టర్ స్పందన, అడ్డతీగల డాక్టర్ సతీష్, సాయి కిరణ్, ఎంపీటీసీ నడిపల్లి లోవరాజు, పంచాయతీ కార్యదర్శులు డి.అన్నపూర్ణ, రాహుల్, మాజీ ఎంపీటీసీ సొసైటీ డైరెక్టర్ ఎర్రంరెడ్డి మాణిక్యం, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ రాజు, సోమన్నపాలెం పంచాయతీ ఉప సర్పంచ్ శీగల వెంకన్న, సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి అవతారంలో దుర్గాదేవి



చోడవరం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

చోడవరం ద్వారకా నగర్లో దేవీ నవరాత్రుల సందర్భం గా దుర్గా దేవిని ప్రతిష్టించారు. ప్రతిరోజు ప్రత్యేక పూజ లు నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం లక్ష్మీదేవి అవతారంలో దుర్గాదేవి దర్శనమిచ్చారు. ఈ సందర్భం గా రూ.50 వేలతో దుర్గాదేవిని అలంకరించారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కమిటీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నందుకు అభినందించారు.

## మీసాల సుబ్బన్నను కలిసిన పేట కాంగ్రెస్ నాయకులు



నక్కపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నర్సీ పట్నంకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మీసాల సుబ్బన్న ఎంపిక కావడం పట్ల పాయకరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. నర్సీపట్నం లో మీసాల సుబ్బన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.సీను పరమేశు సత్యనారాయణలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## డాక్టర్ మురళీకృష్ణను అభినందించిన వైకాపా నేత వీసం



నక్కపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

గొడిచెర్ల పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణ పీజీకి వెళ్లిం దుకు అవకాశం రావడంతో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగం గా మండలంలోని ఉద్దండపురం గ్రామంలో బుధవారం పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేంపాడు పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణి రాజు (బంగార్రాజు) పిఏసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బచ్చల రాజు తదితరులు ఉన్నారు.

## అందరూ ఆరోగ్యంగా ఉండాలి : రాష్ట్ర వైకాపా నేత వీసం

### విజయవంతంగా జగనన్న సురక్ష



నక్కపల్లి, అక్టోబర్ 18,ప్రభాతవార్త

అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ప్రధాన లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని ఉద్దండపురం సచివాలయ పరిధిలో సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బచ్చల రాజు వేంపాడు పిఏసిఎస్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఎండిఓ శ్రీనివాసరావు తహసిల్దార్ అంబేద్కర్ ఏవో దెందుకూరు సీతారామరాజు సారధ్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా గుడివాడ పిహెచ్ సి వైద్యాధికారి మురళీ కృష్ణారెడ్డి సమక్షంలో ప్రారంభించారు. ముందుగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండి,ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం చేపడుతున్న ఆరోగ్య శిబిరంలో చికిత్స చేయించుకుంటున్న వారికి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో తెలుసుకొని మరల చికిత్స అందించడం జరుగుతుందన్నారు. దేశంలోనే అత్యున్నతమైన ప్రజా సంక్షేమ పథకంలో ఒకటైన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలు నిత్యము సంతోషంతో సంపూర్ణమైన ఆరోగ్యంతో ఎటువంటి ఆర్థిక పరిస్థితులకు లోన్ కాకుండా ఉండాలనే ఏకైక లక్ష్యంతో ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలను దేశంలో ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రవేశపెడుతున్నారని అన్నారు. అనంతరం డాక్టర్ మురళీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ సుమ తో పాటు పలువురు వైద్యులు సిబ్బంది శిబిరంలో హాజరైన వందలాది మందికి పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వేంపాడు పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు, ఎంపిటి నరేష్, పలువురు మండల స్థాయి అధికారులు, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు, తదితరులు ఉన్నారు.

## 30న రాజయ్యపేటలో జగనన్న సురక్ష

నక్కపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మక జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం మండలంలోని రాజయ్యపేట గ్రామంలో ఈనెల 24న జరగాల్సి ఉంది. ఆ రోజు దసరా పండగను దృష్టిలో ఉంచుకొని 30 తేదీన నిర్వహించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని ఎండిఓ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఈ విషయాన్ని గ్రామస్తులందరూ గమనించాలని కోరారు.

## దీపారాధన కార్యక్రమంలో గెడ్డం బుజ్జి



నక్కపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని చిన్నదొడ్డిగల్లు గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దీపారాధన కార్యక్రమంలో జనసేన పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నాయకులు గెడ్డం బుజ్జి పాల్గొని దీపాలు వెలిగించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనతో పాటు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 20న శుక్రవారం చింతపల్లిలో స్పందన

పాడేరు, అక్టోబర్18, ప్రభాతవార్త

ఈనెల 20వ తేదీ శుక్రవారం చింతపల్లిలో జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. చింతపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించే స్పందనకు జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని ఆదేశించారు. స్పందన కార్య క్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని స్పష్టం చేశారు. స్పందన అనంతరం శాఖాధికారులు సంబంధిత క్షేత్ర స్థాయి సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. చింతపల్లిలో స్పందన ఉన్నందున పాడేరులో స్పందన రద్దు చేయడం జరిగిందని, ప్రజలు గమనించి పాడేరులో స్పందనకు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## నిరుపేదల ఆరోగ్యానికి భరోసా జగనన్న ఆరోగ్య సురక్ష ధ్యేయం : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

నిరుపేదల ఆరోగ్యానికి భరోసా జగనన్న ఆరోగ్య సురక్ష ధ్యేయమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. బుధవారం నర్సీపట్నం మున్సిపాలిటీ 16వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న ఈ శిబిరాల్లో వేలాది మందికి వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం అంగన్వాడీ స్టాల్స్ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి, కమిషనర్ రవిబాబు, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, వైద్యులు, నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో డ్రాయింగ్ పోటీలు



నర్సీపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

దసరా సెలవులను పురస్కరించుకొని నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి దమయంతి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు బుధవారం డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.త్రిమూర్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కథలు చెప్పడం, చెప్పించడం కార్యక్రమం చక్కగా నిర్వహించారు.

## నేషనల్ గేమ్స్ గోవా (ఇండియన్ ఒలింపిక్స్)లో ఆంధ్రప్రదేశ్ కోచ్‌గా వెలుతున్న అబ్బ



నర్సీపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

నేషనల్ గేమ్స్ గోవా (ఇండియన్ ఒలింపిక్స్)లో ఆంధ్రప్రదేశ్ కోచ్గా నర్సీపట్నం శాప్ బాక్సింగ్ కోచ్ అబ్బు వెళ్లనున్నారు. ఈ నెల 28 వరకు విశాఖపట్నంలో స్టేట్ బాక్సింగ్ క్యాంప్ ఆంధ్ర టీమ్కు శిక్షణలో పాల్గొని ఈ నెల 29న టీమ్ పాటు గోవా బయలుదేరి వెళతారు. నవంబర్ 1 నుండి 7 వరకు గోవాలో జరిగే జాతీయ క్రీడల్లో పాల్గొననున్నారు. ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ లక్ష్మణ దేవ్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు అధ్వర్యంలో ఎంపికైనట్లు నింజాస్ అకాడెమీ చైర్మన్ వెలగా నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా అబ్బ డైరెక్టర్లు జగన్నాద్, సుతాపల్లి శ్రావణ్, శ్రీకాంత్, పారుపల్లి శ్రీనివాసరావు, బోలెం శివ, అడిగర్ల సతీష్జు అభినందించారు. కోచ్ శేఖర్, మాజీ ఆర్మీ కోచ్ సన్యాసిరావు అబ్బు ఇటువంటి ఎన్నో పోటీల్లో పాల్గొననున్నారు. ఇందులో గెలుపొందిన విజేతలకు భారీగా నగదు ప్రోత్సాహకరంతో పాటు మంచి ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇస్తుండటంతో బాక్సింగ్ పట్ల చాలా ఆసక్తి కనపరుస్తుందన్నారు.

## నేడు, రేపు ప్రెస్ అకాడమి చైర్మన్ పర్యటన

అరకులోయ, అక్టోబర్ 18, ప్రభాతవార్త

ప్రెస్ అకాడమి చైర్మన్ (కాబినెట్ మినిస్టర్ ర్యాంక్) కొమ్మినేని శ్రీనివాస రావు జిల్లాలో ఈనెల 19 పర్యటించనున్నారు. దీనిలో భాగంగా ముందుగా 19వ తేదీ గురువారం సాయంత్రం పార్వతీపురం నుండి అరకు చేరుకొని రాత్రి బస చేస్తారు. 20వ తేదీ ఉదయం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొని మధ్యాహ్నం కాకినాడ జిల్లా అన్నవరం బయలుదేరి వెళతారు. ఈ మేరకు సిఆర్ మీడియా అకాడమి ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కార్యాలయం అధికారులు ప్రకటించారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో చింతపల్లి అదనపు ఎస్పి పర్యటన

### గంజాయి పంటలకు స్వస్తి పలకండి -సన్మార్గంలో యువత నడవండి : అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్



గూడెంకొత్తవీధి,అక్టోబర్ 18 ప్రభాతవార్త

గంజాయి పంటలు పండించడానికి రవాణా చేయడానికి యువత దూరంగా ఉండాలని చింతపల్లి అదనపు ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ అన్నారు.బుధవారం జీకేవీది మండలంలో మారుమూల మావో యిస్టు ప్రభావిత ప్రాంతాలైన అమ్మవారి దారకొండలో దుర్గం, జాజిపాకలు, చిలక వీధి నల్లముఖ గ్రామాలలో ఆయన పర్యటించారు. వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి మందులు అందజేశారు. ఆయా గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.యువత చెడు దారిన పోకుండా సన్మార్గం లో నడవాలని గంజాయి వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని అత్యాశకు పోయి జీవితాలు జైలు పాలు చేసుకోవద్దని చదువుకునేవారు భవిష్యత్తు ఎదుగుదలపై దృష్టి సారించాలని సలహాలు సూచనలిచ్చారు. క్రీడలలో రాణించడానికి యువత ముందుకు రావాలని వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని వాలీబాల్ కిట్లు అందజేశారు. ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు



పాల్పడిన డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని గంజాయి ప్రత్యామ్నాయ పంటలుగా రాజ్మా వంటి విత్తనాలు పండ్ల మొక్కలపై మారుమూల గిరిజన ప్రాంతాల రైతులు దృష్టి సారించాలని మావోయిస్టులకు సహకరించే కార్యక్రమాలు చేపట్టారని అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. వ్యవసాయ సాగుపై దృష్టి సారించిన పలువురు రైతులకు అదనపు ఎస్పీ అభినందిం చారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి, చప్పర్ల వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏపీఎస్పీఆర్ ఎస్ఐ సురేష్, స్పెషల్ పార్టీ ఆర్ఎస్ఐ ప్రసాద్, ఏపీఎస్పీ సిబ్బంది స్పెషల్ పార్టీ బృందాలు బృందాలు పాల్గొన్నారు.

## ప్రజలందరి ఆరోగ్యమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయం

### జెసిఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, ఎంపీపీ అధ్యక్షురాలు పాయం రంగమ్మ, కూనవరంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతం



కూనవరం, అక్టోబర్18, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు, ఉచితంగా మందులు పంపిణీ చేస్తూ నిర్వహిస్తున్న దేశంలోనే ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం ఒక్కటేనని కూనవరం మండలం జేసిఎస్ ఇన్చార్జి ఆవుల మరియాదాస్, మండల పరిషత్ అధ్యక్షురాలు పాయం రంగమ్మ అన్నారు. బుధ వారం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 376 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో వివిధ వ్యాధులకు సంబంధించిన స్పెషలిస్టులు రోగులకు పరీక్షలను నిర్వ హించడం జరిగింది. గైనకాలజిస్ట్ డాక్టర్ రమణారావు, చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ సాయికిరణ్, ఆర్థోపెడిక్ డాక్టర్ శ్రీనివాసమూర్తి, జనరల్ మెడిసిన్ డాక్టర్ రాజీవ్ సునీల్, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, ఎమ్మెల్ హెచ్డి సీత, హెల్త్ వర్కర్లు తదితరులుఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లంపల్లి హేమంత్, ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి, మేరుకుల కార్పొరేషన్ డైరెక్టర్ దీకొండ గంగాధర్ రావు, సచివాలయ కన్వీనర్లు ఎలిపి రమేష్, జోడి లక్ష్మి, బొడ్డు శ్రీను తదితరులు పాల్గొన్నారు. స్థానిక గ్రామ కార్యదర్శి సురేష్, వాలంటీర్లు, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ప్రయాణికులతో ఉన్న నాలుగు వాహనాలపై కేసు నమోదు



పాడేరు,అక్టోబర్18, ప్రభాతవార్త

మంగళవారం పాడేరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో పాడేరు కందమామిడి జంక్షన్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ విస్తృతంగా నిర్వహించారు. ఈ తనిఖీల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకునీ టిక్కెట్ సర్వీస్ చేస్తున్న మూడు జీప్లను, ఒక బలరో వాహనాన్ని అదుపులోనికి తీసుకొని వారి మీద కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. పరిమితికి మించి ప్రయాణి కులను ఎక్కించుకున్న వాహనాల మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## వార్డుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి చర్యలు



చోడవరం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

వార్డు పరిధిలో భాగంగా బుధవారం చోడవరం మండలం భోగాపురం గ్రామంలో ప్రభుత్వ విప్, చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ పర్యటించి అక్కడ నెల కొన్న సమస్యలను తెలుసుకొని స్థానిక నాయకులతోనూ ప్రజలతోనూ చర్చించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చేపట్టిన పనులు పురోగతిని సమీక్షిస్తూ వార్డుల్లో ఎదురవుతున్న సమస్యలు పరిష్కారాన్ని కూడా చర్యలు తీసుకుం టామని చెప్పారు. అభివృద్ధి ప్రదాతగా అందరి మన్ననలు పొందుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు, మాజీ జెడ్పిటిసి బి సూర్యనారాయణ స్థానిక నాయకులు పాల్గొన్నారు.



మండలంలోని ఉద్దండపురం గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పోషకాహార స్టాల్స్ ను పరిశీలిస్తున్న పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఆయనతోపాటు ఎండిఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ అంబేద్కర్, వైకాపా నాయకులు అయినంపూడి బంగార్రాజు, పొడగట్ల పాపారావు, పొడగట్ల వెంకటేశ్వరరావు, బచ్చల రాజు ఉన్న దృశ్యం... (నక్కపల్లి ప్రభాతవార్త)

## నారా భువనేశ్వరిని కలిసిన కూనవరం మండల టిడిపి శ్రేణులు



కూనవరం, అక్టోబర్18, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ కూనవరం మండల టిడిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివెళ్లి నారా భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపారు. బుధవారం రోజున భువనేశ్వరిని కలిసిన వారిలో టిడిపి సీనియర్ నాయకులు ఎడవల్లి భాస్కర్, మాజీ జెడ్పిటిసి ఎడవల్లి కన్యకా పరమేశ్వరి, చెలకాని వెంకటలక్ష్మి, మండల ఐటీడీపీ మీడియా కోఆర్డినేటర్ ఎస్.కె రసూల్, సోడి ధనలక్ష్మి, కర్రి సుదర్శన్ రావు, టేకు బాక సర్పంచ్ కుంజా లక్ష్మి, రామారావు, అనసూయ, అరుణ, స్వరాజ్యం, ఆదిలక్ష్మి, నాగమణి, కనకమ్మ, సరస్వతి, సింహ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో మరో హత్య

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో రోజురోజుకు హత్యలు పెరిగిపోతున్నాయి. న్యూ పోర్ట్ పోలిస్టేషన్ పరిధి పెదగంట్యాడ, సీతానగరం గ్రామంలో మహిళ హత్య ఘటన జరిగి రోజు గడవక ముందే తాజాగా ద్వారకా పోలీస్ స్టేషన్ పరిధిలో మరో మహిళ హత్యకు గురైంది. వరుస హత్యల నేపథ్యంలో ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. వివరాల్లోకి వెళ్తే స్థానికుల సమాచారం మేరకు ద్వారక నగర్ మూడో లైన్ సత్య శ్రీదేవి కాంప్లెక్స్‌లో బుధవారం రాత్రి సువ్వాడ సుజాత అనే మహిళకు ఉమా మహేష్ అనే వ్యక్తి మధ్య ఏదో విషయంలో వాగ్వివాదం చోటు చేసుకొంది. అది కాస్తా తీవ్ర స్థాయికి చేరుకోవడంతో ఉమా మహేష్ కత్తితో మహిళ గొంతులో పొడిచాడు. దీంతో ఆమె తీవ్ర రక్తస్రావంతో కొట్టుకొని అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం ఉమా మహేష్ కూడా కత్తితో తన గొంతు కోసుకొని గాయపరుచుకొన్నాడు.ఈ నేపథ్యంలో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం తెలియజేయడంతో ఘటన స్థలానికి ద్వారకా పీఎస్ పోలీసులు చేరుకొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజిహెచ్ మార్చురీకి తరలించారు. గాయపడిన నిందితుడు ఉమా మహేష్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ద్వారకా పీఎస్ సిఐ సింహాద్రి నాయుడు నేతృత్వంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా వీరిరువురు విశాఖకు చెందిన వారు కాదని తెలుస్తుంది. మృతురాలు సత్య శ్రీదేవికి నిందితుడు ఉమా మహేష్ మధ్య అక్రమ సంబంధం ఉన్నట్టు తెలుస్తుంది. దీనికి తోడు ఆర్థిక వ్యవహారంలో ఇద్దరి మధ్య వివాదాలు ఉన్నట్టు కూడా తెలుస్తుంది. ఈ క్రమంలోనే నిందితుడు సువ్వాడ సుజాతను వెత్తుకుంటూ వచ్చి హత్య చేసినట్టు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే మృతురాలు సత్య కాంప్లెక్స్‌లో పనిచేస్తుందా లేదా ఏదైనా పని మీద వచ్చిందో తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై వివరాలు తెలుసుకొనే క్రమంలో ప్రభాత వార్త పోలీస్ అధికారులను పలుమార్లు సంప్రదించే ప్రయత్నం చేయగా ఎవరూ స్పందించలేదు.

## కొత్తపాలెం, చోడిపల్లి గ్రామాల్లో టిడిపి సీనియర్ నాయకులు బాబుతో నేను



పాడేరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త

బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా పాడేరు మండలం వంట్ల మామిడి పంచాయితీ కొత్తపాలెం, చోడిపల్లి గ్రామాల్లో టిడిపి బాబుతో నేను కార్యక్రమం తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు చేపట్టారు. గ్రామాల్లో నిరసన కార్యక్రమం చేపడుతూ బాబుతో నేను కరపత్రాలను పంపిణీ చేసి బాబు అక్రమ అరెస్ట్‌పై ప్రజలకు దేశం పార్టీ నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి మత్యరాస మాణికుమారి, మాజీ జడ్పీ ఛైర్పర్సన్ వంజంగి కాంతమ్మ, మాజీ జీసీసీ చైర్మన్ రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్, టీటీడీపి రాష్ట్ర కార్యాదర్శి బొర్రా నాగారాజు, మాజీ అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు, టిడిపి రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణి వంట్లమామిడి ఎంపీటీసీ తోకల ఈశ్వర రావు, చోడిపల్లి జి.రామారావు బృందం గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు, రేపు ప్రెస్ అకాడమి చైర్మన్ పర్యటన

పాడేరు, అక్టోబర్18, ప్రభాతవార్త

ఈ నెల 19, 20 తేదీలలో ప్రెస్ అకాడమి చైర్మన్ (కాబినెట్ మినిస్టర్ ర్యాంక్) కొమ్మినేని శ్రీనివాస రావు జిల్లాలో పర్యటిస్తారు. 19వ తేదీ గురువారం సాయంత్రం పార్వతీపురం నుండి అరకు చేరుకొని రాత్రి బస చేస్తారు. 20వ తేదీ ఉదయం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో పాల్గొని మధ్యాహ్నం కాకినాడ జిల్లా అన్నవరం బయలుదేరి వెళతారు. ఈ మేరకు సి.ఆర్. మీడియా అకాడమి ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కార్యాలయం అధికారులు ప్రకటించారు.

## పరిపాలన రాజధానితో ఉత్తరాంధ్ర వెనుకబడి తనం పోతుంది

### పాడేరు ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి -మనవిశాఖ- మన రాజధాని పేరిట పొలిటికల్ నాన్ జేఏసీ ఆధ్వర్యంలో పాడేరు మోదకొండమ్మకు పూజలు



పాడేరు,అక్టోబర్18, ప్రభాతవార్త

పరిపాలనా రాజధాని విశాఖ అయితేనే ఎంతోకాలంగా ఎదు ర్కొంటున్న ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం నుంచి బయటపడే అవకాశం ఉంటుందని పాడేరు శాసన సభ్యులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామ రాజు జిల్లా అధ్యక్షులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు మోదకొండమ్మకు మనవిశాఖ మన రాజధాని పేరిట పరిపాలన రాజధాని విశాఖ నిర్ణయం విజయ వంతం కావాలని కోరుతూ ప్రముఖ పుణ్యక్షేత్రాలు అన్నింటిని సందర్శిస్తున్న నాన్ పొలిటికల్ జేఏసీ బుధవారం మోదకొండమ్మకు పూజలు నిర్వహించారు. కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, అరకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబుతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పెద్దలు నాన్ పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు హనుమంతు లజపతిరాయ్ ఆశయం నెరవేరాలని గిరిజన ఇలవేల్పు మోదకొండమ్మ వారికి పూజలు చేయడం జరిగిందని తెలిపారు. పాలన వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందుతాయన్న సదుద్దేశంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల నిర్ణయాన్ని తీసుకున్నారని దాంట్లో భాగంగా విశాఖ



పరిపాలన రాజధానిగా చేసిన విష యాన్ని గుర్తు చేస్తూ విశాఖపట్నం పరిపాలన రాజధానిగా చేసుకుంటే ఎప్పటినుంచో మనం అందరినీ ఎదుర్కొంటున్న ఉత్తరాంధ్ర వెనుక బాటుతనానికి పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలన్న జగన్మోహన్ రెడ్డి ఆశయాలు నెరవేరాలని దసరా తర్వాత డిసెంబర్ లోపు జగన్మోహన్ రెడ్డి విశాఖ కేంద్రంగా పాలనను ప్రారంభిం చారని కోరుకుంటూ ఈ పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. మనవిశాఖ – మన రాజధాని విజయవంతం సాధించాలన్న ఆశయం నేపథ్యంలో ఈరోజు పాడేరులో పూజలు చేయడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర ప్రజలంతా పాలన వికేంద్రీకరణకు మద్దతు తెలుపుతున్నా రని అన్నారు. అమ్మ వారి ఆశీస్సులు జగన్మోహన్ రెడ్డిపైన ఆయన తీసుకున్న నిర్ణయం పైన ఉండాలని కోరుకున్నట్లుగా తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, మండల పార్టీ వైస్ ప్రెసిడెంట్ పసుపుల సత్యనారాయణ, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు వనుగు బసవన్న దొర, కించూరి సర్పంచ్ వంతల రాంబాబు, ఎంపీటీసీ లకే రామకృష్ణ పాత్రుడు, జిల్లా కార్యదర్శి మంగ్లన్న దొర, పంచా యతీరాజ్ జిల్లా అధ్యక్షులు గబ్బాడి చిట్టిబాబు, ఏఎంసి డైరెక్టర్ గబ్బాడి రాజారావు, చింతలవీధి సచివాల యం కన్వీనర్ వంతలను రామ్ నరేష్, చింతల వీధి సర్పంచ్ వంతల సీతమ్మ, మాజీ మండల అధ్యక్షులు కూడా సింహాచలం, సర్పంచ్ సన్నిబాబు, సింహాచలం నాయుడు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల 4 నెలలు జీతాలు వెంటనే చెల్లించాలి




పాడేరు,అక్టోబర్18, ప్రభాతవార్త

పారిశుధ్య కార్మికుల 4 నెలలు జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ పాడేరు జిల్లా ఆసుపత్రి వద్ద నిరసన కార్యక్రమం కార్మికులు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎల్.సుందరరావు మాట్లాడుతూ అల్లూరి సీతా రామరాజు జిల్లా పరిధిలో పాడేరు జిల్లా ఆసు పత్రి, అరకు, చింతపల్లి ఏరియా ఆసుపత్రి, ముంచంగిపుట్టు ఆసుపత్రిలో సుమారు 80 మంది పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు 4 నెలలు జీతం బకాయి వెంటనే చెల్లించాలని కోరుతూ, మా జీతాలు ప్రతినెలా చెల్లించాలని, చిన్నపాటి జీతానికి పని చేస్తున్న ఆర్థిక ఇబ్బందులు గురి చేయవద్దని, ఇప్పటికి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ పిల్లల చదువుకు పీజులు కట్టలేక, కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉంది.ఒకపక్క నిత్యావసరల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. అప్పులు తెచ్చిన వడ్డీలు కట్టలేక పోతు మనసికమైన ఆందోళనకు గురి అవుతున్నాం. కావున వేతన బకాయి వెంటనే చెల్లించాలని కోరుతూ పాడేరు జిల్లా ఆసుపత్రి నిరసన కార్యక్రమము చెయ్యడం జరిగింది. జీతం చెల్లించని ఎడల పనులు నిలిపివేస్తామని హెచ్చరించారు. పారిశుధ్య కార్మికులు ముత్యాలమ్మ, ఘటి, సుధారాణి, పుణ్య వతి, కనకలక్ష్మి, మాధవి, నగేష్, సింహాచలం, చిట్టిబాబు, సింహాద్రి, నాగ భూషణ్ గిరిజన సంఘం నాయకులు బొజ్జన్న పాల్గొన్నారు. అనంతరం ప్రిన్సపాల్(హేమ లత)కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## మనబడి నాడు నేడుపై పీఓ అభిషేక్ సమీక్ష



పాడేరు,అక్టోబర్18, ప్రభాతవార్త

మనబడి నాడు నేడు సంబంధిత పనులకు సంబంధించి సకాలంలో పనులు పూర్తి చేసి బిల్లుల అప్లోడ్ చేయాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ అధికారులను ఆదేశిం చారు. పీఓ అభిషేక్ మంగళవారం మనబడి నాడు నేడు సంబంధిత అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇంజ నీరింగ్ అధికారులు విద్యాశాఖ అధికారులు, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్, ఏటిడబ్ల్యూఓ, పాడేరు ఎంఈఓలతో సమావేశం నిర్వహించారు. వారితో సమావేశం నిర్వహించారు. అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్‌కు మనబడి నాడు నేడు మీద వర్క్ షాపు నిర్వహించాలని పిఓ ఆదేశించారు.

# సంక్షేమం, అభివృద్ధి, ఆరోగ్యమే సీఎం జగన్ ధ్యేయం....

7వ పేజీ తరువాయి..

కార్యక్రమంలో జెడీపటీసీ కర్రీ సత్యం ఎంపిపి కిలపార్తి రాజేశ్వరి భాస్కరరావు వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న హయాంలో వారం ముందే ...

7వ పేజీ తరువాయి..

వచ్చిన తరువాత ఒకతో తేదీన జీతాలు పడిన సంఘటనలు అరుదులో అరుదు....గతంలో ఉద్యోగులు జీతాలు ఒకటో తేదీ ఉదయాన్నే జీతం మెసేజ్‌తో ఫోన్ టంగ్‌ను మ్రోగేది పెన్షన్‌దీ ఇదే లెక్క...జగనన్న వచ్చాక ఈ లెక్క మారిపోయింది జీతం ఎప్పుడు వస్తుందో తెలియదు ఏ తేదీన వస్తుందో తెలియదు...ఏ తేదీన వస్తుందో తెలియదు అంతా ఆమోమయం జగన్మయంగా మారి పోయింది..! నెల నెల ఈఎంఐ ఎలా చెల్లించాలో తెలియక లబోదిబో మంటున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు...2019లో జరగకూడదని జరగకూడదని నష్టమే జరిగిపోయింది,. ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల పరిస్థితి మింగలేక కక్కలేక అన్నటుట తయారైందని వారికి అర్థమైంది.... రాష్ట్ర విద్యావంతుల్లారా ఆలోచించండి విజన్ కు ఉన్న విలువ విధ్వసం తెచ్చే వినాశనం ఏంటో 2024 లో మన రాష్ట్ర భవిష్యత్తు కు మీరు దిక్సూచి లా ముందుండి రాష్ట్రాన్ని రక్షించండి అంటూ మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో జగన్ స్కీములు వర్సెస్ ..

7వ పేజీ తరువాయి..

మంచి పక్షాన సీఎం జగన్ నిల్చుంటే చంద్రబాబు చెడుకు కాపుకాస్తున్నారన్నారు. ప్రజలే తన ఆస్తి అంటూ చంద్రబాబు ప్రజల ఆస్తికే కన్నం వేశారని, దొరికినంత దోచుకున్నారని విజయసాయి రెడ్డి అన్నారు. చంద్రబాబు ప్రజలు ఆస్తిని, ఆయన కోసం పోరాడాల్సిన బాధ్యత ప్రజలదే అంటూ మెదడు దెబ్బతిన్న టీడీపీ నేతల విచిత్రమైన స్టేట్ మెంట్లు ఇస్తున్నారన్నారు. చంద్రబాబు ఏమీ దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త కాదని, గొప్ప క్రీడాకారుడు కాదని ప్రజలు దోచుకొని ఆధారాలతో సహా దొరికిపోయి జైలుపాలైన నిందితుడు, వెన్నుపోటుదారుడని అన్నారు. కాంగ్రెస్ ఓటువేస్తే ఓటు వ్యర్థమన్నారు. కాంగ్రెస్ పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న సీఎంలు వీక్‌గా ఉండడంతో నిర్ణయాలన్నీ పార్టీ హైకమాండ్ తీసుకుంటున్నదన్నారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు మీదుగా జాతీయ ఉత్తమ నటుడు అవార్డు అందుకున్న తెలుగు హీరో అల్లు అర్జున్‌కు ఆయక అభినందనలు తెలిపారు. అలాగే డైరెక్టర్ అలాగే రాజమౌళి సారధ్యంలో ఆరు అవార్డులు అందుకున్న ఆర్‌ఆర్‌టీంకు ఆయన అభినందనలు తెలియజేశారు. సీఎం జగన్ తెచ్చిన సంస్కరణల కారణంగా కేవలం ఒక్క రోజులోనే 21లక్షల మందికి కులధృవీకరణ పత్రాలు జారీ చేశారన్నారు. సాధారణంగా 30 రోజులకు పత్రాలు ఇచ్చేవారు, ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణల ఫలితంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో కేవలం ఒక్క రోజులోనే కులధృవీకరణ పత్రాలు జారీ చేస్తున్నారన్నారు.

# విపత్తుల నివారణపై ప్రత్యేక దృష్టి ....

7వ పేజీ తరువాయి..

పచ్చదనం ఉందని దీనిని ఇంకా పెంచేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. విశాఖ నగరం ఎనోన విపత్తులను ఎదుర్కొందని హుదూద్ ఫైలాన్ లాంటి తుఫానులను మనం చూస్తామనాన్రు. వాతావరణం మార్పుల కొరకు ప్రభుత్వం కార్యాలయాలు రిజర్వాయర్ల పైన సోలార్ సిస్టం ఏర్పాటు తోపాటు విద్యుత్ వాహనాల వినియోగం పచ్చదనం దృష్టి సారించామని తెలిపారు.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు....

విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

అదనపు ఎస్పి మాట్లాడుతూ ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో విధులు నిర్వహిస్తూ మరణించిన పోలీసు కుటుంబాలతో వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి త్వరితగతిన చర్యలు చేపడతామన్నారు. మీరంతా పోలీసు కుటుంబంలో సభ్యులేనని ఎటు వంటి అవసరం వచ్చిన తక్షణమే నేరుగా కలవచ్చున్నారు. పోలీసు కార్యాలయం పరిపాలన అధికారి బి శారద పోలీసు కుటుంబాలకు రావలసిన నగదు వివరాలను తెలియజేశారు. ఆర్మ్ రిజరవ్ డిఎసపి పి నాగేశ్వరరావు ఏ ఓ బి శారద, రిజర్వ ఇన్స్పెక్టర సతీష్ పోలీసు కుటుంబాలు పాల్గొన్నారు.

# ధైర్యలక్ష్మి అలంకరణలో కనక మహాలక్ష్మీ ...

7వ పేజీ తరువాయి..

జరుపబడింది. శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారు శ్రీ ధైర్యలక్ష్మీ అమ్మవారి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు నేటి తులసి పూజ దాతలు దార్ల శ్రీను, పి కిరణ్‌కుమార్ విశాఖపట్నం వారులుగా కాగా శ్రీ అమ్మవారికి 9రోజులు అలంకరించుటకు పట్టు చీరలు లక్కీ షాపింగ్ మాల్ ,సౌత్ ఇండియా షాపింగ్ మాల్, విశాఖపట్నం సమర్పించారు. గురు వారం శ్రీ అమ్మవారు సంతానలక్ష్మీ అలకంకరణలో కలువ పూజ నిర్వహించబడును అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహాణాధికారిణి కె శిరీష ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం ధర్మకర్తలు బి సత్యరూపవాణి, బి వెంకట రత్నం, ఏం ధనలత బి అనురాధ, ఎస్ సతీష్, వి మారు తిప్రసాద్, ఆలయ సహాయ కార్యనిర్వహాణాధికారి, కె తిరుమలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ వ్యభిచారి...

# కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు

గాజువాక, అక్టోబర్18,ప్రభాతవార్త

రాజకీయ లబ్దికోసం వైకాపా ముసుగు తొడుకున్న రాజకీయ వ్యభిచారి 86వ వార్డు కార్పో రేటర్ లేళ్ల కోటేశ్వరరావు అని, లేళ్ళ అసలు ఏపార్టీకి చెందినవాడో బహిరంగా ప్రజలకు చెప్పాలని, విశాఖ జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు ప్రశ్నించారు. బుధవారం 86వ వార్డు వైకాపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో దామా సుబ్బారావు మాట్లాడుతూ కార్పోరేషన్ ఎన్నికలలో తేదేపా నేత మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కాళ్ళుపట్టుకుంటే తేదేపా తరపును బి.పారం ఇచ్చారని, తీరా గెలిచాక తేదేపాకు, పల్లాకు వెన్నుపోటుపొడిచిన గుంటనక్క లేళ్ళ కోటేశ్వరావు అని ఆరోపించారు. కేవలం అక్రమ సంపాదనకు,మద్యం వ్యాపారాల రక్షణకు, రాజకీయ లబ్దికోసం వైకాపా ముసుగు తొడుకున్నాడని విమర్శించారు.వైకాపాకు, కార్పోరేటర్ లేళ్ళకోటేశ్వరావుకు ఎటువంటి సంబంధంలేదని సాక్షాత్తు ఉత్తరాంధ్ర వైకాపా రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారావు సమక్షంలోనే గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరరెడ్డి ప్రకటించారన్నారు. అందితే జుట్టు ....అందకపోతే కాళ్ళు...అదే ఆయన కేరక్టర్ అని వార్డు ప్రజలే బహిరంగంగా చర్చించుకుంటున్నారని ఆరోపించారు. తన అవినీతి సామ్రాజ్యాన్ని కాపాడుకోవడంకోసం వైకాపాలో ఉన్నట్లు బిల్డప్ ఇస్తున్నాడని,ప్రతీ పనికి స్థానిక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డిపేరును వాడుకుంటున్నాడని విమర్శించారు. తన కొడుకుకు వైకాపా కండువా వేసి కమ్మ కార్పోరేషన్ పదవి పొందాడని, కానీ ఒక్కరోజైన వార్డులో పార్టీకోసం పనిచేసిన పాపాన పోలేదని, ఇదంతా లేళ్ళ గుంటనక్క చర్యలని అన్నారు. గోడమీద పిల్లివాటంగా ఉన్న లేళ్ళ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తమవి వైకాపా జీన్స్ అని, తాము వైకాపాలోనే పుట్టామని, కడవరకు వైకాపాతోనే ఉంటామని, వైకాపాకోసం ప్రాణాలైన త్యాగం చేస్తామని దామా సుబ్బారావు తెలిపారు. సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనలే 2024ఎన్నికలలో వైకాపా విజయానికి కారణం అవుతాయన్నారు. రాష్ట్రప్రజలు వైకాపా వెంటే ఉన్నారని ఓటుతో ప్రజలు వైకాపాకు పట్టం కడతారని అన్నారు. వార్డు వైకాపా అధ్యక్షుడు వెలుగుల పరశురాముడు, నాయకులు చేగొండి శ్రీను, మెడికల్ బాబు, బాల, రాజు, నిర్మలమ్మ, పట్నాయక్, యోహన్, సుబ్బయ్య, రాముననాయుడు, ఆర్మీరాజు, రెడ్డి, వర్మ, ప్రసాదు, మూర్తి, సునీల్ కాసీం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం కావాలి

7వ పేజీ తరువాయి..

తీసుకోవాలని విభిన్న ప్రతిభావంతులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఏడీని ఆదేశించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఒకటికి రెండు సార్లు పరిశీలించి అధ్యయనం చేయాలని శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రీ ఓపెన్ కాకుండా చూసుకోవాలని చెప్పారు. రెండు మూడు శాఖలకు చెందిన సమస్య ఉంటే సమవన్వయం చేసుకోవాలని ఆవసరమైతే సమస్యను రిష్కరించేందుకు సంయుక్త క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని ఆదేశించారు. సానుకూల దోరణి వ్యవహరించి ప్రజలు సంతృప్తి చెందే విధంగా చర్యలు తీసికోవాలని చెప్పిరు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాధన్ జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ స్థానిక తహశీల్దార శ్యామ్, ఎంపీడీవో అప్పారావు ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 12 నుంచి ఎక్సాన్ 2023 ఎగ్జిబిషన్

జగదాంబ, అక్టోబర్ 18, ప్రభాతవార్త




కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) ఆధ్వర్యంలో దక్షిణాసియాలో అతిపెద్ద నిర్మాణ పరికరాల ఎగ్జిబిషన్ 'ఎక్సాకన్ 2023' బెంగుళూరులోని బెంగుళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో డిసెంబర్ 12 నుంచి 16వ తేదీ వరకు జరగనుంది. ఈ సందర్భంను పురస్కరించుకుని సిఐఐ నగరంలో బుధవారం రోడ్డుషో నిర్వహించింది. భారతదేశం 2030 నాటికి ప్రపంచంలోనే రెండో అతిపెద్ద, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నిర్మాణ పరికరాల మార్కెట్‌గా ఎదగడానికి ఎక్సాకన్ సిద్దంగా ఉంది.విధానపరమైన సంస్కరణలపై బలమైన దృష్టి ఉంది. వివిధ ప్రాజెక్టులపై ప్రభుత్వ వ్యయం పెరగడంతో ఊపందుకుంది ఇవన్నీ భారతదేశం గొప్ప మూలురాయిని సాధించడానికి సహాయ పడతాయి. ఈవెంట్ 30 లక్షల చదరపు అడుగుల విస్తీరణంలో జరగనుంది.ఈ ఎగ్జిబిషన్లో భారతదేశం నుంచి 1200 మందిప్రదర్శనకారులు పాల్గొంటారు.ఐదు రోజులపాటు జరిగే ఈ ఎగి జబిషన్ ప్రపంచవ్యాప్తంగా 80- వేల మంది వ్యాపార సందర్శకును ఆకర్షించనుంది. ఈ ఎగ్జిబిషన్‌కు కర్ణాటక ప్రభుత్వం ఆతిధ్యం ఇవ్వనుంది. ఈ సందర్భంగా దూసన్ బాబ్‌క్యాట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, క్సాకన్ 2023 స్టీరింగ్‌కమిటీ, కంట్రీహెడ్-సేల్ సభ్యుడు ఎస్.మంజునాధ్ మాట్లాడుతూ ఇది క్సాకన్12వ ఎడిషన్ అన్నారు. ఇల్డింగ్ ఇండియాస్ టుమారో అనే థీమ్‌తో నిర్వహిస్తున్నామన్నారు. ఈ థీమ్ టెక్నాలజీ, గ్లోబలైజేషన్, సస్టయినబులిటీ, ఇన్‌క్లూసివిటీ ముఖ్యమైన ఫిల్లర్స్‌గా ఉంటుం దన్నారు.ఈ డొమైన్‌ను పటిష్టంచేయడానికి ప్రభుత్వం 130.57 బిలియన్ డాలర్లకు సమానమైన రూ.10 లక్షల కోట్లను ఏటాయించిందన్నారు. ఈ పెట్టుబడి మౌలిక సదుపాయాల అభివృద్ధికి, ఆర్థిక పురోగతికి, ప్రపంచ పోటీతత్వానికి అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందిం చడానికి దేశ దృడసం కల్పానికి నిదర్శనమన్నారు.సిఐఐ విశాఖపట్నం చైర్మన్ డాక్టర్ పిపి లాల్‌కృష్ణ మాట్లాడుతూ ఇటీవల కాలంలో విశాఖపట్నం అద్భుతమైన అభివృద్ధి సాధించిందన్నారు. ఇదంతా మౌలికసదుపాయాలు,ప్రజా సౌకర్యాలలో గణనీయమైన పెట్టుబడులతో సాధ్యమయ్యిందన్నారు. కార్యక్రమంలో పరిశ్రమల యకులు, సీనియర్ ప్రభుత్వ అధికారులు,మౌలిక సదుపాయాలు, నిరామణ పరికరాల రంగానికి చెందిన వాటాదారులు పాల్గొన్నారని సిఐఐ విశాఖచైర్మన్ డాక్టర్ పిపి లాల్‌కృష్ణ తెలిపారు.

# గెయిల్‌కు గీతం సాంకేతిక సహకారం



విశాఖపట్నం అక్టోబర్ 18, ప్రభాతవార్త

భారత ప్రభుత్వ మహరత్న కంపెనీలలో ఒకటైన గ్యాస్ అధారిటి ఇండియా లిమిటెడ్ (గెయిల్) వివిధ ప్రాంతాలలో ఉపయోగిస్తున్న గ్యాస్ పైప్‌లైన్ లకు సంబంధించి సాంకేతిక సహకారాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అభివృద్ధి చేసింది దీనికి సంబంధించి నూతనంగా రూపొందించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని బుధవారం అధికారికంగా గెయిల్ సంస్థకు బదలాయించింది. కార్యక్రమంలో గెయిల్ విశాఖ-సికిదరాబాద ఎల్‌పిజి పైవ్‌లైన్ ఛీఫ్ జనరల్ మేనేజర్ ఎల్ ఎస్ రావు పాల్గొని సాంకేతిక పరిజ్ఞాన కు సంబందించిన అధికారిక పత్రాలను గీతం రీసెర్చి డైరెక్టర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు నుంచి స్వీకరించారు ఈసందర్భంగా ఎల్ ఎస్ రావు మాట్లాడుతూ తమకు ఎదురైన సాంకేతిక సమస్యకు గీతం టెక్నాలజీ ఆఫీసర్ డాక్టర చంద్రమౌళి అతితక్కువ సమయంలో పరిష్కారం చూపారని అభినందించారు భవిష్యత్తులో మరికొన్ని ప్రాజెక్టులను గీతంకు వంటి విద్యాలయాలలో పరిశోధకకులు ముందుకు ఆరవడం అభవనందనీయమన్నారు. ఎల్ పి జి పైప్‌లైన్ పరిజ్ఞానం పై విద్యార్థులకు అవగాహన కలిగించడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గీతం రీసెర్చి డైరెక్టర్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు మాట్లాడుతూ గీతం టెక్నాలజీ అనేబిలింగ సెంటర్ (జి టెక్ దృష్టికి తీసుకురావచ్చునని తద్వారా పరిష్కారం పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో గీతం టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ ఆఫీసర్ డాక్టర చంద్రమౌళి, గెయిల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పి రామకృష్ణ మెకానికల్ విభాగం అధిపతి ప్రొఫెసర్ శ్రీనివాస్ జి టెక్ డిప్యూటీ డైరెక్టర్ సోంభట్ శాస్త్రి ఫుడ్ సైన్స్ టెక్నాలజీ విభాగం అధిపతి డాక్టర కె విశ్వనాధ్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# యువత విలువలు పాటిస్తే ఉజ్వల భవిత



విశాఖపట్నం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:

యువతరం విలువలు పాటిస్తూ ఉన్నతమైన వక్తిత్వంతో ఆదర్శంగా నిలవాలని తద్వారా ఉజ్వల భవిష్యత్తు సాధ్యపడుతోందని అక్షయ పాత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ ప్రభు నిష్కించిన భక్తదాన సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో బుధవారం గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. మనిషిలో రావణునడు వంటి రాక్షష ప్రవృత్తి ఉంటుందని అది జీవితంలో ఎదగకుండా అడ్డు పడుతుందని ఆ ప్రవృత్తిని సంహరించి విజయం సాధించడం దసరా పండుగ అంతరార్థం అని ఆయన పేర్కొన్నారు. చెడు మార్గాన్ని దేశానికి సమాజానికి హాని చేసే ప్రవృత్తులకు యువత దూరం గా ఉండాలని పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు మాట్లాడుతూ భారతీయ సంప్రదాయాలు మంచిని ప్రోత్సహించడం విలువులు పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ. శ్రీనివాస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ డాక్టర షంషుద్దీన్ షేక్ తదితరులు పాల్గొన్నారు.వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్‌లను అందజేశారు.

# అల్లూరిలో అలరించిన పాటే మీ మా ప్రాణం




జగదాంబ, అక్టోబర్ 18, ప్రభాతవార్త

డాబాగార్డెన్స్‌లో గల అల్లూరి విజ్ఞానకేంద్రంలో నిర్వహించిన సినీసంగీత విభావరి అందరిని అల రించింది. సంస్థ వ్యవస్థాపకులు నాగులాపల్లి వెంకటేశ్వరరావు సారథ్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో నగరానికి చెందిన గాయనీ, గాయకులు పాల్గొని వివిధ చిత్రాల్లోని పాటలను ఆలపించారు. కార్యక్రమంలో భాగంగా గాయనీ, గాయకులను కళారంగ ప్రముఖులు సన్‌మూర్తి, శ్రీమన్నారాయణ, శ్యాంసుందర్, తదితరులు అభినందించారు. నిత్యం కళారంగానికి చేస్తున్న సేవలు ప్రశంసించారు. ఇందులో గాయనీమణులు పూర్ణామాధురి, కందర్పరాధ, మనుపల్ల, రమాదేవి,సుజాత మూర్తి, గౌరీ, జాస్మిన్,విజయలక్ష్మి గాయకులు నాగులాపల్లి వెంకటేశ్వరరావు, పల్లవెంకటేస్‌మాస్టర్, ప్రకాష్, జిలాని, అప్పారావు,పార్థసారథి,వికె.రత్నం, జగదీష్,గౌర్నాయుడు,సత్యనారాయణ,వివిఎన్ మూర్తి పాల్గొన్నారు.

# ఆకర్షణీయంగా బొమ్మలకొలువు

జగదాంబ, అక్టోబర్ 18, ప్రభాతవార్త



జివిఎంసి పరిధిలో గల నౌరోజీ రోడ్డు ప్రాంతంలో వసిస్తున్న .శాంతిరావు అనే హిళ దసరా పండుగనుపురస్కరించుకుని12వ సారి వారి స్వగృహంలో ఆకర్షణీయంగా మ్మలకొలువు ఏర్పాటు చేసారు.మన జీవన విధానానికి సంధానమైన విభిన్న అంశాలను, వివిధ రకాల బొమ్మలను, వాటితోపాటు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా దేవతామూర్తులను ఒమ్మలకొలువులో ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా శాంతిరావు మాట్లాడుతూ దసరా సందర్భంగా ఈ బొమ్మలకొలువు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ముఖ్యంగా నేటి తరానికి బొమ్మలకొలువు ప్రాధాన్యతను తెలియచేయడానికి ఈ ప్రయత్నం అన్నారు.ఈ బొమ్మల కొలువును ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ సందర్శించి సాంప్రదాయ విలువలను తెలియచేస్తు ఏర్పాటు చేసిన బొమ్మలకొలువు ప్రయత్నం చేసిన జి.శాంతారావును అభినందించారు.

## ఉత్తేజభరితమైన

# అమెజాన్ పే చెల్లింపుతో ఆదా చేయండి

జగదాంబ, అక్టోబర్ 18, ప్రభాతవార్త

పండుగ సీజన్ ఆరంభం కాకవడంతో ఉత్తేజభరితమైన అమెజాన్ పే చెల్లింపు ఆఫర్స్ వాడటం ద్వారా మీరు అదనపు విలువను పొందవచ్చు. మరియు భారీగా ఆదా చేయవచ్చు. అమెజాన్ పే ద్వారా మీరు త్యంత విజయవంతమైన , నందకరమైన చెల్లింపు అనుభవాన్ని కల్గి ఉన్నారని ఈప్రత్యేకమైన ఆఫర్స్, బహుమతులు నిర్ధారిస్తాయి. ప్రైమ్ సభ్యులకోసం ప్రత్యేకమైన డీల్స్ నుండి క్యాష్ బ్యాక్స్ వరకు, తక్షణ బ్యాంక్ ఆఫర్స్, ఇంకా ఎన్నో అమెజాన్ పేతో మీరు ఈ విధంగా భారీగా ఆదాచేయవచ్చో ఇక్కడ పరిశీలిద్దాం. ప్రైమ్ సభ్యుడిగా మారడానికి ఉత్తమమైన సమయం ఈనెల 8న ఆరంభమయ్యే అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్-2023 సమయంలో అమెజాన్‌డాట్ ఇన్‌లో ఆర్డర్ ఇవ్వడం ద్వారా 1,500 రూపాయల విలువగల ప్రత్యేకమైన ఆఫర్స్‌ను ప్రైమ్ సభ్యులు పొందవచ్చు.

# చేనేత ఉత్పత్తులను ప్రతి ఒక్కరు ఆదరించాలి

జగదాంబ, అక్టోబర్ 18, ప్రభాతవార్త



బీచ్‌రోడ్డు స్థానిక హోటల్లో బుధవారం విసెస్ వైజాగ్ సాక్షిబజాజ్ జాతీయ పట్టువస్త్ర ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడ చేనేత కారులు తయారుచేసిన వస్త్రోత్పత్తులను తిలకించారు. వాటి తయారీతనం, వాటి నాణ్యత ప్రత్యేకతలను తెల్సుకున్నారు. భారతీయ సంస్కృతిలో సిల్క్, హ్యాండ్‌లూమ్ వస్త్రోత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు.ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలేదన్నారు. నేటితరం యువతలో కూడా హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. చేనేత అమ్మచల్లని ఒడిలా వర్ణించారు. హ్యాండ్‌లూమ్ ఉత్పత్తుల తయారీలో చేనేతకారుల శ్రమ వెలకట్టలేనిది అని అన్నారు.ప్రతి ఒక్కరు చేనేతను ఆదరించాలని అప్పుడే వారికష్టానికి తగ్గ ఫలితం ఇవ్వగలమన్నారు.నిర్వాహకులు జయేష్‌గుప్తా మాట్లాడుతూఈనెల 22 వ తేదీ వరకు కొనసాగనున్నఈ ప్రదర్శనలో దేశంలోని 14 రాష్ట్రాల నుండి చేనేతకారులు, చేతిపనిబృందాలు తమ సిల్క్ హ్యాండ్‌లూమ్ చీరలు, డ్రెస్‌మెటీరియల్ వంటి 75 వేల రకాల వస్త్ర ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని పేర్కొన్నారు.

# దసరా సెలవుల్లో ఇంటర్ కళాశాలలు విధిగా సెలవులు పాటించాల్సిందే



జగదాంబ, అక్టోబర్ 18,ప్రభాతవార్త

దసరాపండుగను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 19 నుండి 25 వరకువిధిగా రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల ఇంటర్మీడియేట్ కళాశాలల యాజమాన్యాలు విధిగా సెలవులు పాటించాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండుసీతారాం సూచించారు. పిఠాపురంకాలనీలో గల ఇంటర్మీడియేట్ ఆర్‌ఐఒ కార్యాలయంలో బుధవా రం అధికారులతో ఆర్‌ఐఒ సత్యనారాయణ నేతృత్వంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గొండుసీతారాం మాట్లాడుతూ గత ఏడాదిరాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను సైతం పక్కన పెట్టి దసరా సెలవులు పాటించడంలో నిర్లక్ష్యం వహించిప్రత్యేక తరగతులు నిర్వహిసే ఆధారాలతోకూడిన కళాశాలల వివరాలు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దగ్గర ఉన్నాయని అన్నారు. విద్యార్థుల హక్కుల పర్యవేక్షణలో భాగంగా ఈ ఏడాది ముందస్తుగానే అన్ని జిల్లాల ఆర్‌ఐఒలకు శెలవులపై స్పష్టమైన ఆదేశాలు జారీచేసినట్టు తెలిపారు.జిల్లా ఇంటర్మీడియేట్ ఆర్‌ఐఒ సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు, రాజుష్ట బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశా లతో జిల్లాలోని అన్ని కళాశాలల్లో దసరా సెలవులు అమలు జరిగేలా ఇప్పటికే తనిఖీ బృందాలు ఏర్పాటు చేసామన్నారు. తమ ఫిర్యాదులను 9392911802,0891-2552854లో సంప్రదించాలన్నారు.

## తక్కువ ఖర్చుతో

# విద్యుత్ వాహనాలను ఉపయోగించుకోవచ్చు

-ఆర్‌డబ్ల్యుఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



జగదాంబ, అక్టోబర్ 18, ప్రభాతవార్త

శబ్ధ, వాతావరణ కాలుష్యం నివారించడంతో పాటు అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ వాహనాలను ఉపయోగించుకోవచ్చని ఆర్‌డబ్ల్యు ఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.శివప్రసాద్ అన్నారు. బుధవారం ఉదయం జిల్లాపరిషత్ కార్యాలయ ఆవరణలోని 'గోగ్రీన్...గో ఎలక్ట్రిక్ క్యాంపెయిన్'ను టి.శివప్రసాద్ లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఇంధనశాఖ ఆదేశాలను అనుసరించి ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్థిష్ట లక్ష్యాలతో గో గ్రీన్...గో ఎలక్ట్రిక్ కోసం లైఫ్ మిషన్ ప్రోగ్రామ్ల ప్రమెషన్ ప్రచారంలో భాగంగా ఎలక్ట్రిక్‌స్కూటర్, ఎలక్ట్రిక్ ఆటో , ఎలక్ట్రిక్ ఫోర్‌వీలర్‌స వెహికల్స్‌తో అవేర్నెస్ క్యాంపెయిన్ నిర్వహిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు మద్దతు ఇచ్చే కొత్త సాంకేతకతలను అభివృద్ధిచేయడం, భవిష్యత్ తరాలకు ఒక ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడానికి సహాయపడతాయన్నారు. నెడ్‌క్యాప్ డిస్ట్రిక్ మేనేజర్ ఎంవికె రాజు మాట్లాడుతూ విద్యుత్ వాహనాలు వాడటం వలన పర్యావరణం కాపాడవచ్చని తద్వారా శ్వాసకోస వ్యాధులు నివారించుచున్నని విద్యుత్ వాహనాలు వాడటం వలన రవాణా ఖర్చులు విదేశీ మారకరవి అని ఆదాచేయవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ ఎన్.అప్పారావు, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ సిహెచ్ పవన్‌కుమార్, నెడ్‌కాప్ సిబ్బంది, జిల్లాపరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీతం కళాశాలలో డాక్టర్ రెడ్డీస్ ప్రాంగణ నియామకాలు



మాధవధార, అక్టోబర్ 18, ప్రభాతవార్త
స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో డాక్టర్ రెడ్డీస్ వారిచే ప్రాంగణ నియామకాలు చేపట్టారు. ఈ ప్రాంగణ నియామకాలకు విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలో బి.ఎస్.సి, డిప్లొమా చదివిన విద్యార్థులు హాజరు అయ్యారు. వీరికి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణులైన వారికీ ఇం టర్వ్యూ నిర్వహించి ఎంపికచేసుకున్నారు. ఇందులో సుమారు 800 మంది హాజరు అవ్వగా అందులో 220 మందిని తీసుకున్నట్టు తెలియజేసారు. ఈ ఎంపిక ప్రక్రియకు లీడ్ ఎంప్లాయ్ రిలేషన్స్ అధిపతి డి.లక్ష్మి దీపక్ మరియు మేనేజర్ ఎల్ అండ్ డి లక్ష్మి దుర్గ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ డాక్టర్ రెడ్డీస్ సంస్థ వారు చాలా మందికి ఉపాధి అవ కాశాలు కల్పిస్తున్నారని ఈ సంవత్సరంలో ఇది మూడోసారి ప్రాంగణ నియామకాల ద్వారా ఎంపిక చేసుకున్నారని తెలియజేసారు. డాక్టర్ రెడ్డీస్ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి మాట్లాడుతూ డాక్టర్ రెడ్డీస్ సంస్థ గ్రామీణ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారిని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ నియామకాలు సీతం కళాశాల ప్లేసెమెంట్ ఆఫీసర్స్ అండ్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, ఎన్‌సిసి విభాగం పర్యవేక్షణలో జరిగింది.

## సీతంలో భవిష్య 2.0 ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం



మాధవధార, అక్టోబర్ 18, ప్రభాతవార్త
స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో బి.బి.ఏ, ఎం.కామ్, ఎం.బి.ఎ చదివే విద్యార్థులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రిలయన్స్ రిటైల్స్ స్టోర్స్ ప్రాజెక్టు లీడ్ ముబీనా షేక్ ఇంటర్న్షిప్ ప్రోగ్రాం భవిష్య 2.0 గురించి వివరించారు. భవిష్య 2.0 ద్వారా విద్యార్థులు నూత వ్యాపారాలు ప్రారంభించడానికి రిటైల్ రంగంలో పని చేయటానికి కావలసిన నైపుణ్యం పెంపొందించుకోవటానికి శిక్షణ అందిస్తామని తెలియజేశారు. విద్యార్థులు చదువుకుంటూ ఇంటర్న్షిప్ ద్వారా డబ్బులు సంపాదించుకోవచ్చు అని నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వి.రామమూర్తి విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోడానికి ఇది ఒక మంచి అవకాశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ హెచ్.ఓ.డి డా.ఎస్. వరూధిని, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వరిలో యాజమాన్య పద్ధతులు

### యలమంచిలి మండలంలో వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల బృందం పర్యటన



యలమంచిలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త
బుధవారం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సేద్య విభాగ శాస్త్రవేత్త డా.రమణమూర్తి ఆధ్వర్యంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం అనకాపల్లి తెగుళ్ళ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్, ప్రాంతీయ కొక్కిరాపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఏబీయం శిరీష, డిఆర్‌సి అనకాపల్లి అగ్రికల్చర్ ఆఫీసర్ విజేత వ్యవసాయ ఉపసంచాలకులు యలమంచిలి, రవి ప్రకాష్ కలిసి వరి పొలాలను సందర్శించారు. వరిలో ఆకులు పసుపుగా మారుతున్నాయి వీటికి పొటాషి 15 కేజీలు పొటాష్ ఎరువులు తప్పనిసరిగా వెంటనే వేసుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. వరిలో ఆకు ముడత ఉధృతంగా ఉంది. దీని నివారణకు ఎసిఫేట్ 1.5గ్రాములు, లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాములు లీటర్ నీటికి పిచికారి చేసుకోవాలి. వరిలో పొడ తెగులు, లక్షణాలు వరిపొలాలలో గమనించడం జరిగింది దీని నివారణా చర్యకు హెక్సా కొనజాల్ 400 మిల్లీలీటర్లు లేదా ప్రాపికోనోజోల్ 200 మిల్లీలీటర్లు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. వరిలో కొన్ని పొలాలలో సుడిదోమ ప్రారంభం అవుతుంది దీనికి నివారణకు రైతులు సుడిదోమ ఆశించిన పొలాలలో ఎసిఫేట్ 1.5గ్రాములు లీటర్ నీటికి లేదా పైమెట్రిజిన్ 0.6 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. పొటాష్ ఎరువు మండలములో యలమంచిలి, కృష్ణాపురం, ఎటికొప్పక రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. సందర్శించిన గ్రామాలు ఎలమంచిలి మండలంలో రామారాయుడుపాలెం, యలమంచిలి, కొత్తపాలెం గ్రామాలు సందర్శించడం జరిగింది. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు అభ్యుదయ రైతులతో పాటుగా, యలమంచిలి వ్యవసాయ అధికారి మోహన్ రావు గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులు ఏఈఓ దేవుడు, అరుణ, స్వాతి, పాల్గొన్నారు.

## ఆటో మోటార్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : ఏఐటియుసి



యలమంచిలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటో మోటార్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఆటో మోటారు యూనియన్ ఏఐటియుసి కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర సంఘం పిలుపుమేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌కు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏసుదాసు మాట్లాడుతూ ఆటో మోటార్ కార్మికులు సమగ్ర చట్టం చేసి కార్మికులను ఆదుకోవాలని వారికి ఫ్రీ ఇన్సూరెన్స్ కల్పించాలని ప్రభుత్వం జారీ చేసిన పెనాల్టీలు జీవో నెం.21, 31లను రద్దు చేయాలని పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రోడ్ టాక్స్ టోల్ ప్లాజాలు 30% తగ్గించాలని సమస్యలను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు అల్లిమెల్లి నాగు కొటారు తాతాజీ అప్పలనాయుడు విశ్వనాథం నాగిరెడ్డి శివ డ్రైవర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబు త్వరగా విడుదల కావాలని ప్రత్యేక పూజలు



యలమంచిలి, అక్టోబర్ 18, ప్రభాతవార్త
మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, నిరసనగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు, ఆదేశాలతో నియోజకవర్గం ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, పిలుపుతో, టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయ బాబు, పాదయాత్ర 10వ రోజు ఉదయం 8.30గం.కు యలమంచిలి మున్సిపాలిటీలో 24వ వార్డు రామారాయుడుపాలెం గ్రామంలో అన్ని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యలమంచిలి మండలం ఉరరంగపాలెం, జంపపాలెం గ్రామాల్లో గల అన్ని దేవాలయాలలో పాదయాత్రగా వెళ్లి దర్శించుకుని చంద్రబాబు త్వరగా విడుదల కావాలని ఆ దేవుడి దయతో చంద్రబాబు మంచి జరగాలని కోరుకుంటూ దర్శించుకున్నారు. రాష్ట్ర అంగన్వాడీ ఉపాధ్యక్షులు రాజానారాయణమ్మ, యలమంచిలి పట్టణ పార్టీ అధ్యక్షులు పిల్లా నానాజీ, సెక్రెటరీ అడారి రమణబాబు, క్లస్టర్ ఇంచార్జ్ ఆడారి ఆదిమూర్తి, బోడ్డేడు శ్రీనివాసరావు, గొర్లె బాబురావు, కరణం ప్రకాష్, కర్రి అప్పన్న, కర్రి శేషు, వెలగ సత్తిబాబు, వెంకట్, జగ్గుపల్లి నాయుడు, కర్రి స్వామి, ఇరుగుల రమణ, గొర్లెరాము, గొర్లె వెంకటరమణ, అద్దాల వెంకట రమణ గణేష్, పులి దేవుళ్లు, తప్పెట్ల శ్రీను, బంగారు దేవుడు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



అడ్డతీగల, అక్టోబర్ 18, ప్రభాతవార్త
అడ్డతీగల మండలం రాయపల్లి గ్రామానికి చెందిన సరుబోలు చిన్నయ్యమ్మ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో అడ్డతీగల మండల జనసేన నాయకులు బుధవారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ తరఫున ఆమె కుమారుడుకు రూ.3వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు కుప్పాల జయరాం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని కోరారు. సభ్యత్వం తీసుకోవడం వలన పార్టీ తరఫున ఇన్సూరెన్స్ చేయించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా ప్రమాదవశాత్తు గాయపడితే పదివేల రూపాయల నుండి యాభై వేల వరకు వస్తాయని, అలాగే ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబంలో నామినీగా ఉన్న వారికి ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వస్తుందని అడ్డతీగల మండల జనసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి, చిన్నారెడ్డి, సురేష్ రెడ్డి, అప్పాజీ, బాబీ తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రుల్లో శ్రీలక్ష్మీ దేవికి రూ.20 లక్షలతో అలంకరణ



గాజువాక, అక్టోబర్ 18, ప్రభాతవార్త
గాజువాక చినగంట్యాడ నాయుడోరు వీధిలో శ్రీ బాలగణపతి దుర్గాదేవి యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రుల పూజలు ఘనంగా జరుగుతున్నవి. బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఇరవై లక్షల రూపాయలతో అలంకరించిన శ్రీ లక్ష్మీదేవి రూపంలో వున్న అమ్మవారిని దర్శించుకున్నారు. ఐదు వేల మంది భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ కేవనేశ్ ప్రారంభించారు. ఐదు వేల రూపాయల నగదు విరాళం అందజేశారని ప్రతి సంవత్సరం నరసింగరావు అన్ని విధాల సహాయసహకారాలు అందజేస్తున్నా రని నిర్వాహకులు పృథ్వీ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు భారీగా భక్తులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన శ్రీవిజయదుర్గ అమ్మవారు



ములగాడ, అక్టోబర్18,ప్రభాతవార్త
గాజువాక డిపో రోడ్డు సమీపంలో ఉన్న శ్రీ విజయ దుర్గ ఆలయంలో ఆలయ వ్యవస్థాపకులు, చైర్మన్ డిపో కార్మికులు యూనియన్ సెక్రటరీ పిల్లా శంకర్రావు ఆధ్వర్యంలో దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా 4వ రోజైన బుధవారం ఆలయంలోని శ్రీవిజయదుర్గ అమ్మవారిని ఆలయ అర్చకులు మహాలక్ష్మిగా అలంకరించారు. ఉదయం సాయంత్రం అమ్మవారికి నిత్య అభిషేకాలు ప్రత్యేక పూజలు, లలిత సహస్ర నామ కుంకుమ అర్చనలు అష్టోత్రం 120 కలశాలు పాలాభిషేకాలు అమ్మవారికి శాస్త్రోక్తంగా నిర్వహించారు. పరిసర ప్రాంత భక్తులు భవానీలు మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి ఈరోజు ఇష్టపడే నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో కోలాటం లక్ష్మీ పారాయణం కార్యక్రమాలు నిర్వహించినట్లు, 9రోజుల పాటు ఈ ఉత్సవాలు జరుగుతాయని భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు, భవానీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలే వైసీపీకీ శాశ్వతంగా రాజకీయ సమాధి కడతారు



గాజువాక, అక్టోబర్ 18, ప్రభాతవార్త
నాలుగున్నర సంవత్సరాలుగా నయవంచన పాలనతో ఆంధ్రప్రదేశ్ ప్రజల్ని దోచుకు తింటున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గడిచిన 40 రోజులుగా గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పాత గాజువాకలో నిర్వహించబడుతున్న నిరసన దీక్ష లు సందర్భంగా బుధవారం శిబిరం నుంచి పల్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలే కాకుండా దేశంలో ఉన్న ప్రజాస్వామ్య వాదులందరూ నారా చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన దుర్మార్గాన్ని ఖండించారని అన్నారు. 2024 జరిగే ఎన్నికలు వైసీపీకి అంతిమ ఎన్నికలని రాష్ట్ర ప్రజలు వైసీపీకీ శాశ్వతంగా రాజకీయ సమాధి చేస్తారని అన్నారు. నారా చంద్రబాబు నాయుడుపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన కేసులు తక్షణమే ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మీ దేవిగా చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు



పీఎం పాలెం, అక్టోబర్ 18, ప్రభాతవార్త
విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవములు నాల్గవ రోజు వైభవోపేతంగా జరిగాయి. ముందుగా అమ్మవారి విరాట్‌కు పంచామృత సుగంధ ద్రవ్యాలు, జలాభిషేకములు జరిపించి అనంతరం శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరించి అనంతరం సహస్ర కుంకుమార్చనలు నీరాజన మంత్రపుష్పం ప్రసాదాలు వితరణ చేయడం జరిగింది, మరియు సూర్య నమస్కారాలు, ప్రత్యక పూజా కార్యక్రమాలు సహస్ర పుష్పార్చన జరిగింది. ఖడ్గ మాలా హోమం, నీరాజన మంత్రపుష్పం మొదలగు కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరిప్రసాద్ శర్మ, బృందం నిర్వహించడం జరిగింది. పందలపాక వాస్తవ్యులు చంద్రంపాలెం నివాశి పోతిన అప్పలరాజు, మల్లీశ్వరి దంపతులు ఆర్థిక సహాయంతో ఆలయంలో ప్రసాదాలు ఏర్పాటు చేసి భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ ధర్మకర్త పిల్లా చంద్రశేఖర్, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, కమిటీ ప్రతినిధులు పిల్లా సూరి బాబు, ఎస్.ఎన్.మూర్తి, పి.వి.జి.అప్పారావు, నాగోతి తాతారావు, పిల్లా శ్రీనివాసరావు, పిల్లా వెంకట రమణ, పోతిన పైడిరాజు, పోతిన శివ, గూడేల రాజు, పిల్లా సన్యాసిరావు, కేశనకుర్తి అప్పారావు, పొట్నూరి హరికృష్ణ, పిల్లా రాజు, మరుపిల్లి ఆనంద్, బంక వాసు, పిల్లా శ్రీను చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిల్లా శ్రీనివాసరావు, పిల్లా సత్యన్నారాయణ, పీస రామారావు, బి.సత్యన్నారాయణ, జగుపిల్లి నాని, ఆలయ ముఖ్య సభ్యులు పిల్లా పోతరాజు, జగుపిల్లి అప్పారావు, పిల్లా వెంకటరమణ, పిల్లా అప్పన్న, పిల్లా అప్పారావు, గూడేల కామేశ్వరరావు, గరె రామారావు, పిల్లా లక్ష్మణ పాత్రుడు, మరుపిల్లి బుల్లిబాబు, ఎస్.రమేష్, ఎస్.శ్రీను పి.రాంబాబు, ఆలయ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రధాన మంత్రి ప్రశంసలు



పీఎం పాలెం, అక్టోబర్ 18,ప్రభాతవార్త
కొమ్మాది, జవహర్ నవోదయ విద్యాలయ నుండి పరీక్ష పే చర్చ కార్యక్రమంలో ఆన్లైన్ విధానంలో పాల్గొని సూచనలు చేసిన నవోదయ ఉపాధ్యాయులు, విద్యార్థులకు ప్రధాన మంత్రి కార్యాలయం నుండి పేరు పేరునా ప్రశంసాపత్రాలు పోస్టు ద్వారా పంపించినట్టు, విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ శ్రీపాద శరచ్చంద్ర కీర్తి తెలియజేశారు. విద్యార్థులలో పరీక్షలపట్ల నెలకొన్న వొత్తిడి, భయాందోళనలను తొలగించేందుకు ప్రతి సంవత్సరం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నిర్వహించే ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులు పలు సూచనలు అందించినందుకు అభినందిస్తూ ప్రధాని సంతకంతో కూడిన లేఖలు పది మంది ఉపాధ్యాయులకు, 150 మంది విద్యార్థులకు ప్రధాన మంత్రి కార్యాలయం నుండి ప్రత్యేకంగా పంపించారని, వీటిని ఒక కార్యక్రమంలో వారికి అందజేయడం జరిగిందని కీర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గరిమెళ్ళ నాగేశ్వరరావు, సుమలత, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను పర్యవేక్షించిన కలెక్టర్



పీఎం పాలెం, అక్టోబర్ 18, ప్రభాతవార్త
యుపిహెచ్‌సీ నరసింహనగర్ పరిధిలో గల గోపాలపట్నం-03 సచివాలయం, పెందుర్తిలో గల అయ్యప్ప కోలనీలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను డా.ఎ.మల్లికర్జున, ఐఏఎస్, జిల్లా కలెక్టర్, విశాఖపట్నం వారు, జీవీఎంసీ కమీషనర్ సాయికాంత్ వర్మ ప్రతీ కౌంటర్ పర్యవేక్షించి డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికి సూచనలు చేశారు. పేషెంట్‌లతో సంభాషించి ఈ జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషలిస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇవి గ్రామీణ ప్రాంతం ఐన సొంట్యం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, రేవిడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో గల కోరాడ, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో గల 23 సచివాలయాలలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంతం 2 కేంద్రాలలో ఓపీ సాయంత్రం 6గం.ల వరకు 916 మంది, పట్టణ ప్రాంతంలో 5078 మందికి మొత్తం 5994 మందికి వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. పైన చూసిన ఓపీలో స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు తెలియచేశారు. ఈ వైద్య శిబిరాల్లో డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, గౌరవ వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, బి.నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల కోరుతూ పెదలబుడులో శత్రు జయహోమం



అరకులోయ, అక్టోబర్ 18, ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు త్వరగా విడుదల కావాలని, ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర నేతృత్వంలో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు ఆధ్వర్యంలో బుధవారం పెదలబుడు గ్రామం శివాలయంలో శత్రు జయ హోమం జరిగింది. దీనిలో భాగంగా పెదలబడు గ్రామ శివాలయంలో నిర్వహించిన హోమంలో సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, సివేరి దొన్ను దొరలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పార్టీ అధినేత కడిగిన ముత్యంలా బయటికి రావాలని ఈ హోమంను నిర్వహించినట్లు చెప్పారు. చంద్రబాబు నాయుడుపై అక్రమంగా కేసులు బనాయించారని, రాజకీయంగా ఎదుర్కోలేక ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు తప్పు చేశారని వైసిపి ఆరోపిస్తే దేశం మొత్తం దాన్ని వ్యతిరేకించిందని వారు చెప్పారు. జగన్మోహన్ రెడ్డి 16 నెలలు జైలు శిక్ష అనుభవించారని మిగతా వారిని కూడా జైలుకు పంపించాలన్న దురుద్దేశంతో చంద్రబాబు నాయుడు పై అవినీతి మరకలు అంటిం చారని వారు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడుని జైల్లో పడేస్తే తెలుగుదేశం పార్టీ కనిపించకుండా పోతుందని అనుకొన్న జగన్‌కి టిడిపి పార్టీకి లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి కిడారి శ్రావణ్ కుమార్, టిడిపి నాయకులు బూర్జ లక్ష్మి, కిల్లో శ్యాం, కొర్ర నీరజ, నిర్మల, గంగ, బొరిబొరి లక్ష్మి, అమ్మన్న, మండల టిడిపి అధ్యక్షుడు శెట్టి బాబురావు, సాయిరాం, మాజీ సర్పంచ్ పద్మాపురం మహదేవ్, ఎంపిటిసి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చోడవరంలో నా మట్టి నాదేశం



చోడవరం అక్టోబర్ 18, ప్రభాతవార్త
చోడవరం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం నా మట్టి - నాదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ పాల్గొని నా మట్టి నా దేశం కార్యక్రమం విశిష్టత గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరు నమ్ముకున్న మట్టిని, సొంత ప్రాంతాన్ని స్వదేశాన్ని విస్మరించరాదన్నారు. ఎల్లప్పుడు దేశభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. ఎంపీపీ ఎండిఓ, ఈవో ఆర్‌డి ఇతర అధికారులు పాల్గొన్నారు

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



హుకుంపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త
గిరిజనులకు ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలం లో గల పాతుకోట పంచాయతీలో జరిగిని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి కలెక్టర్, ఎమ్మెల్యే ఫాల్గుణలు పాల్గొని రోగులకు అందుతున్న వైద్య సేవలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరి గ్రామాల్లో ప్రజలు అంతుచిక్కని వ్యాధులకు గురై వాటికి సరైన వైద్యం తీసుకోకుండా మృత్యువాత పడుతున్నారని గుర్తించిన ప్రభుత్వం ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రతి ఒకరిని పరీక్షించి వ్యాధి గుర్తించి వారిని మేరుగైన వైద్యం కోసం విశాఖలో ప్రభుత్వం, ప్రవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తామని తెలిపారు. గిరిజనులు సాధారణ వైద్యం శిబిరంగా గుర్తించకుండా ప్రతి ఈ సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్మెల్యే ఫాల్గుణ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం గిరిజనుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. రానున్న కాలంలో గిరిజన గ్రామాల్లో వింత వ్యాధులు, అంతుచిక్కని వ్యాధులకు గురై మృతి చెందాకుడానే ఈ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసిందని తెలిపారు. గిరిజనుల ఆరోగ్యంపై గతంలో ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని నిత్యం వారి ఓటు కోసం తప్ప వారి ఆరోగ్యం కోసం ఏనాడు చర్యలు తీసుకోలేదని నేటి వైకాపా ప్రభుత్వం పట్టించుకోని ప్రతి పంచాయతీ కేంద్రంలో సచివాలయాల్లో ఆరోగ్యం శిబిరాలు, సురక్ష కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రాజరావు, జేడ్పీటీసీ మత్స్య లింగం, తహశీల్దార్ రాజ్యలక్ష్మి, సర్పంచ్ పాటీ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ చంద్ర, సచివాలయ సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్ బాలన్న, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అభి, మహిళ పోలీస్ నీలిమ, సర్వేయర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సారా విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి



హుకుంపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త
ఏజెన్సి ప్రాంతంలోని గంజాయి సారా విక్రయాలు రవాణ జరగకుండా పోలీసు శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్ ఏపీ తుహిన్ సిన్హా పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన హుకుంపేట పోలీసు స్టేషన్ సందర్శించి గతంలోని పట్టు బడిన గంజాయి సారా నిల్వ చేసిన గదులు తనీఖీ చేసారు. పాత కేసులు నమోదు చేసిన సిడి ఫైల్ రికార్డులు సైతం పరిశీలించి అన్ని సజావుగా ఉన్నయని సంతృప్తి వ్యక్తం చేశారు. విధులు సక్రమంగా నిర్వహిస్తున్న ఇద్దరులు పోలీసు సిబ్బంది అయిన త్రినాద్, మోహన్‌దాస్‌కు నగదు ప్రోత్సాహక రివార్డు అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో యువతి, యువకులకు అసాంఘిక కార్యక్రమలకు జోలికి వెళ్లకుండా మంచి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయి ఉద్యోగలలో చేయాలని యువతకు గ్రామాలలో అవగాహన పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ దేవరాజు, సిఐ సుధాకర్ స్థానిక ఎస్ఐ సతిస్, పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి దూరంగా మాడుగుల నియోజకవర్గం

### అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కి సమస్యలను నివేదించిన టిడిపి నేత పైలా



మాడుగుల, అక్టోబరు 18, ప్రభాతవార్త
మాడుగుల నియోజకవర్గంలో వివిధ సమస్యలపై అనకాపల్లి జిల్లా యంత్రాంగం దృష్టి పెట్టి, వాటి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు కోరారు. ఈ మేరకు చీడికాడ పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ రవి సుభాష్‌కు బుధవారం నాలుగు మండలాల్లో వున్న వివిధ సమస్యలను, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను లిఖితపూర్వకంగా అందజేసి వాటిని కూలంకషంగా వివరించారు. పైలా పిలుపుమేరకు అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా కలెక్టర్‌కు సమస్యలను ఏకరువు పెట్టారు. సమగ్ర భూ సర్వే సజావు సాగలేదని, దీంతో భూవివాదాలు తలెత్తుతున్నాయని చెప్పారు. పైలా ప్రసాదరావు కలెక్టర్ రవి సుభాష్‌కు సమస్యలను వివరిస్తూ నియోజకవర్గంలో తిమిరాం, కింతాడతో సహా శారదా నదీ పరివాహక ప్రాంతంలో అనేక చోట్ల ఇసుక తవ్వకాలు అక్రమంగా యధేచ్ఛగా సాగుతున్నాయని చెప్పారు. ఈ విషయంపై అధికార్లకు ఈ నాలుగేళ్ళుగా విన్నవించినా ఫలితం కనిపించలేదన్నారు. దేవరాపల్లి మండలం కలిగోట్ల బ్రిడ్జి అప్రోచ్ అసంపూర్తిగా నిలిచిపోవడం మూలంగా నాలుగేళ్ళుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మాడుగుల మండలంలో ఘాట్ రోడ్డు నుంచి కింతలి వెళ్ళే రహదారి, మాడుగుల వడ్డాది నుంచి తాటిపర్తి వెళ్ళే రహదార్లు అధ్వాన్నంగా తయారై ప్రజలు రాకపోకలకు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. రైతుల వ్యవసాయ, ఉద్యాన పంట ఉత్పత్తుల నిల్వ చేసుకునేందుకు మాడుగుల నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండల కేంద్రాల్లో శీతల గిడ్డంగులను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ నెరవేరలేదు. కనీస నిల్వ సౌకర్యం లేక రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నది. నాలుగు మండలాల పరిధిలో గృహ నిర్మాణ లబ్దిదార్లకు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పనులకు పెండింగ్‌లో వున్న బిల్లులు ఏళ్ల తరబడి విడుదల చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలపై అత్యవసరంగా సమీక్ష చేసి పరిష్కరించాలని, ఇసుక తవ్వకాల్లో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకా నియోజకవర్గంలో పలు ప్రధాన సమస్యలను రంగాల వారీగా పైలా ప్రసాదరావు కలెక్టర్ రవి సుభాష్‌కు వివరించారు. మాడుగుల నియోజకవర్గం పరిధిలోని 34 గ్రామాలకు షెడ్యూలు గుర్తింపు ఇవ్వాలని 2019లో రాష్ట్ర గిరిజన సలహా మండలి తీర్మానించినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ఈ గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారం కొరకు ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను విడుదల చేయాలని కోరారు. మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన రైవాడ, కోనాం జలాశయాలతో సహా అసంపూర్తిగా నిలిచిన జలాశయ నిర్మాణాల మూలంగా లక్ష్యం మేరకు ఆయకట్టు భూములకు సాగునీరు అందడం లేదని చెప్పారు. నియోజకవర్గంలో ఒక్క ప్రభుత్వ ఐటిఐ కాని, ఒక్క ప్రభుత్వ పాలిటెక్నిక్ కాని ఇప్పటికీ ఏర్పాటు కాలేదని, కనీసం యువత నైపుణ్య పెంపునకు స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ఇంకా వైద్య, ఆరోగ్యపరంగా నెలకొన్న మౌలిక పరమైన వసతులు, సిబ్బంది సమస్యలతో పాటు ప్రధాన రహదార్లుబీ ఇసుక, గ్రావెల్ తవ్వకాల్లో అక్రమాలపై తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా కలెక్టర్‌ను పైలా ప్రసాదరావుతో పాటు టిడిపి నేతలు, కార్యకర్తలు కోరారు.

## పంచకర్లకు శుభాకాంక్షలు తెలిపిన రాజు



చోడవరం అక్టోబర్ 18, ప్రభాతవార్త
ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులుగా నియమితులయిన పంచకర్ల రమేష్ బాబుని బుధవారం విశాఖలోగల స్వగృహంలో చోడవరం జనసేన పార్టీ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు మర్యాదపూర్వ కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజు మాట్లా డుతూ రెండు పర్యాయాలు శాసనసభ్యులుగా చేసి సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్న పంచకర్ల రమేష్ బాబు నియామకాన్ని జనసేన పార్టీ శ్రేణులు మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాయని వీరి అనుభవంతో పార్టీ మరింత బలపడుతుందని రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ సత్తా చూపుతుందని చెప్పారు.

## అందరికీ ఆరోగ్యం సురక్ష లక్ష్యం : విప్ ధర్మశ్రీ



చోడవరం అక్టోబర్ 18, ప్రభాతవార్త
రాష్ట్ర ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందిం చాలని లక్ష్యంతోనే ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తు న్నట్టు చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. బుధవారం చోడ వరం నియోజక వర్గ పరిధిలో గల చోడవరం మండలం గాంధీ గ్రామం, బుచ్చయ్య పేట మండలం గుండంపూడి, రోలుగుంటమండలం ఎంకే పట్నం సచివాలయాల పరిధిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలలో ఆయన పాల్గొని పరిశీలించారు. వివిధ స్టాల్స్‌ను సందర్శించి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ ఇంటింటినీ జల్లెడ పట్టబోతున్నాం. ఏ ఇంట్లో అనారోగ్య సమస్య ఉన్నా మీ గ్రామంలోనే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేసి పేషెంట్ ఆరోగ్యం పూర్తిగా కుదుటపడే వరకూ తోడుగా నిలబడటం ఈ కార్యక్రమం అంతిమ లక్ష్యం అన్నారు. ప్రజల కోసం మంచి నిర్ణయం తీసుకొని వారి ఆరోగ్య సితగతులు తెలుసుకుంటున్నా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఈ రాష్ట్ర ప్రజలంతా రుణపడి ఉంటారని వారు జీవితాంతం ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్లు హాయి గా ఆనందంగా జీవించాలని ధర్మశ్రీ పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల వైసీపీ నాయకులు,గ్రామ పంచాయతీ, సచివాలయం సిబ్బంది. వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

మాడుగుల, అక్టోబర్ 18 ప్రభాతవార్త
జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీల పరిష్కారం మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం చీడికాడలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు ఫిర్యాదులు స్వీకరించారు. స్పందనలో మొత్తం 211 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో ఎక్కువగా భూ సమస్యలు, రేషన్ కార్డుల గూర్చి దరఖాస్తులు వచ్చాయనీ అధికారులు తెలిపారు. రెవిన్యూ శాఖకు సంబంధించి 32, విద్యుత్ శాఖకు సంబంధం పర్వాలేదు 18 దరఖాస్తులు స్వీకరించగా వాటిని పరిశీలించి సకాలంలో సమస్యలు పరిష్కారం చేసేందుకు సంబంధం కావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి స్మరణ రాజు, అడిషనల్ ఎస్పీ బి.విజయభాస్కర్, నర్సీపట్నం ఆర్డిఓ జయరాం దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రకు ఇది నియమం కాదు..! : పడాల మాధవరావు

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

తెలగ కులస్తులను వెనుకబడిన జాబితాలో చేర్పించే విషయమై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే మిషతో కొంతమంది స్వార్థపరులు చేయాలనుకుంటున్న ఉత్తరాంధ్ర పాదయాత్రకు ఇది సరైన సమయం కాదని జిల్లా తెలగ సంఘం అదికారి ప్రతినిధి పడాల మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే జరిగితే తెలగ కులస్తులకు అది ఆత్యహత్య సదృశ్యంగా పరిడమించనుందని ఆయన వివరించారు. గతంలో ప్రభుత్వం ఏరాపటు చేసిన మంజునాధ కమిషన్ ఇప్పటికే తెలగ కులస్తులను బీసీల్లో చేర్చేలా ప్రభుత్వానికి సిఫార్సు చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పట్లోనే మంజునాథ కమిషనర్ ముందు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన తెలగ కుల నాయకులు తమ వాదనను బలంగా వినిపంచడమే కాకుండా తగిన ఆదారాలను కూఆ అందజేయడం జరిగిందన్నారు.ఈ నేపథ్యంలో స్వార్థ ప్రయజనాలతో పాదయాత్ర చేయడం వల్ల కులాన్ని నట్టేట ముంచినట్లే అవుతుందని స్పష్టం చేశారు. తెలగ పద్దలు, సభ్యులు విజ్ఞతతో వ్యవహరించాలని కాని పక్షంలో తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పడాల మాధవరావు హెచ్చరించారు.

## అభివృద్ధి పథకంలో ఆంధ్రప్రదేశ్



విజయనగరం అర్బన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలనలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రారస్టం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని సి.రామనా చారి రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. తన 48 ఏళ్ళ వృత్తిలో ఇంతటి అభివృద్ధి, సంక్షేమాన్ని ఎన్నడూ చూడలేదని చెప్పారు. విజయనగరం జిల్లాలో బుధవారం ఆయన పర్యటించారు. రామనారాయణం, పైడితల్లి అమ్మవారి ఆలయం, రామతీర్థం శ్రీ సీతారామస్వామి ఆలయాలను ఆయన సందర్శించారు. పైడితల్లి అమ్మవారి ఆలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా, పోర్టులు, వివిధ రకాల ప్రాజెక్టుల రూపంలో అభివృద్ధి కార ్యక్రమాలు జరుగుతున్నాయని చైర్మన్ అన్నారు. ఒక జర్నలిస్లుగా ప్రస్తుత రాష్ట్ర కార్యక్రమాలు జరుగుతున్నాయని చైర్మన్ అన్నారు. ఒక జర్నలిస్టుగా ప్రస్తుత రాస్ట్ర పరిస్థితులను విశ్లేకషిసుతన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య కళ్శాశాల శ్రీకాకుళం జిల్లాలో మూలపేట పోర్టు, విశాఖలో ఇన్‌సోసిన్ కేంద్రం లాంటి వాటిని ఉదహరించారు. అభివృద్ధికి విశాఖ కేంద్రంగా ఉత్తరా ంధ్ర ముఖచిత్రం మారుతోందన్నారు. ఎప్పటికైనా హైదరాబాద్‌కు దీటుగా విశాఖ అభివృద్ధి చెందుతుందన్నారు. గతంలో ఉత్తరాంధ్ర నుంచి వలసలు ఎక్కువగా ఉండేవని ఉపాధి అవకాశాలు పెరగడంతో ప్రస్తుతం బాగా తగ్గాయని తెలిపారు. సుమారు 2.5 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టు రాబోతున్నాయని ఇటీవల ఒక పత్రికలో ప్రత్యేక కథనం వచ్చిందని, అది వాస్తవమేనన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి తన పలుకుబడి పరిచయాలను ఉపయోగించి రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టు తెస్తున్నారని చెప్పారు. దీనిలో భాగంగా ప్రతీ శనివారం ఆన్‌లైన్‌లో క్లాసులు నిర్వహిస్తున్నామని, వివిధ రకాల పుస్తకాలను ప్రచురిస్తున్నామని చైర్మన్ వివరించారు. పర్యటనలో ఓఎస్‌డి శ్రీనివాస్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్షకు ఆదరణ కరువు



శృంగవరపుకోట, అక్టోబర్ 18 ప్రభాతవార్త

జగనన్న ప్రవేశపెట్టిన ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆదరణ కరువైందని విశాఖ టీఈపీ పార్లమెంటరీ ఇన్‌చార్జి ఎం. భరత్ తెలిపారు. ఎన్టీఆర్ సేవాసమితి ట్రస్టు, ఎంవివిఎస్ మూర్తి ట్రస్టు సంయక్తంగా విశాఖ టీడీపీ పార్లమెంటరీ ఇన్‌చార్జి గీతం కళాశాల చైర్మన్ ఎం.శ్రీభరత్ పర్యవేక్షణలో ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆధ్వర్యంలో బుధవారం ఎస్.కోటలోని ఆకులడిపో వద్ద మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎం.శ్రీభరత్ పాల్గొని రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏరపడి నాలుగున్నరేళలో సీఎం జగన్‌కు ప్రజలకు ఆరోగ్యం గుర్తుకు రాలేదని ఇక ఎన్నికలు దగ్గర పడుతుండటంతో సీఎం జగన్ హఠాత్తుగా ప్రజలు ఆరోగ్యం గుర్తుకు రావడం వెంటనే ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమిటో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఒక బూటకమని వైద్యులు లేకుండా సిబ్బందితో సురక్ష కార్యక్రమం నిర్వహించడం ఎంతవరకు సమంజసమన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి పతనం ఖాయమని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో విశాఖలోని ప్రముఖ గీతం దంతకళాశాల, ఆసుపత్రి, జీఎం సర్ ఆసుపత్రులకు సంబందించి ప్రముఖ వైద్యులు పాల్గొని 30 రకాల వ్యాదులకు సంబంధించి రోగులకు పరీక్షలు నిర్వహించి ఇంక మెరుగైన వైద్య సేవలు అందించేందుకు విశాఖ గీతం, జీఎంసర్ ఆసుపత్రులకు తరలిస్తున్నామని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ అప్పలరాంప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షుడు జి.ఎస్. నాయుడు, రాష్ట్ర బిసి సెల్ అధికారి ప్రతినిధి కోళ్ళ వెంకటరమణ, మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న, టీడీపీ నేతలు కె.మల్లేశ్వరరావు, రమణాజీ, బీశెట్టి అరుణ, సి.హెచ్.కిరణ్, ఇందుకూరి శ్రీనురాజు, వాకాడ బాలు, మాజీ సర్పంచ్, ఎంపిటిసిలు తెలుగు యువత తెలుగు మహిళ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో పేద ప్రజలకు మెరుగైన వైద్యం



గుర్ల, అక్టోబర్ 18 ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తనయుడు దీర పౌండేషన అధినేత డాక్టర్ బొత్స సందీఫ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు బుధవారం ఆనందపురం గ్రామంలో జరుగుతున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను సందీప్ పరిశీలించారు. ముందుగా అక్కడ జరిగిన ఆరోగ్య పరీక్షలను డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ స్టాల్స్‌ను పరిశీలించారు. అక్కడ ప్రజలతో మమేకమై వారిఇ నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఏ అనారోగ్యం వచ్చిన వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన పరిస్థితిలో గతంలో ఉందని, ఖర్చుతో కూడుకున్న వైద్య పరీక్షలతో ప్రజలు ఇబ్బంది పడేవారిని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రతీ గ్రామంలోనూవైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగానే పేదలకు వైద్య పరీక్షలు చేయించి అవసరమైన మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నిర్ధారణ ఆయన వ్యాధికి తగిన మందులు ఉచితంగానే అందిస్తూ పేదల పట్ల వారి గొప్ప మనసును మరోకసారి చాటుకున్నారని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అనారోగ్యాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. అనంతరం వైద్య పరీక్షలు చేస్తున్న కేంద్రాన్ని, రిపోర్టులను పరిశీలించారు. ఉచితంగా అందిస్తునన మందులను పరిశీలించారు. వైఎస్సార్ కంటి వెలుగులో భాగంగా చూపు మందగించిన వారికి కళ్లద్దాలను అందజేశారు. ఈ వైద్య శిబిరంలో 411 మంది రోగులు వైద్య పరీక్షలు చేయించుకున్నారని డాక్టర్ షర్మిల తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నర్సయ్యలు పొట్నూరు సన్యాసినాయుడు, జెడ్పిటీసీ శీర అప్పలనాయుడు, డిసిఎంఎస్ చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, మండల పార్టీ అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, సర్పంచ్, ఎంపిటిసిలు గ్రామ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో పర్యావరణ పాఠాలు



గరుగుబిల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త

పూర్వ ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి యూనివర్సిటీ వరకూ పాఠ్యాంశాలలో ప్రకృతి వ్యవసాయ పాఠాలు పెట్టాల్సిన అవసరం ప్రభుత్వం గుర్తించి ఆ దిశగా అడుగులు వేస్తుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్వై.ఎస్ ఎస్ స్టేట్ సిలబస్ కన్సల్టెంట్ డాక్టర్ డి. పారినాయుడు అన్నారు. రయుతులు, ఉపాధ్యాయులు విషయ పరిజ్ఞానంతో తోటపల్లి జట్టు ట్రస్ట్ భవన్‌లో నాలుగు రోజుల పాటు జరుగుతున్న వర్క్‌షాప్‌లో పాల్గొని ప్రసంగించారు. జిల్లాలో వివిధ ప్రక్రియల్లో తయారు చేసిన పర్యావరణ, వ్యవసాయ పాఠాలను రాష్ట్ర విద్యావ్యవస్థ సమన్వయంతో రెగ్యులర్ పాఠశాలల్లో ప్రవేశ పెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ నాలుగు రోజుల్లో పూర్వ ప్రాథమిక పాఠ్యాంశ విద్యలో చేరి ఎలాంటి విషయాలపై తయారు చేయటం జరిగిందని పారినాయుడు అన్నారు. రాబోయే రోజులలో ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లోను కళాశాలల్లోను యూనివర్సిటీలోను చేర్చాల్సిన అంశాల మీద ఇంకా ఎన్నో కార్యకలాపాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. మానవళి భవిష్యత్తోసం పిల్లల నుండే ప్రకృతి వ్యవసాయ పాఠాలు బోధించే విధానం అమలులోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీ వేత్తలు బెహరా ఉమామహేశ్వరరావు, రౌతు వాసు దేవరావు, లంకా శివకుమార్, ... దాలినాయుడు, బొంతల కోటి శంకరరావు, డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు, పెంకి గోరేశ్వరరావు, తుంబలి శివాజి, నల్లా బాలకృష్ణ, అల్లు వాడ కైలాసరావు, రఘునుల శివశేకరరావు, గొల్లు అన్నపూర్ణ, జట్టు నుంచి సరోజ్ ప్రధాన, వి.సన్యాసిరావు, ఎం.నూకం నాయుడు పాల్గొన్నారు.

## అక్రమాలు అడ్డుకట్ట వేసేది ఎవరు!

మెంటాడ, అక్టోబర్ 18 ప్రభాతవార్త

మండలంలోని ఆంధ్ర రెవెన్యూలో నక్కాన తిరుపతి భూమిని చనిపోయిన కారణంగా భార్య నక్కాన కొండమ్మ పేరున మోటేషన్ చేసి రెవెన్యూ ఆఫీస్‌కు ఇచ్చారు. ఏం ఇప్పుడికేసి స్థితి ఉండటం గమనించి అడిగే వారు లేక తన పలుకుబడి ఉపయోగించి ఆంధ్ర సర్వే నెంబర్ 173.30లో 0044 సెంట్లను వేరే వాళ్ళ పేరిట రికార్డు మార్చారు. యాభై సంవత్సరాల నుంచి మీసాల పాపయ్య సాగు బడిలో ఉండి ఆంధ్ర రెవెన్యూలో 31 సెంట్లు భూమి రికార్డును విజయనగరం వాసికి తారుమారు చేసినట్లు గుర్తించడం జరిగింది. ఇలా చూసుకుంటూ పోతే సరవగుడ సుధాకర్ ల్యాండ్, లక్ష్మీపురం గ్రామానికి ఆనుకున్న వి. వెంకయ్య పేరు 74 సెంట్లు ఉంటే అందులో సగం రోడ్ వచ్చినట్లు రికార్డులు మార్చడంలో మేమే సెంటర్ సెన్ అంటూ మెంటాడ రెవెన్యూ సిబ్బంది నిరూపించుకుంటున్నారు. చాలా అక్రమాలకు బారీ ఎత్తున మార్పులు జరపగలని పలువురు రైతులు ఆరోపణ చేస్తున్నారు. దీనికి అడ్డుకట్ట వేసేది వారు ఎవరైనా ఎదురుచూస్తున్నారు. పలువురు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## నాణ్యత లేని పశు దాన విక్రయిస్తు చర్యలు



వేపాడ, అక్టోబర్ 18 ప్రభాతవార్త

నాణ్యతలేని పశువుల దానాలు ఎవరైనా విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్.కోట ఏరియా పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.దలపతిరావు తెలిపారు. బుధవారం ఎస్.కోట, వేపాడ మండలాల పరిధిలో లైసెన్స్‌లు తీసుకుని పశుదాన విక్రయిస్తున్న 23 షాపులను తనిఖీ చేసినట్లు తెలిపారు. పశువుల మేత 2020 చట్ట ప్రకారం నాణ్యత లోపాలు లేకుండా మంచి మేత అందించి, రైతులకు మేలు జరిగే విధంగా చూడాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అలాగే లైసెన్స్‌లు లేకుండా పశు దానాలు విక్రయించడం నేరమని, ఎవరైనా పశుదానా వ్యాపారాలు చేయాలనుకుంటే లైసెన్స్‌లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశుదాన నోడల్ అధికారి డాక్టర్ వర్మ, బొద్దాం పశువైద్యాధికారి డాక్టర అనిల్‌కుమార్, డీఈవో సత్యనారాయణ, పశువైద్య సిబ్బంది పాల్గొని పశుదానాలు విక్రయిస్తునన షాపుల నుంచి శాంపిల్స్ సేకరించారు.

## జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వచ్చిన వినతులు పరిష్కరిస్తాం

దత్తిరాజేరు, అక్టోబర్ 18 ప్రభావార్త



జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చిన వినతులను పూర్తిస్థాయిలో పరిష్కారం చేస్తామని జిల్లా అధికారులకు కలెక్టర్ నాగలక్ష్మి అధికా రులకు ఆదేశించారు. బుధవారం మండలంలో జగన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి 64 అర్జీలు సర్పంచ్‌లు ప్రజల నుంచి వచ్చాయని స్థానిక విలేకరులకు తెలియేశారు. ముఖ్యంగా గ్రామాల్లో ఉన్న సమస్యలు మీద ఎక్కువగా వచ్చాయని మంచినీటి సమస్య ఎక్కువగా ఉందని గడసాం గ్రామ సర్పంచ్ నేటి దీపిక శ్రీనిధిలోలోను డబ్బులు కట్టినా మాకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు డబ్బులు రాకుండా చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మా అమ్మ ఈమంది పార్వతి చనిపోయి నాలుగు సంవత్సరాల కావస్తున్న వైఎస్సార్ బీమా అర్హత ఉండి కూడా డబ్బులు రాలేదని స్పందనలో ఫిర్యాదు చేశారు. దాసుపేట మా గ్రామానికి కోనేరు బాగు చేయటానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇంగిలాపల్లిలో ఇరిగేషన్ కల్వర్టు పనులు చేయక రైతులు పండించే పంటలు దెబ్బతింటున్నాయని వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఆర్డీవో శేష శైలజ, సిఈవో రాజ్‌కుమార్ అన్ని శాఖల జిల్లా అదికారులు మండల అధికారులు స్పందనలో పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటికి ప్రభుత్వం చేసిన మేలును వివరాలించాలి

రామభద్రపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



రాష్ట్రంలో వివక్షకు తావులేకుండా ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత వైస్సార్సీపి ప్రభుత్వానికే దక్కుతుందని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, ఎం.పి బెల్లాన చంద్ర శేఖర్ అన్నారు. బుధవారం రామభద్రపురం మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మునాయుడు అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే శంబంగి, ఎం.బి బెల్లాన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీలు, ఆ పార్టీ నాయకులు అనర్హులకు సంక్షేమ పతకాలు అందజేశారని విమర్శించారు. సుదీర్ఘ పాద యాత్రలో జగనన్న అన్ని వర్గాల ఇబ్బందులు గుర్తించి అధికారంలోకి వచ్చిన తరువాత వివక్ష లేకుండా పైసా లంచం తీసుకోకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, జడ్పీటీసీ అపిపకొండ సరస్వతి, మండల పార్టీ అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మం నాయుడు, వైస్ ఎంపిపి బెల్లాన ప్రసాద్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు,పాల్గొన్నారు.

## వర్ధంతి పేరిట సామాజిక సేవ మంచి సాంప్రదాయం

### జరజాపుపేటలో వక్తల ప్రశంసలు - 'ఫోరెన్సిక్' కానిస్టేబుల్ మద్దిల శ్రీనుకు ఘన సత్కారం

నెల్లిమర్ల, అక్టోబరు 18 ప్రభాతవార్త



వర్ధంతి, జయంతిలను పురస్కరించుకుని సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ గొప్ప సా ంప్రదాయమని పలువురు వక్తలు కొనియాడారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన మద్దిల రాము 8వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన సోదరుడు మద్దిల సన్యాసిరావు ఆధ్వర ్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో విజయనగరం పోలీస్ ఫోరెన్సిక్ విభాగంలో పనిచేసున్న మద్దిల శ్రీను అనే కానిస్టేబుల్‌కు గ్రామ పెద్దల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు.అంతకు ముందు రాము చిత్ర పటానికి పూలమాల వేసి గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా మెరకముడిదాం మండల విద్యాశాఖాధికారి మాత చంద్రశేఖర్ మాట్లాడుతూ మరణించిన వ్యక్తులను గుర్తుకు తెచ్చుకోవడం, వారిని సంస్మరణ చేసుకోవడం మంచి కార ్యక్రమం అని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపుతాయని అన్నారు.రాము మరణించిన దరిమిలా గాంధీ రామ్ ఎడ్యుకేషనల్ సొఇటీని స్థాపించడం అభినందనీయమని అన్నారు. ఈ సంస్ద ద్వారా విద్యార్దులకు, యువకులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. తమ్ముడి పేరిట సంస్థను నెలకొల్పడంతో పాటు ఆ సంస్థ ద్వారా సామాజిక సేవకు శ్రీకారం చుడుతున్న ఉపాధ్యాయుడు మద్దిల సన్యాసిరావు అభినందనీయుడని, ఆదర్శనీయుడని చంద్రశేఖరరావు అన్నారు. ఫోరెన్సిక విభాగంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మద్దిల శ్రీను పరోపకారంలో ముందుంటాడని, అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తూ ఉన్నతాధికారులు వద్ద ప్రశంసలు అందుకుంటూ స ్వగ్రామం జరజాపుపేటకు కీర్తి ప్రతిష్టలు పెంచుతున్నాడని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి, పోలుబోతు నారాయణమూర్తి, నల్లి బంగారుచంద్రశేఖర్, సిపిఐ నాయకుడు తాలాడ సన్నిబాబు, సిపిఎం నాయకుడు కిల్లంపల్లి రామారావు, ఉపాధ్యాయులు కదలి సత్యసాయిగణేష్, తాలాడ మహేష్, మద్దిల రాజు, మద్దిల సత్యనారాయణ, మద్దిల మురళి, కొండపల్లి జైరామ్,జయశంకరరావు, రాళ్లబండి సంగంనాయుడు, మజ్జి సీతారామ్, కదలి రమేష్, సామాజిక సేవకుడు సుద్దాపు శంకరరావు ,స్వర్గీయ రాము కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ కుట్ర రాజకీయాలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

### టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు



నెల్లిమర్ల, అక్టోబరు 18 ప్రభాతవార్త

సిఎం జగన్ కుట్ర రాజకీయాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, నెల్లిమర్ల నియెజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని వల్లూరు, మల్యాడ గ్రామ పంచాయితీల్లో టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ ఆద్వర్యంలో బుధవారం సాయంత్రం 'బాబుతో నేను' కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆ రెండు గ్రామాల్లో బంగార్రాజు, రవిశేఖర్‌లతో పాటు పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు.జగన్ పాలనా తీరును వివరిస్తూ ఎండగట్టారు.ఈ సందర్బంగా బంగార్రాజు మాట్లాడుతూ జగన్ కుట్ర రాజకీయాలకు చంద్రబాబు బలయ్యారని, రానున్న ఎన్నికల్లో జగన్ కోటరీకి తగిన బుద్ది చెప్పేందుకు ప్రతి ఒక్కరు సిద్దంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, ఎస్‌సి సెల్‌రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, యువజన నాయకుడు అట్టాడ శ్రీధర్ (బుజ్జి), తెలుగుయువత మండల కమిటి అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, సర్పంచ్ పంచాది జయలక్ష్మి, పార్టీ నాయకులు పంచాది జగన్నాథం, లెంక సన్యాసిరావు,లెంక పైడినాయుడు, మల్యాడ నాయకులు పల్లి అప్పలనాయుడు, లక్ష్మణరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాములను దర్శించుకున్న ప్రెస్ అకాడమీ చైర్మన్



నెల్లిమర్ల, అక్టోబరు 18 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు సతీసమేతంగా బుధవారం ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామివారి దేవస్థానం సందరి ్శంచారు. సీతారామలక్ష్మణులను దరి ్శంచుకుని ప్రత్యేక పూజా కార్య క్రమాలను నిర్వహించారు. అర్చకుల నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. ఆలయ చరిత్ర అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందుకు శ్రీనివారావుకు అర్చకులు పూర్ణకుంభంతో మర్యాద పూర్వక స్వాగతం పలికారు.

## ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

గజపతినగరం, అక్టోబరు 18 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక సూచించారు. మండలంలోని ఎం.గుమడాం గ్రామంలో వైద్య శిబిరాన్ని ఆమె బుధవారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే శిబిరాల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. నైపుణ్యం ఉన్న వైద్యులతో వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బూడి వెంకటరావు, కరణం ఆదినారాయణ, మండల సురేష్ ,వైద్యులు, ఎంపీడీఓ కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త
25 Glorious years

## ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్యమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

### ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు



నెల్లిమర్ల, అక్టోబరు 18 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్యమే తమ వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పల నాయుడు అన్నారు. మండలంలోని సీతారామునిపేట గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన లాంచనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రయత్నించాలని అన్నారు. అందరికీ వైద్య సేవలు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ప్రతి సచివాలయ పరిధిలోనూ ప్రభుత్వమే వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నదని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు.ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు)తో పాటు ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, సర్పంచ్ రాంబారి ్క రామలక్ష్మి, మాజీ సర ్పంచ్ రాంబార్కి రామారావు,ఎంపిడిఓ జి.రామారావు, ఇఓపిఆర్‌డి భానోజిరావు,వైద్యులు, పంచాయితీ కార్యదర్శులు ధరణి, అనూష సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికి ఆదర్శం : ఎమ్మెల్సీ

లక్కవరపుకోట, అక్టోబర్ 18 ప్రభాతవార్త



రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాం అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అభివర్ణించారు. బుధవారం ఎల్?కోట మండలంలో రంగరాయపురం గ్రామ సచివాలయం పరిధిలోని, రంగరాయపురం గ్రామంలో ఈ ప్రారంభమైన జగనన్న సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఎమ్మెల్సీ కడుబండి శ్రీనివాసరావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు పేదలకు వరం లాంటివని, జగన్ పేదల కోసం పరితపిస్తున్నారని చెప్పారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలలో 172 రకాల మందులు, 13 రకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఇంటింటి సర్వేలో భాగంగా వైద్యం అందించి మందులను అందిస్తారనానరు. ఇటువంటి గొప్ప కార్యక్రమం మరే ఇతర రాష్ట్రంలోను నిర్వహించడం లేదన్నారు. ఇది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ ఆలోచనలకు నిదర్శనమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.కోట మండల జడ్పీటీసీ సభ్యురాలు తూర్పాటి వరలక్ష్మి, స్థానిక ఎంపిపి జగ్గన్నదొర, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ సచివాలయ కన్వీనర్ దేగల సాయిలక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రూపేష్, తహశీల్దార్, వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం

పార్వతీపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ సమిష్టిగా పని చేసి ఈ సైకో ప్రభుత్వ ఆరాచకాలను అడ్డుకోవాలని నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బైపాస్ రోడ్డులోని సి కన్వెన్షన్ హాల్లో జరిగిన తెలుగుదేశంపార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తరాంధ్ర టీడీపీ జోనల్ ఇన్‌చార్జి రాచకొండ సత్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్వతీపురం నియోజకవర్గ ఇన్‌చార్జి విజయచంద్ర మాట్లాడుతూ మన ఆదినాయకుడిని ఈ ఆరాచక వైసిసి ప్రభుత్వం గత 40 రోజులు పైగా అక్రమంగా అరెస్టు చేసి జైల్లో ఉంచారన్నారు. పార్టీ శ్రేణులు అందరూ కలిసికట్టుగా ఈ అక్రమాన్ని నిరసిస్తూ వివిధ సందర్భాల్లో అన్ని విధాలుగా తమ నిరసనను తెలియజేస్తూ కార్యక్రమాలు సాగుతాయని మనమందరం కలికట్టుగా ఒక కుటుంబంలాగా ఈ కార్యక్రమాన్ని నిర్వమించాలిస ఉంటుందని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. తెలుగుదేశం తెలుగుదేశం పార్టీకి ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇటువంటి ఆరాచకపు చర్యలకు ఈ వైసిపి ప్రభుత్వం పాల్పడుతుందని ప్రజలకు తమ వాదనను వినిపించి వారికి అర్థమయ్యేలా చెప్పాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాల వైసిపి పాలనలో మన రాష్ట్ర రాజదాని పేరు కూడా చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. పైగా వైజాగ్ నుంచి పరిపాలన కొనసాగిస్తానంటూ ఇదిగో అదిగో అంటూ కల్లబొల్లి కబుర్లు చెబుతూ ప్రజలకు ముఖ్యమంత్రి జగన్ మోసగిస్తున్నారన్నారు. రాష్ట్ర మళ్ళీ అభివృద్ధి పథంలో నడాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ఇది ప్రజలు అర్థం చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అరుకు పార్లమెంటు అధ్యక్షురాలు గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఉత్తరాంధ్ర పట్టుభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, బొబ్బిలి ఇన్‌చార్జి బేబినాయ, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, కురుపాం ఇన్‌చార్జి జగదీశ్వరి, పాలకొండ ఇన్‌చార్జి నిమ్మక జయకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్లు ద్వారపురెడ్డి శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షులు, కస్టర్లు ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలు టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## చేయూత సేవా సంస్థ ఆధ్వర్యంలో దసరా సంబరాలు

లక్కవరపుకోట, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మండలలోని తలారీ చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం దసరా సంబరాలు విద్యార్థులు చేసుకున్నారు. పాత సంప్రదాయాలను తెలుగు వారి సంస్కృతును గుర్తి ంచేస్తూ ఆనాటి దసరా తెలుగు పద్యాలను పాడుతూ, దసరా బనాలు, దసరా పూలుతో గ్రామంలో ఇంటింటా తమ గురువులతో పాటు వెళ్లి బాణాలతో పూలను వెదజల్లి వారిచ్చిన కానులకలను తీసుకుని పర్యాలు పాడి వారిని ఆనందింపజేశారు. సంస్థ గ్రంథాలయంలో సంస్థ సభ్యులు వైసిసి మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, గుమ్మడి శ్రీనివాస్, ముమ్మని రమణ, కొట్యాడ నాయుడు, గుమ్మడి జగం కార్యక్రమానిన ప్రారంభించగా విద్యార్థులు పాల్గొని ఊరంతా తిరిగి దసరా శుభాకాంక్షలు తెలపుతూ సందడి చేశారు.

## గజపతినగరంలో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలి

గజపతినగరం, అక్టోబరు 18 ప్రభాతవార్త




గజపతినగరం రైల్వే స్టేషన్‌లో అన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు దేవర ఈశ్వరరావు కోరారు.ఈ మేరకు బుధవారం ఆయన స్టేషన్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. సాధారణ రైతులకు ప్రయాణికులకు సైతం మెరుగైన సదుపాయాలను కల్పించాలనే ఉద్దేశంతోనే ప్రధాన మ ంత్రి నరేంద్రమోడీ రైల్వే లైన్‌లను ఆధునీకరిస్తున్నారని అన్నారు.ఈ సందర్బంగా బుధవారం ఆయన స్టేషన్‌ను, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపితే సా ్తనికంగా ఉన్న రైతులు, విద్యార్దులు, ఉద్యోగులకు అనుకూలంగా ఉంటుందని అన్నారు. త్వరలో జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావుతో కలిసి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరిని కలిసి సమస్యలను వివరిస్తామని అన్నారు. పార్టీ నాయకులు శ్రీనివాసరావు, లక్ష్మణరావు, బాలాజీ , త్రినాధ పాల్గొన్నారు

## ఎండిపోతున్న వరి పంటను పరిశీలించిన జిల్లా అధికారి

గజపతినగరం, అక్టోబరు 18 ప్రభాతవార్త



మండంలోని జిన్నాం గ్రామంలోఎండిపోతున్న వరి పంటను జిల్లా వ్యవసాయాధికారి విటి రామారావు బుధవారం పరిశీలించారు. ఈ గ్రామంలో 150 ఎకరాల్లో ఇదేపరిస్థితిఉందని ఆయనకు మండల వ్యవసాయాధికారి వివరించారు. మండలంలో 415 ఎకరాల్లో వరి పంట ఎండుతున్నట్లు గుర్తించినట్లు ఆయన కు వివరించారు.జిన్నాంలో 120ఎకరాలు, ముచ్చెర్లలో 60ఎకరాలు, ఎం.కొత్తవలసలో 150ఎకరాలు,మరుపల్లిలో 80 ఎకరాలు ఎండిపోతున్నట్లు గుర్తించామని అన్నారు. నేలలోపదును లేకపోయినప్పటికి పచ్చగా ఉన్నట్లయితే మల్టికె నీటిలో కరిగే ఎరువును ఎకరానికి 100 నుంచి 150 గ్రాములను పిచ్‌కారీ చేస్తే వరి పైరును పది రోజుల వరకు కాపాడుకోవచ్చని అన్నారు.

19 OCT TERA PG higher ver:19 OCT TERA PG 1/1/02 4:44 PM Page 1



## పీపుల్ మీడియా ఫ్యాక్టరీ

# 'తెలుసు కదా' ప్రారంభం

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఇటీవలే స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తమ ప్రొడక్షన్ నెంబర్ 30ని అనౌన్స్ చేసింది.. తెలుసు కదా.. అనే టైటిల్‌తో సోల్‌ఫుల్ లవ్‌స్టోరీగా రూపొందనున్న ఈచిత్రంతో ప్రముఖ స్టైలిస్ట్, కాస్ట్యూమ్స్ డిజైనర్ నీరజ కోన దర్శకురాలిగా పరిచయం అవుతు న్నారు. గ్రాండ్ టైటిల్ గ్లింప్స్‌తో అందరినీ ఆకట్టుకున్నారు.. ఈ గ్లింప్స్ ప్రస్తుతం యూట్యూబ్‌లో





టాప్ ట్రెండింగ్‌లో ఉంది.. బుధవారం హైదరాబాద్‌లో కోర్ టీమ్, పలువురు అతిథుల సమక్షంలో ఈ చిత్రం గ్రాండ్‌గా ప్రారంభమైంది.. ముఖ్యఅతిథిగా నాచురల్‌స్టార్ నాని పాల్గొన్నారు.. తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. హీరోలు నితిన్, ఆది పినిశెట్టి స్క్రిప్టును మేకర్స్‌కు అందించారు. దర్శకుడు బాబీ కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలిషాట్‌కు హరీష్ శంకర్ గౌరవ దర్శకత్వం వహిం చారు. ఆది, నందినిరెడ్డి, కోన వెంకట్, వక్కంతం వంశీ, బొమ్మరిల్లు భాస్కర్, మల్లిక్ రామ్, సితార నాగవంశీ, నిర్మాత విజయేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భారీ బడ్జెటతో టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. రాశిఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. మరికొద్ది వారాల్లో ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని మేకర్స్ తెలిపారు.

# 'అలా నిన్ను చేరి' ట్రైలర్

యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్ జానర్‌లో వచ్చే చిత్రాలకు ఎక్కువగా క్రేజ్ ఉంటుంది.. అలాంటి ఓ చిత్రమే త్వరలో రాబోతోంది.. యంగ్ హీరో దినేష్‌తేజ్, అందాల తారలు హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణ హీరోయిన్లుగా నటించిన చిత్రం 'అలా నిన్నుచేరి'.. ఈసినిమాతో ఆడియెన్స్‌కు కొత్త అనుభూతిని ఇవ్వాలని మేకర్స్ ప్రయత్నిస్తున్నారు.. విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ మూవీతో మారేష్ శివన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానికి కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మాతగా



వ్యవహరిస్తున్నారు. సినిమా త్వరలో రిలీజ్ కానున్న తరుణంలో ప్రమోషన్స్ జోరు పెంచారు. ఈచిత్రం ట్రైలర్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఈసందర్భంగా చిత్ర నిర్మాత కొమ్మాలపాటి సాయి సుధాకర్ మాట్లాడు తూ, ఇది ఫుల్‌మీల్స్ లాంటి సినిమా అన్నారు. మంచి చిత్రాన్ని ప్రేక్షకులు ఎపుడూ ఆదరిస్తూనే ఉంటారనానరు.. లవ్‌స్టోరీలు ఎపుడూ సక్సెస్ అవుతాయన్నారు.. ఈసినిమాకు దినేష్ రైట్ ఛాయిస్ అన్పించిందన్నారు. క్యూటల్ లవ్‌స్టోరీకి క్యూట్ హీరోయిన్ పాయల్ కరెక్ట్ అన్పించిందన్నారు. అండర్ కంటెంట్‌గా ఓ మెసేజ్ ఉంటుందన్నారు.. ఆ పాత్రకు హెబ్బాపటేల్ న్యాయంచేసిందన్నారు. ప్రతి పాత్రకు ఇంపార్టెన్స్ ఉంటుందన్నారు. ఈచిత్రంప్రేక్షకులను అలరిస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో బెక్కెం వేణుగోపాల్, త్రినాధరావు నక్కిన, డైరెక్టర్ మారేష్ శివన్, దినేష్ తేజ్, హరి ప్రసాద్, ఆదిత్య మ్యూజిక్ నిరంజన్, సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్, హీరోయిన్ పాయల్ రాధాకృష్ణ, కెమెరామెన్ ఆండ్రూ తదితరులు మాట్లాడారు.








న్యూ ఫొటో షూట్
దిశా నగార్కర్

వైనాట్ స్టూడియోస్, రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సగర్వంగా సమర్పిస్తున్న చిత్రం మార్టిన్ లూథర్ కింగ్.. మహాయాన మోషన్ పిక్చర్స్ నిర్మించిన ఈచిత్రానికి పూజ కొల్లూరు దర్శకత్వం వహించారు. ఈసినిమాలో సంపూర్ణేష్‌బాబు, వికె నరేష్, శరణ్య ప్రదీప్ వంటి ప్రతిభావంతులైన నటీనటులు నటించారు.. వెంకటేష్ మహా ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే, డైలాగులు అందించటంతోపాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. అంతేకాదు.. ఈసినిమాలో ఆయన ముఖ్యపాత్ర పోషించటం విశేషం. వినోద ప్రధానంగా రూపొందిన ఈ రాజకీయ వ్యంగ్య చిత్రం అక్టోబర్ 27న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ట్రైలర్‌ను బుధవారం సాయంత్రం విడుదల చేశారు. కనీసం తన పేరేంటో కూడ తెలియని చెప్పులు కుట్టే వ్యక్తిగా సంపూర్ణేష్‌బాబు పాత్రను పరిచయం చేస్తూ ట్రైలర్ ప్రారంభమైంది. అతనికి మార్టిన్ లూథర్ కింగ్ అనే పేరు పెట్టటం ఆసక్తికరంగా ఉంది.. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లోని పలు నగరాల్లో ముందస్తు ప్రీమియర్ షోలు ప్రదర్శించారు. ఈ నేపథ్యంలో బుధవారం సీనియర్ నటుడు వికె నరేష్ చిత్ర విశేషాలను పంచుకున్నారు.

**మార్టిన్ లూథర్ కింగ్.. ఎలా ఉండబోతోంది? ఇందులో కింగ్ ఎవరు అవుతారు?**

కింగ్ ఎవరు అవుతారు అనేదిది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.. వెంకటేష్ మహాతో నా ప్రయాణ ఉమామహేశ్వర ఉగ్రరూపస్య నుంచి మొదలైంది.. ఇది యువ దర్శకుల యుగం. చాలా మంచి సినిమా చేశాం.. మంచి సందేశంతో కూడిన వినోదాత్మకంగా సాగే సినిమా ఇది.. వినోదం, సందేశం కలిసి రావటం చాలా అరుదు.. ఇప్పటికే ఈసినిమా ప్రీమిమర్లు మొదలుపెట్టాం.. సినిమా మీద ఎంతో నమ్మ కం ఉంటేనే కానీ, ఇలా ముందు గానే ప్రజలకు చూపించి సినిమాను విడుదల చేయరు.. నేను వరంగల్‌లో చూశాను. మహిళ లు, యువత అన్నివర్గాల ప్రేక్ష కులతో థియేటర్ నిండిపోయింది. ప్రారంభం నుంచి చివరి వరకు ఎంజాయ్ చేస్తూనే ఉంటారు.



# సినిమా అనేది రాజకీయాలకు బాణం లాంటిది

**మీ పాత్ర ఎలా ఉండబోతోంది?**

చెట్టు పేరు చెప్పుకుని కాయలు అమ్ముకునే తరహా పాత్ర నేను చేశాను.. గ్రామ సర్పంచ్ వారసత్వం కోసం పరితపించే పాత్ర.. నా వయసుకంటే దాదాపు 20 ఏళ్లు తక్కువ వయసున్న పాత్రలో నటించాను.. అలాగే మహా పాత్ర మరో వర్గం . అసలు రాజకీయం గ్రామాల్లోనే జరుగుతుంది.. దాన్ని ఆధారంగా చేసుకుని తీసిన సినిమా ఇది.. నిజంగా ఒక వెనుకబడిన గ్రామానికి వెళ్లి సినిమా చిత్రీకరించాం.. ఈసినిమాకు బలం వెంకటేష్ మహా స్క్రిప్టు, దాన్ని దర్శకురాలు పూజ అద్భుతంగా తెరకెక్కించారు. నాకు, సంపూ, మహాతోపాటు చాలా మందికి ఈసినిమా లైఫ్ అవుతుంది.. ఒక మహిళా దర్శకురాలు (దివంగత విజయనిర్మల) కొడుకుగా పూజ దర్శకత్వంలో నటించటం సంతోషంగా ఉంది.

**మాతృక సినిమా మండేలా చూశారా?**

ఇది రీమేక్ కంటే కూడ స్ఫూర్తిపొంది తీసిన సినిమా.. ఎందుకంటే మన తెలుగు రాజకీయాలు, మన నేటివిటీకి తగ్గట్టుగా తీసిన సినిమా ఇది.. దీన్ని ఓ కొత్త సినిమాగా చూడొచ్చు... సరిగ్గా ఎన్నికల సీజన్‌లో విడుదల అవుతోంది.. యు వతను ఈసినిమా బాగా మెప్పిస్తుందని అనుకుంటున్నాను.. ప్రీమియర్స్ సమ యంలో ప్రేక్షకులకు కిరీటాలు ఇచ్చి, మీకు మీరు కింగ్ అన్పించినపుడు కిరీటం పెట్టుకోమని చెప్పారు.. ప్రేక్షకులు నిజంగానే సినిమాను ఆస్వాదిస్తూ కిరీటాలు పెట్టుకుంటున్నారు.. అది కొత్తగా అన్పించింది. ప్రస్తుతం స్వార్థం, కక్షలతో రాజకీయాలు నిండిపోయాయి... సినిమా అనేది రాజకీయాలకు బాణం లాంటిది.. సినిమా ద్వారా ఎంతో చెప్పొచ్చు. ఇక నుంచి నేను ఏదైనా మంచి చెప్పాలను కుంటే సినిమా ద్వారానే చెప్పాలి అనుకుంటున్నాను.. మార్టిన్ లూథర్‌కింగ్ కూడ ప్రస్తుతం రాజకీయ పరిస్థితులను కళ్లకుకట్టినట్టు చూపిస్తుంది. ఈసినిమాలో నేను భాగం కావటం సంతోషంగాఉంది.

మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు వంశీకృష్ణ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ క్రేజీ కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్‌ఇండియా ప్రాజెక్టు టైగర్ నాగేశ్వరరావు.. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పిస్తున్నారు. మయాంక సింఘానియా సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లు.. ఈచిత్రం అక్టోబర్ 20న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నిర్మాత అభిషేక్ అగర్వాల్ మీడియాతో మాట్లాడారు.

# నా ఆల్ టైం ఫేవరేట్ మూవీగా ఉంటుంది...

**'టైగర్ నాగేశ్వరరావు' బయోపిక్‌ను దేశవ్యాప్తంగా చూపించాలని అనుకోవటానికి కారణం?**

బయోపిక్స్ జనరల్‌గా నాయకులు, క్రీడాకారులు, ప్రముఖులపై చేస్తారు. అయితే ఒక దొంగకి బయోపిక్ ఎందుకు చేశామో సినిమాచూసినపుడు అర్థమవుతుంది.. ఒక మనిషి దొంగ ఎందుక య్యాడు? దొంగ అయిన తర్వాత ఏం చేశాడు? వీటన్నిటికీ కారణలు ఉంటాయి... ఇవన్నీ ఈ బయోపిక్‌లో ఉంటాయి.. కంటెంట్ బేస్డ్, అన్ టోల్డ్ స్టోరీస్ చెప్పాలనేది అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ లక్ష్యం... టైగర్ నాగేశ్వరరావు కూడ పవర్‌ఫుల్ కంటెంట్ ఉన్న సినిమా..



**ఈ బయోపిక్ చేయటానికి నాగేశ్వరరావు కుటుంబ సభ్యుల అనుమతి తీసుకున్నారా?**

ఈ కథ చేసినపుడే దర్శకుడు నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను సంప్రదించి, వివరాలు తెలుసుకుని వారి అనుమతి తీసుకున్నారు.

**ఒకేసారి మూడు పెద్దసినిమాలు వస్తున్నాయి కదా.. ఈ పోటీని ఎలా చూస్తారు?**

మేం ముందు అనుకున్నట్టుగా రిలీజ్ ప్లాన్ చేసుకున్నాం.. పండక్కి మూడు పెద్దసినిమాలు రావటం సహజమే.. మా ప్రోడక్ట్, కంటెంట్‌పై చాలా నమ్మకంగా ఉన్నాం.. అలాగే మా ప్రేక్షకులపై నమ్మకం ఉంది.. తప్పకుండా సినిమాగా గొప్పగా ఆదరిస్తారు.. నార్త్‌లో కూడ అద్భుతమైన స్పందన వచ్చింది.

**ఇది మీ బ్యానర్‌లో చాలా భారీ బడ్జెట్ సినిమా కదా.. మొదలుపెట్టినపుడు రిస్క్ అనుకున్నారా?**

కథకు ఏం కావాలో అది వందశాతం ఇస్తాను.. అలా ఇస్తేనే అవుట్ కమ్ ఇంత అద్భుతంగా వస్తుంది.. సినిమా నిర్మాణంలో ఎపుడూ రాజీపడను.

**మీరు ఇప్పటికే పాన్‌ఇండియా సినిమాలు చేశారు. దర్శకుడు వంశీకి ఇదే తొలి పాన్‌ఇండియా మూవీ .ఎలాంటి సూచనలు ఇచ్చారు?**

అన్నీ కలిసి నిర్ణయాలు తీసుకుంటాం.. మా మధ్య డైరెక్టర్, ప్రొడ్యూర్ అనుబంధం కంటే ఒక బ్రదర్స్ రిలేషన్ ఉంది.. ఆ రిలేషన్‌తోనే ముందుకెళ్లాం.. ఇదివరకే చాలా సార్లు చెప్పాను.. ఈసినిమాకు దర్శకుడే కాదు.. నిర్మాతగా కూడ ఆయన బాధ్యత తీసుకుని చేశారు.

**రవితేజ ఈసినిమా కోసం చాలా హార్డ్ రిస్క్ తీసుకున్నారు కదా?**

రవితేజగారు అద్భుతంగా సపోర్ట్‌చేశారు..చాలా హార్డ్‌వర్క్ చేశారు. యాక్షన్ సీక్వెన్సులన్నీ అయనేచేశారు.. ఆయన చేతికి గాయమైనప్పటికీ ప్రొడక్షన్‌కి ఎంతో సపోర్ట్‌చేస్తూ షూటింగ్‌కి ఎలాంటి ఇబ్బంది లేకుండా చేశారు. టైగర్ నాగేశ్వరరావు నా ఆల్‌టైం ఫేవరేట్ మూవీగా నిలిచిపోతుంది.. ఈ జర్నీ చాలా డిఫరెంట్.. మెమరబుల్. మంచి ప్రోడక్ట్ తీసుకురావాలని సమిష్టి కృషితోనే ఈసినిమాచేశాం..

**హిందీలో కూడ జోరుగా ప్రచారం చేశారుకదా.?**

టైగర్ నాగేశ్వరరావు మీ డ్రీం ప్రాజెక్టు.. మొదటి నుంచి ఈసినిమా ప్రచారంపై ప్రత్యేక దృష్టిపెట్టాం.. తెలుగులో ఫస్ట్ లుక్ రాజమండ్రిలో గ్రాండ్‌గా లాంచ్ చేశాం.. తర్వాత నార్త్‌లో ట్రైలర్‌ను లాంచ్ చేశాం.,. మీ డ్రీమ్ ప్రాజెక్టుకి ఏం చేయాలో అన్నీ చేశాం.. నార్త్ నుంచి కూడ అద్భుతమైన స్పందన ఉంది.

**నేషనల్ అవార్డు అందుకోవటం ఎలా అన్పించింది?**

ఆనందంతో కన్నీళ్లు వచ్చాయి.. వచ్చిన మూడేళ్లలో నిర్మాతగా జాతీయ అవార్డు అందుకోవటం మా సంస్థకు ఎంతో గౌరవాన్ని తెచ్చింది.. ఇంతకటే నిర్మాత ప్రేక్షకులు, దేవుడు నుంచి ఏం కోరుకోవాలి.

**సోలో సినిమాల జర్నీ మొదలుపెట్టారు.. తర్వాత మీ ప్రయాణం ఇలానే ఉంటుందా?**

ప్రాజెక్టుఎలా కుదిరితే అలా ఉంటుంది.. త్వరలో మరోబయోపిక్ అనౌన్స్ చేస్తున్నాం. ఇది కూడ చాలా సర్‌ప్రైజ్‌గా ఉంటుంది.

# 'కీడా కోలా'ను ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు: రానా

తన తొలి రెండు చిత్రాలు పెళ్లిచూపులు, ఈ నగరానికి ఏమంది.. బ్లాక్‌బస్టర్ విజయాలతో అందరి ప్రశంసలు అందుకున్న దర్శకుడు తరుణ్‌భాస్కర్ దాస్యం తన మూడో చిత్రంగా క్రైమ్ కామెడీ మూవీ 'కీడా కోలా'తో వస్తున్నారు.. న్యూ కమ్మర్స్‌తోకలిసి హాస్యబ్రహ్మ బ్రహ్మానందం ప్రధానపాత్రలో ఒకయూనిక్ ఎంటర్‌టైనర్‌ను ఎంచుకున్నారు. ఇప్పటికే విడుదలైన క్యారెక్టర్ పోస్టర్లు, టీజర్‌తో ఈసినిమాపై మంచి ఆసక్తి నెలకొంది.. బుధవారం ట్రైలర్‌ను హీరో రానా దగ్గుబాటి ఆవిష్కరించారు.. ఈసందర భంగా రానా మాట్లాడారు.. తాము అనుకున్న కథను బలంగా నమ్మి, కథకు కథనానికి కట్టుబడి సినిమాలు తీసే ఫిల్మ్ మేకర్స్ చాలా అరుదుగా ఉంటారన్నారు.




తరుణ్‌భాస్కర్ కూడ అలాంటి అరుదైన దర్శకుడు అని అన్నారు. ఒరిజినల్ సినిమాలు చేసే తరుణ్ లాంటి ఫిల్మ్‌మేకర్ తెలుగు పరిశ్రమలో ఉండటం ఒ గౌరవగా భావిస్తానని అన్నారు. కీడాకోలా చిత్రాన్ని తరుణ్ చూపించినపుడు చాలా నవ్వుకున్నానని అన్నారు.. ప్రేక్షకులు కూడ ఎంజాయ్ చేస్తారనే నమ్మకం ఉందన్నారు. నవంబర్ 3న సినిమా వస్తోందని తెలిపారు. తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ, క్రైమ్ కామెడీ జాన్ నాకు ఇష్టమైన జోనర్ అని అన్నారు. ఈజోనర్‌లో సినిమా చేయాలని ఎప్పటి నుంచో ఉండేదని అన్నారు. చిత్రీకరణలో చాలా ఎంజాయ్ చేశామ న్నారు. ఇందులో కొత్తదనం ఉంటుందన్నారు. సినిమా అంతా వినూత్నంగా ఉంటుందన్నారు. ఫ్యామిలీ, స్నేహితులతో కలిసి వెళ్లండి కచ్చితంగా ఎంజాయ్ చేస్తారని అన్నారు. ఇందులో పాత్రలన్నీ వియర్డ్‌గా ఉంటాయన్నారు. అందులోనే ఫన్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో చైతన్య రావు మదాడి, రాగ్ మయూర్, నిర్మాతలు తదితరులు మాట్లాడారు.



లేటెస్ట్ మూవీ లుక్: 'జపాన్'లో హీరో కార్తి

## జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు ఆరోగ్యం మెరుగు : సర్పంచ్ మొండేటి సుజాత

ఆమదాలవలస, అక్టోబర్ 18 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు ఆరోగ్యం మెరుగు పడుతుందని గాజుల కొల్లివలస సర్పంచ్ మొండేటి సుజాత అన్నారు. బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా నిరుపేదలకు ఇంటి వద్దకే వైద్యం అందుతుందన్నారు. పేదవాడికి అవసరమైన విద్య, ఆరోగ్యం, సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఏ పథకం పెట్టినా అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొండేటి కూర్మారావు, సచివాలయ ఇన్చార్జ్ కార్యదర్శి రాంబాబు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను వాడవాడలా గొంతెత్తి నినదించాలి : ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, అక్టోబర్ 18 ప్రభాతవార్త



రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుండి నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో తిరిగి వైసీపీని అధికారంలోకి తీసుకు రావడమే లక్ష్యంగా ప్రతి వైసీపీ కార్యకర్త పని చేయాలని ఆముదాలవలస నియోజకవర్గం శాసనసభ్యులు, ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా జనరంజక పాలన సాగిస్తున్న తీరును విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఆయన కోరారు. పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు నవంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం ప్రతి నియోజకవర్గంలో మండలాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆముదాలవలస నియోజకవర్గంలో పొందూరు మండలానికి సంబంధించి బుధవారం కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. సభాపతి తమ్మినేని సీతారాం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ జగనే ఎందుకు సిఎం కావాలో ప్రజలకు చెప్పడమే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఇదే కార్యక్రమాన్ని పార్టీ కేడర్ కూడా గ్రామాల్లో శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మరింత మంచి చేయడానికి మళ్లీ జగన్ రావాలన్నారు. నవంబర్ 1 నుంచి డిసెంబర్ 10 వరకు ఏ ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరగనుందన్నారు. ప్రతి గ్రామంలోనూ కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. వైఎస్సార్ సీపీ తప్ప ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకున్న పార్టీ దేశంలోనే లేదని జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క కుటుంబం వ్యాధుల బారిన పడకూడదని, వ్యాధి సోకిన వారికి తగిన చికిత్స అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం తీసుకు వచ్చారని తెలిపారు. వేల సంఖ్యలో ఇంటి ఇల్లాలి పేరుతో ఇల్లు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. వీటిలో నిర్మాణం జరుగుతున్నాయన్నారు. ఇందులో 80 శాతం పైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు ఇచ్చామన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. పేదరికంలో ఉన్నవారు ఉన్నత స్థానానికి ఎదిగే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. మహిళా సాధికారతకు కృషి చేస్తూనే నామినేటెడ్ పదవుల్లో 50 శాతానికి పైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు ఇచ్చిన ఘనత వైసీపీ సర్కారిదే అన్నారు. స్థానిక సంస్థల నుంచి కేబినెట్ వరకూ సామాజిక న్యాయం స్పష్టం కనిపించిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీ అమలు జరిపి మాట తప్పని మడమ తిప్పని నిరూపించుకున్న ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డిది అన్నారు. సామాజిక వర్గాలు, ప్రాంతాలకు సమన్యాయం జరిగేలా డీబీటీ ద్వారా ఆర్థిక లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా జగన్మోహన్‌రెడ్డి పరిపాలన విధానాన్ని మోడల్‌గా తీసుకుంటున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో 2024 లో జరిగే సాధారణ ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా అధిష్టించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, పిఏసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్‌కుమార్, గాడు నాగరాజు, వైస్ ఎంపీపీ వండాన వెంకటరావు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బాడాన సునీల్, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బాడాన సునీల్ మండల సచివాలయాల కోఆర్డినేటర్ బాడాన కృష్ణ తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు సచివాలయాల కన్వీనర్ గృహసారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే జగనన్న ధ్యేయం

### కేంద్ర మాజీ మంత్రి కృపారాణి

సంతబొమ్మాళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



పేద ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా సంతబొమ్మాళి మండలం మలగాం పంచాయతీ కరిపేట పాఠశాల వద్ద బుధవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జెడ్పీటీసీ పాల వసంతరెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. మలగాం సర్పంచ్ ప్రతినిధి సూరాడ వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో స్పెషలిస్టు వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అయిన కృపారాణి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన ముఖ్యమంత్రి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టి పేద ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలందరూ డాక్టర్లు, వైద్య సిబ్బందికి సహకరిస్తూ ఈ కార్యక్రమం వినియోగించుకోవాలని కిల్లి కృపారాణి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొంగు కొండయ్య, ఎంపీటీసీ సూరాడ రాజారావు, ఎంపీటీసీ వింతాడ చిన్నారావు, ముద్దు ఆనంద్, అబ్బాయిరెడ్డి, బుసకల లక్ష్మయ్య, కలిశెట్టి ప్రకాష్, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అంగన్వాడీ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిషేధం కోసం పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు

పాతపట్నం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



పాతపట్నం మేజర్ పంచాయతీ కార్యాలయంలో సచివాలయం 1లో బ్రెడ్స్ సంస్థ మరియు కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో సర్పంచ్ సిర్ల వేణుకుమార్ అధ్యక్షతన, పంచాయతీ ఈఓ కొర్రాపు వెంకటరావు ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిషేధం మరియు పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో చైర్మన్‌గా పంచాయతీ ప్రెసిడెంట్ శిర్ల వేణుకుమార్, కన్వీనర్‌గా మహిళా పోలీస్ జి.గౌతమి, రెవెన్యూ శాఖ నుంచి విఆర్వో, పాతపట్నం పాఠశాల ఉపాధ్యాయులు, మహిళ సంఘం నుంచి సభ్యులు, గ్రామైక్య సంఘం అధ్యక్షులు, మహిళా వార్డు సభ్యులను ఇలా 9 మంది సభ్యులను కలిపి మొత్తం 11 మంది సభ్యులతో సర్పంచ్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడమైంది. అలాగే బాల్య వివాహాలు జరిగితే అనర్థాలు గురించి బాల్య వివాహాల వల్ల నష్టాలు గురించి వివరించారు. అనంతరం బాల్య వివాహాల నిషేదంపై ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

## శ్రీచింతలపోలమ్మతల్లికి 108 రకాల పిండివంటలతో నైవేద్యం

పాతపట్నం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



పాతపట్నం మండలం తెంబూరు గ్రామంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం గ్రామంలో వెలసిన శ్రీచింతల పోలమ్మతల్లి అమ్మవారికి 108 రకాల పిండి వంటలతో గ్రామంలో ఉన్న సుమారు 300మంది మహిళలతో పాటు స్థానిక శివాలయం నుంచి మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి చింతల పోలమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి నైవేద్యం సమర్పించి గ్రామ ప్రజలందరూ బాగుండాలని, వర్షాలు కురిసి పంటలు బాగా పండి అందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని శ్రీచింతల పోలమ్మతల్లిని కోరుకున్నారు.

## కొత్తూరులో సామూహిక జిల్లేడు కషాయాల తయారీపై రైతులకు అవగాహన

కొత్తూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మండల ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరులో సామూహిక జిల్లేడు కషాయం తయారు చేయు విధానంపై మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ బుధవారం గ్రామంలో అందుబాటులో ఉన్న పలువురు ప్రకృతి వ్యవసాయ రైతులకు మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ అవగాహన కల్పించారు. ముఖ్యంగా జిల్లేడు ద్రావణం తయారీకి కావల్సిన పదార్థాలు జిల్లేడు ఆకులు 20 కేజీలు, దేశీ ఆవు మూత్రం 10 లీటర్లు, నీరు 200 లీటర్లు మోతాదు కలిగిన మెటీరియల్ అవసరమన్నారు. వీటన్నింటిని కలిపి ఒక డ్రమ్ములోకి తీసుకుని 200 లీటర్ల నీరు పోసి అందులో 20 కేజీల జిల్లేడు ఆకులు, 10 లీటర్ల ఆవు మూత్రం వేసి 5 రోజులు పాటు మరగనివ్వాలన్నారు. 5వ రోజున ద్రావణం తయారీ అవుతుందని, ఈ ద్రావణాన్ని ఒక ఎకరానికి 10 లీటర్లు తీసుకుని 100 లీటర్లు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. దీని వలన పోషక లోపాలు, చిన్న చిన్న రసం పీల్చే పరుగులు మరియు సూక్ష్మ పోషకాలు నివారించవచ్చుని రైతులకు తెలిపారు. ఈ విధానం ద్వారా రైతులకు ఒక ఎకరానికి 1800 రూపాయలు వరకు ఖర్చు తగ్గుతుందన్నారు. కావున రైతలందరూ ఈ విధానం పట్ల ఆసక్తి చూపుతున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమానికి ఎంటి సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ వి.చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు రమణమ్మ, శ్రీలత, రైతులు పాల్గొన్నారు.

## అరకభద్రలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మండలం అరకభద్ర గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ ప్రారంభించారు. సుమారు 400మంది వైద్య సేవలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సాడి కాంచన, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, కారంగి త్రినాధరెడ్డి, రంగాల కృష్ణారెడ్డి, దక్కత నూకయ్యరెడ్డి, తిప్పన ధనుంజయరెడ్డి, ఉప్పాడ రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కూష్మాండ అవతారంలో స్వేచ్ఛావతి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారు కూష్మాండ దుర్గ అవతారంలో నాల్గవ రోజు భక్తులకు దర్శనమిచ్చారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు పూజలు నిర్వహించారు. తులా సంక్రమణం కావడంతో విశేష పూజలు నిర్వహించారు. అన్న ప్రసాద వితరణలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. సాంస్కృతిక కళావేదిక వద్ద భక్తిగీతాలాపన కార్యక్రమం అలరించింది. తులసిగా గ్రామదేవత బోహిదేవత మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

## గత ప్రభుత్వంలో క్రైస్తవ నిధులు గల్లంతు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



గత ప్రభుత్వ హయాంలో క్రైస్తవ నిధులు పెద్దఎత్తున పక్కదారి పట్టాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ అన్నారు. బడా బాబుల చేతులోకి దారి మళ్లాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్రైస్తవుల మనోభావాలు దెబ్బతీసేలా దూషించారని అన్నారు. రాష్ట్రంలో 9887 మందికి జిల్లాలో 188 మందికి ఫాస్టర్లుకు గౌరవ వేతనం అందిస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజికవర్గాలకు మేలు కలిగిస్తున్నారని అన్నారు. పేదల ప్రభుత్వంగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెంట క్రిస్టియన్లు అండగా ఉంటారని చెప్పారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు : ఎంపీపీ

జలుమూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త



జోనంకి సచివాలయ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం సర్పంచ్ గురుబిల్లి వెంకట రమణమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా స్థానిక ఎంపీపీ వాన గోపి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సత్వరం అందుతున్నాయని తెలిపారు. ఆరోగ్య సురక్ష క్యాంపులతో రక్తహీనత, పౌష్టికాహార లోపం ఉన్నవారికి ప్రత్యేకంగా గుర్తించి వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. రోగులకు వివిధ రకాలైన పరీక్షలు చేసి వాటికి సంబంధిచిన ఉచితంగా మందులు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జలుమూరు వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైద్యాధికారులు ఎం.వంశీ, రిమ్స్ ఆసుపత్రి నుంచి ఎ.మాధవ, కె.మాధవి, నరసన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి నుంచి జి.గురుమూర్తి పాల్గొన్నారు. ఎంపీడీఓ ఎల్.వి.అప్పారావు, డిటి శ్రీనివాసరావు, ఇఓపిఆర్‌డి ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. అదే విధంగా 360 మంది వైద్యాధికారులు వద్ద ఆరోగ్య పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులు ఉచితంగా తీసుకుని వెళ్లినట్లు తెలిపారు. వైసీపీ నాయకులు ధర్మాన జగన్, విజయభారతి, పైడి విఠల్, గురుబిల్లి వెంకటరమణ, సచివాలయ సెక్రటరీ, మజ్జి హరీష్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీపీ సురేష్ ముఖర్జీ

వంగర, అక్టోబర్ 18 ప్రభాతవార్త



ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం అందించేందుకు ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు ఎంపీపీ సురేష్ ముఖర్జీ అన్నారు. బుధవారం ఆయన మద్దువలసలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లా డుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు మెరుగైన వైద్యసేవలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైద్యంపై పూర్తిస్థాయి దృష్టి సారించి పల్లెల్లో ఇంటింటికి వైద్యులను పంపించి పేదవాడి ఆరోగ్యం కోసం ఎక్కడా లేని విధంగా వైద్యసేవలు అందజేస్తున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ మేరకు మండలంలోని మద్దువలసలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. డాక్టర్లు రోగులకు తనిఖీలు నిర్వహించి అనంతరం వారికి అవసరమైన మందులు పంపిణీ చేశారు. అంగన్వాడీలు నిర్వహించిన పౌష్టికాహార శిబిరాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

సంతకవిటి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



గత వారం రోజుల నుంచి సంతకవిటి మండలం పుల్లిట, మామిడిపల్లి పరిసర ప్రాంతాల్లో మతి స్థిమితం లేని వ్యక్తి బిక్షాటన చేస్తూ అర్ధనగ్నంగా తిరుగుతూ వేరే భాషలో మాట్లాడుతున్నాడు. సదరు వ్యక్తి మంగళవారం సాయంత్రం పుల్లిట గ్రామంలో ఉన్న ఊరచెరువు వైపుగా వెళ్లినట్లు తెలిసింది. అయితే ఆ వ్యక్తి బుధవారం ఉదయం ప్రమాదవశాత్తు చెరువులో దిగి మునిగి చనిపోయాడు. సదరు వ్యక్తి యొక్క వివరాలు తెలిస్తే 6309990875 నెంబరుకు తెలపాలని స్థానిక ఎస్సై తెలిపారు.

## జనసేన రాష్ట్ర కార్యదర్శిగా పిసిని

వీరఘట్టం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



జనసేన పార్టీ రాష్ట్ర కార్యవర్గంలో ఉత్తరాంధ్రకి చెందిన ఆలిండియా తూర్పుకాపు జాతీయ అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్‌ను జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే పదాల అరుణని పిఎసి మెంబర్‌గా, పంచకర్ల రమేష్‌బాబుని విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షుడుగా నియమించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జనసేన పార్టీ నియోజకవర్గం నాయకుడు, క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ మత్స పుండరీకం, కర్నేన సాయిపవన్, జనసేన జాని, పండు, చరణ్, వావిలపల్లి నాగభూషణ్ తదితరులు హర్షం చేశారు. ఉత్తరాంధ్రలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమిష్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## గ్రంథాలయంలో శిక్షణా శిబిరం

రేగిడి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



రేగిడి ఆమదాలవలస శాఖా గ్రంథాలయంలో బుధవారం దసరా సెలవుల్లో నాలగవ రోజు శిక్షణ శిబిరాన్ని గ్రంథాలయాధికారి పి.ఈశ్వరరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సెలవుల్లో విద్యార్థులందరూ జ్ఞానం పొందడానికి గ్రంథాలయం గొప్ప ప్రదేశం అని వారు ఒక్కొక్కరికి ఒక్కో విధంగా సేవ చేస్తారని పుస్తకాలు చదివి నేర్చుకోవడానికి మరియు జ్ఞాన పురోగతిని ప్రోత్సహించడానికి గొప్ప మూలం అని అన్నారు. చదవడం మరియు పరిశోధన చేయడం ద్వారా లైబ్రరీలలో తమ ఖాళీ సమయాన్ని ఆనందించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలకి తెలుగు న్యూస్ పేపర్ రీడింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

## మేరా మాటి మేరా దేశ్

రాజాం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మేరా మాటి మేరా దేశ్ మండల స్థాయి కార్యక్రమంగా ఏర్పాటు చేశారు. మండలం నుంచి పలు పంచాయతీల నుంచి విడివిడిగా సేకరించిన మట్టి మరియు బియ్యాన్ని రెండు పెద్ద మట్టి కుండలలో నింపి తదుపరి వాటిని ఊరేగింపు చేసి కార్యాలయంలో భద్రపర్చినట్లు స్థానిక ఎంపీడీఓ బాసూరు శంకరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి, ఏఓ, ఏపిఓ, పంచాయతీ కార్యదర్శులు, మేనేజర్స్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉలవల బస్తాల విజేతలు వీరే

కోటబొమ్మాళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి జాతర సందర్భంగా నిర్వహించిన ఉలవల బస్తాల పోటీల్లో మండలం నిమ్మాడ గ్రామానికి చెందిన ఆవాల గోవిందరావు మొదటి బహుమతి కైవసం చేసుకోగా రెండవ బహుమతి శివరాంపురం గ్రామానికి చెందిన ఇప్పిలి ధనుంజయరావు కైవసం చేసుకున్నారు. వీరికి ఆలయ ఈఓ వాకచర్ల రాధాకృష్ణ, న్యాయనిర్ణేతలు అభినందించారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## రాజాం-పాలకొండ రహదారులు నరకదారులు!

రాజాం, అక్టోబర్ 18 ప్రభాతవార్త



రాజాం నుంచి పాలకొండ వెళ్లే రహదారులు నరక రహదారులుగా మారడంతో వాహన చోదకులు నానా అవస్థలు పడుతున్నారు. ఎందరో రాజకీయ నాయకులు మారినా ప్రభుత్వాలు మారినా పాలకొండ వెళ్లే రహదారి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉండడంతో ప్రతినిత్యం పట్టణవాసులకు ఇబ్బందులు మాత్రం తప్పట్లేదని తెలిపారు. ఇటీవల రహదారి విస్తరణ పనులు చేపట్టడంతో అవి కూడా మందకొడిగా జరుగుతున్నాయి. రహదారుల విస్తీర్ణంలో భాగంగా డ్రైనేజీలో ఉన్న మురికినీరు రహదారులపై ప్రవేశించడంతో వాహన చోదకులు సర్కస్ ఫీట్లు మారిరిగా జంపింగ్ చేయడం చూస్తుంటే రహదారుల పరిస్థితి ఎంత దయనీయంగా మారాయో అద్దం పడుతుంది. రహదారి వెంబడి వెళ్లాలంటే మాస్క్ తప్పనిసరిగా ధరించవల్సింది. లేకపోతే దూళి, దుమ్ము వలన ఊపిరితిత్తులు చెడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు భయంతో తిరుగుతున్నారు. తక్షణమే పాలకొండ రహదారి పనులు శరవేగంగా అభివృద్ధి చేయాలంటే స్థానిక ప్రజాప్రతినిదులకు నగర వాసులు కోరుతున్నారు.

## శ్రీముఖలింగంను దర్శించుకున్న శ్రీనివాసరావు

జలుమూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మండలంలోని శ్రీముఖలింగేశ్వరస్వామిని దర్శించుటకు వచ్చిన రాష్ట్ర సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కామినేని శ్రీనివాసరావును పూర్ణకుంభంతో ఆలయ ఈఓ ప్రభాకరరావు, పురోహితులు స్వాగతం పలికారు. ఆయన పేరు మీద గోత్రనామాలు చదివి పసుపు, కుంకుమ, పూలతో పూజలు చేశారు. ఆలయ విశిష్టతను పురోహితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి శ్రీనివాసరావు, ఆర్ఐ సతీష్, విఆర్వో విజయబాబు, సర్పంచ్ సతీష్ పాల్గొన్నారు.

## దేశం పార్టీకి నమ్ముకుంటే అధోగతే

### సామాజిక బస్సుయాత్ర సమావేశంలో వైవి, బొత్స

కంచిలి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అక్రమాలు, అన్యాయాలతో 5 సంవత్సరాలు కాలం గడిపిందని అటువంటి పార్టీకి నమ్మితే అందరికీ అదోగతే పడుతుందని సామాజిక బస్సు యాత్ర సమావేశంలో ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్ వైవి సుబ్బారెడ్డి, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యన్నారాయణ, మత్స్యకార శాఖామంత్రి సీదిరి అప్పలరాజులు అన్నారు. బుధవారం కంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఇచ్ఛాపురం నియోజకవర్గస్థాయి నాయకులతో జరిపిన సామాజిక బస్సు యాత్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా పిరియా సాయిరాజ్ వ్యవహరించారు. జిల్లా వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత 2లక్షల 30వేల కోట్లు సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బటన్ నొక్కి ప్రజల ఖాతాల్లో నేరుగా జమ చేశారని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి అనే నినాదంతో జగన్మోహన్‌రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పరిపాలనలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోయిందని అన్నారు. ఈసారి ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వైఎస్సార్ పార్టీ విజయం సాధించి జగనన్నకు కానుకగా అందజేయాలని అన్నారు. ఇందు కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సామాజిక బస్సుయాత్ర 26వ తేదీన ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ప్రారంభమవుతుందని చెప్పారు. మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్ర చేపట్టి రాష్ట్ర ప్రజలకు హామీలిచ్చి అధికారం చేపట్టిన వెంటనే సంవత్సరంన్నర కాలంలో 90 శాతం వరకు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు పథకాలు అందించి ప్రజల నుంచి మన్ననలు అందుకుంటున్నారని అన్నారు. ఈసారి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో గల మూడు ప్రాంతాల్లో ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి ఇచ్ఛాపురం నుంచి బస్సు యాత్ర చేపట్టేందుకు నిర్ణయించారని అన్నారు. విద్యాశాఖామంత్రి బొత్స సత్యన్నారాయణ, వైవి సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అవినీతికి తావు లేకుండా పరిపాలన సాగిస్తున్నారని చెప్పారు. కోటి 80 లక్షల్లో కోటి 15లక్షల మందికి సంక్షేమ పథకాలు అందజేశారని చెప్పారు. చంద్రబాబు దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ రాష్ట్ర ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. గతప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు 5 సంవత్సరాల్లో గిరిజనులకు కేబినేట్‌లో చోటు కల్పించలేదని, బీసీల పార్టీగా చెప్పుకుంటూ బీసీలపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారని అన్నారు. ఇది బస్సు యాత్ర కాదని సామాజిక న్యాయ యాత్ర అని అన్నారు. ఈ 26వ తేదీన ప్రారంభ కార్యక్రమంలో 25వేలుకు తక్కువ కాకుండా ప్రతి పంచాయతీ నుంచి 300 మందికి తగ్గకుండా న్యాయ యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అవినీతికి, అక్రమాలకు అడ్డు లేకుండా పట్టపగలే దోచుకుంటున్నారని అన్నారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తప్పులు చేసి తప్పించుకున్నారని కాని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తప్పులు చేసిన వారికి వదిలి పెట్టకుండా శిక్షలు పడేలా చేస్తున్నారని అన్నారు. తప్పు చేసిన పార్టీ ధర్నాలు, దీక్షలు కొనసాగిస్తున్నారని ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. ఎంఎల్‌సి నర్తు రామారావు యాదవ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, మాజీ మంత్రి కిల్లి కృపా రాణి, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, ఇప్పిలి కృష్ణారావు, గుమ్మడి రాందాసు, నాలుగు మండలాల జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, గృహసారధులు పాల్గొన్నారు.

## పూజలందుకుంటున్న కొత్తపేట కొత్తమ్మతల్లి

కోటబొమ్మాళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



కొత్తపేట కొత్తమ్మతల్లి ఉత్సవాల్లో భాగంగా 2వ రోజు బుధవారం భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది. మండల వాసులతో పాటు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అభివృద్ధి కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు.

### బియ్యం వితరణ

కొత్తపేట కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో నేడు గురువారం జరుగనున్న ప్రసాదం పంపిణీ కి గాను జామి సురేష్ (ఆదిత్య సెల్‌కేర్ కొత్తపేట) 50 కేజీల బియ్యం వితరణ గావించారు. అలాగే గ్రామానికి చెందిన పలువురు దాతలు ఆహారపదార్థాలను వితరణ చేశారు. దాతలకు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని నిర్వాహకులు అమ్మవారిని వేడుకున్నారు.

## కిటకిటలాడిన కొత్తమ్మతల్లి ఆలయం

కోటబొమ్మాళి, అక్టోబర్ 18 ప్రభాతవార్త



కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయంలో వార్షిక ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీస్ సిబ్బంది ఆలయం ఎదురుగా కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకుని అప్రమత్తంగా ఉన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది కూడా అదే ప్రాంతంలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పలువురు ఉన్నతాధికారులు, రాజకీయ ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ మేరకు టెక్కలి, ఆమదాలవలస నియోజకవర్గాల జనసేన పార్టీ ఇన్‌చార్జులు కణితి కిరణ్, పేరాడ రామ్మోహన్, ఎచ్చెర్ల నాయకులు భూపతి అర్జున్, బొంతు విజయకృష్ణ, దన్నాన ఈశ్వర్, భాస్కర్, తదితరులకు ఆలయ సిబ్బంది స్వాగతం పలికిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు కూడా ఉన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష

సోంపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త



మండలం ఉప్పలాం గ్రామ సచివాలయ పరిధిలో నడుమూరు గ్రామంలో జెడ్పీహెచ్ స్కూల్ ఆవరణలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న సోంపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు. ఎంపీపీ దాసు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శిబిరానికి వచ్చిన ప్రజలతో మాట్లాడుతూ వారికి అందించిన మందులను డాక్టర్లు సూచనల మేరకు వాడాలని అలాగే అవసరమనుకుంటే కంటి పరీక్షలు చేసుకుని అవసరాన్ని బట్టి ఆపరేషన్ చేసుకోవాలని తెలిపారు. తహశీల్దార్ సత్యన్నారాయణ, సూరాడ పాపారావు, రెయ్య వెంకటరావు, లక్ష్మయ్య, వంక బాబూరావు, వైద్య సిబ్బంది, వాలంటీర్లు, కన్వీనర్లు, గృహసారథులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




**AUTHORISED DEALERS: NORTH ANDHRA: SATTI BABU:** (KAKINADA) CALL: 0883-2442410. **JAYABHERI:** (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. **VARUN:** (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. **S.B. MOTORS:** (RAJAHMUNDRY) CALL: 0883-2442410. **E-OUTLETS: VARUN:** (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. **JAYABHERI:** (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. **SATTI BABU:** (TUNI) CALL: 0883-2442410. **S. B. MOTORS:** (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only. **Fuel efficiency as certified by test agency under Rule 115 of CMVR 1989. For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual. All Loans & schemes are under the sole discretion of the Finance Partner.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.